Issued on 24-10-1957



VOL. V
No. 12

31st July, 1957
(Wednesday)

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Part II—PROCEEDINGS OTHER THAN QUESTIONS AND ANSWERS

CONTENTS

NOTE: *At the commencement of the speech denotes confirmation from the Member not received in time.

PRINTED BY AJANTA PRINTERS, SECUNDERABAD
FOR THE DIRECTOR, GOVERNMENT PRINTING PRESS
ANDHRA PRADESH, HYDERABAD.
1957

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II—Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Forty-fourth Day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 31*st July,* 1957

The House met at Eleven of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS
(SEE PART I)

NOMINATION OF SRI A. YERUKU NAIDU TO THE HOUSE COMMITTEE

మిస్టర్ స్పీకర్ : శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజుగారు సభ్యుల వసతుల ఏర్పాట్ల కమిటీకి రాజీనామా ఇచ్చారు. వారి స్థానములో శ్రీ ఎరుకు నాయుడు గారిని నియమించాను.

ఒక గౌరవ సభ్యుడు : రాజీనామాకు కారణం ఏమిటో సెలవిస్తారా ?

మిస్టర్ స్పీకర్ ; అది మీకు, నాకుకూడా అవసరం లేదు.

EXTENSION OF TIME FOR PRESENTATION OF REPORT BY THE PRIVILEGES COMMITTEE

మిస్టర్ స్పీకర్ : ప్రివిలేజస్ కమిటి "శ్రీ నిప్పాని" కేసువిషయములో విచారణచేసి రిపోర్టు పంపించటానికి 3 నెలలు అవసరమని కోరారు. దానిని అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్) : On a point of information, Sir. ఇంత టైమ్ కావాలని కమిటీ చైర్మన్ move చేయాలి కదా ?

మిస్టర్ స్పీకర్ : అక్కర్లేదనుకొంటాను. ఏదో వ్రాశారు. ఫరవాలేదు. Convention ఏదైనా ఉన్నదేమో శ్రీ సుందరయ్యగారు చెబుతారా ?

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) ; Convention సంగతి నాకు తెలియదు కాని మీరు ప్రతిపాదిస్తే మేము oppose చేయవచ్చు అన్నమాట.

మిస్టర్ స్పీకర్ : ప్రతిపాదన ఏమీలేదు. House ఎదుట పెట్టాను.

శ్రీ పి. సుందరయ్య : ఆ ప్రతిపాదన ప్రభుత్వానిదా ? సభ్యునిదా ? ప్రివిలేజస్ కమిటీ అధ్యక్షునిదా ? స్పీకర్ గారిదా ? ఎవరిది ?

The Minster for Planning and Development (*Sri V. B.Raju*): The convention in the former Hyderabad Assembly was that the Chairman would move a motion and the House would then grant extension of time.

Mr. Spevker: Then, I shall ask the Chairman of the Privileges Committee to move the motion.

Sri G. Parandhamaiah (*Ponnur*): As the Chairman of the Privileges Committee is not in the House, I shall move the motion.

Mr. Speaker: If the hon. Member is a member of the Privileges Committee, he may move the motion.

Sri G. Parandhamaiah: Yes, I am a Member of the Privileges Committee.

I beg to move:

"That extension of time be granted for a further period of three months to the Privileges Committee to complete the enquiry and submit its Report in the case of Sri Nipani."

Mr. Speaker: The question is:

"That extension of time be granted for a further period of three months to the Privileges Committee to complete the enquiry and submit its Report in the case of Sri Nipani."

The motion was adopted.

BUSINESS OF THE HOUSE

* శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : On a Point of information, Sir. ఇప్పుడు 2785,2786 నెంబర్లు గల ప్రశ్నలు వీలు అయితే యీ రోజుననే answer చేయిస్తామని మీరు తెలియజేశారు. వాటికి జవాబు చెప్పటానికి information వచ్చినట్లు లేదు. దయచేసి వాటికి ఆ information అయినా యిచ్చేటట్లుగా ఏర్పాటు చేస్తారా !

మిస్టర్ స్పీకర్ : వాటికి జవాబులు మా ఆఫీసుకు యింకా అందలేదని అంటున్నారు.

శ్రీ జి. లచ్చన్న : అలాంటప్పుడు, యిక యీ దినమునుంచి Assembly Session close కాబోతున్నది. అది అత్యవసరమైన విషయముగా భావించి నందువల్ల వాటిని short notice questions క్రింద పంపి యున్నాను. అందు వల్ల ఆ questions కు జవాబు పోస్టులోనైనా పంపించటానికి ఏర్పాటుచేస్తారా?

విద్యాశాఖామంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు): వాటికి జవాబు లున్న కాపీ నావద్దకు వచ్చిందండి. అది మీ ఆఫీసుకు కూడ వచ్చివుంటుంది. విచారించండి.

శ్రీ కె. సుబ్బారావు (హిందూపూరు - జనరల్) : ఇలాంటి వాటికి జవాబులు పోస్టులో పంపించే ఆచారము లేదండి.

మిస్టర్ స్పీకర్ : పంపించవచ్చు. రూల్సుకు వ్యతిరేకము ఏమీ కాదు.

ADJOURNMENT MOTION RE : DELAY IN PRINTING AND SUPPLY OF TEXT - BOOKS TO SCHOOLS.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాదు - జనరల్) : అధ్యక్షా, నేను యీ నెల 27 వ తేదీన Text Books ను గురించి ఒక adjournment motion యిచ్చాను. దానిని గురించి మీరు ఏమీ చెప్పలేదు. అది miss అయిపోయిందని తెలిస్తే, మరల ఒకటి వ్రాసి యిచ్చాను. కాబట్టి దయచేసి దానికి అవకాశము యివ్వవలెనని కోరుతున్నాను.

Mr. Speaker : Did the hon. Member give it to me?

శ్రీ పి. నరసింగరావు : నేను మీకు యివ్వవస్తే, దానిని Secretary గారికి యివ్వమని అంటే, నేను వారి ఆఫీసుకు పంపించాను.

మిస్టర్ స్పీకర్ : అది మీరు నాకే యిచ్చివుంటే, నేను దానికి అవుననో, కాదనో అప్పటికప్పుడు సమాధానము చెప్పియుండే వాడిని. అవును అంటే, యిక్కడికి తీసుకొని వచ్చి పెట్టేవాడిని.

శ్రీ పి. నరసింగరావు : ఇప్పుడు మళ్ళీ దానికి నోటీసు యిచ్చానండి. అది చాలా ముఖ్యమైన విషయము. దానిని గురించి అవకాశ మివ్వమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అది ఏమిటో చెప్పండి.

శ్రీ పి. నరసింగరావు : అధ్యక్షా, ఈ **adjournment motion** కు నేను **notice** పంపియున్నాను.

"ఈ సంవత్సరము పాఠశాలలు జూన్ 11 వ తేదీన తెరవబడినప్పటి కినీ, యిప్పటివరకు విద్యార్థులకు పాఠ్యగ్రంథాలు అందజేసే ఏర్పాట్లు చేయ నందులకు చర్చించుటకుగాను యీ సభ వాయిదా కోరుచున్నాను. "-అని.

తెలంగాణాప్రాంతంలో ఇప్పటికి చాలా పాఠశాలల్లో కొన్ని **classes** కు పుస్తకముల లిస్టు రాలేదు. కొన్ని **classes** కు పుస్తకాలుకూడ రాలేదు. అవి యింతవరకు **print** అయినట్లుగాకూడ తెలియదు. కాబట్టి యిప్పటికి స్కూళ్లు తెరచి రెండు మాసములు జరిగినప్పటికినీ, యింతవరకు ప్రభుత్వమువారు ఆ **text books** స్కూళ్ళకు అందజేసే ఏర్పాటు చేయలేదు. కాబట్టి యీ విషయ మును చర్చించటానికీ, అంతేకాకుండ యీ **text books** విషయములో చాలా అవకతవకలు జరిగినవి కాబట్టి, యీ విషయాలన్నీ చర్చించటానికి యీ సభను వాయిదా వేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇందులో సభను వాయిదా వేయవలసిన విషయమేదీ లేదు. ఆలస్యము అవుతున్నదని అంటున్నారు. దీనికి మంత్రిగారు ఏమైనా చెపుతారా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఈ విషయమునుగురించి నేను మనవి చేయటానికి ఏమీలేదు. ఆలస్యము కావటానికిగల కారణములు అందరికీ తెలుసు. గత నెల 18 తేదీవరకు రాష్ట్రము అంతటను వ్యాపించిన శీతజ్వరము వల్ల, స్కూళ్ళు తెరవటానికి వీలులేకనేపోయింది. ఆ జ్వరమే పుస్తకాలకు కూడ వ్యాపించి ఉంటుందని నా నమ్మకము.

మిస్టర్ స్పీకర్ : దీనికి **adjournment motion** ఏమీ అవసరములేదు. మంత్రిగారు యీ విషయములో చర్యతీసుకుంటున్నారు గదా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఈ విషయమును గురించి నేను ఎప్పుడో చెప్పానండి. తప్పకుండ జరుగుతుందని కూడ ఆశించాను. కాని నా దృష్టికి యిప్పుడు యీ విషయము యీ **adjournment motion** ద్వారా తప్ప

నాకు రాలేదు. గౌరవ సభ్యులలో ఎవరైనా యీ విషయము నా దృష్టికి తెచ్చి యున్నట్లయితే, నేను తప్పకుండా వెంటనే చర్య తీసుకుని వుండేవాణ్ణి. అది లేకుండా యిప్పుడు యీ adjournment motion ద్వారా యీ విషయము గురించి తెలుస్తున్నది.

శ్రీ జి. లచ్చన్న : దీనికి ఏదైనా మందు కనిపెట్టారా ?

శ్రీమతి వై. శీతాకుమారి (బాన్సువాడ) : దానికి విద్యా మంత్రిగారే డాక్టరు అయి ఉండవచ్చునా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : విద్యాశాఖ మంత్రి దానికి కూడ తరఫీదు అయ్యే ఉంటాడు.

శ్రీమతి కె. కనకరత్నమ్మ (నరసంపేట) : పుస్తకాలు త్వరలో print కావాలని D. P. I. Office కు తెలియపరచబడిందా ?

శ్రీ పి. నరసింగరావు : అధ్యక్షా, Text Books కున్నూ, అవి print చేయడానికిన్నీ, శీత జ్వరముకూ ఏమీ సంబంధము లేదు. జూన్ 11 వ తారీఖు ననే పాఠశాలలు తెరవబడినవి. అప్పటికే Text Books అన్నీ మార్కెటులోనికివచ్చి ఉండవలసింది. కాని అవి యిప్పటి వరకు రాలేదు. రెండు మాసములు జరిగినను లక్షలకొలది విద్యార్థులు యింతవరకు పాఠాలు చదువుకోటానికి వీలు లేకుండా పోయింది. దీనివల్ల వాళ్లు పరీక్షలకు తర్ఫీదుకాలేని పరిస్థితిలో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమైన విషయము. ఎందుకంటే, యీ ఆలస్యము జరగటానికి కారణము ముఖ్యంగా Text Book Committeee వారు Education Department వారు Publishers కు యివ్వడములో చాలా అవకతవకలు జరగడం. మొదట కొన్ని మాత్రమే prescribe చేశారు. దాని తరువాత ఏవో మార్పులు జరిగినవి.

మిస్టర్ స్పీకర్ : ఈ విషయమును గురించి మంత్రిగారు చర్య తీసుకుంటాననిచెప్పారు. కాబట్టి దీనికి adjournment motion అసలు చెల్లదు. ఎందువల్లనంటే, ఇది general question. ఇది యిప్పుడు మంత్రిగారి నోటీసుకు వచ్చింది. కాబట్టి యీ విషయములో మంత్రిగారు యిచ్చిన సమాధానమును బట్టి యీ adjournment motion ను disallow చేస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Notifications issued under Madras District Boards Act, 1920 (*XIV of* 1920)

The Minister for Local Administration (Sri K. Brahmananda Reddy) : I beg to lay on the Table of the House under sub-section (3), clause (i) of section 3-A of the Madras District Boards Act, 1920 (Madras Act XIV of 1920) a copy of the notification issued in G.O. Ms. 1322 L.A. dated 26-9-1956.

I beg to lay on the table of the House under sub-section (5) of Section 3-A1 of the Madras District Boards Act, 1920 (Madras Act XIV of 1920) a copy of the notification No. III appended to G. O. Ms. No. 1243 L.A. dated 18-7-1957.

I beg to lay on the Table of the House under sub-section (5) of section 3-A1 of the Madras District Boards Act, 1920 (Madras Act XIV of 1920) a copy of the Notification No III appended to G.O. Ms. No. 1244 L.A. dated 18-7-1957.

I beg to lay on the Table of the House under sub-section (5) of Section 3-A1 of the Madras District Boards Act, 1920 (Madras Act XIV of 1920) a copy of the Notification No. III appended to G.O. Ms. No. 1447 L.A. dated 18-10-1956.

Mr. Speaker: Papers are laid on the Table of the House.

EXTENSION OF TIME FOR THE PRESENTATION OF REPORT BY THE AD-HOC COMMITTEE ON ASSEMBLY RULES.

మిస్టర్ స్పీకర్ : ఆంధ్ర ఎసెంబ్లీ రూల్సును amend చేయటానికి వేసిన Ad-Hoc Committee కి నేను Chairmanగా ఉన్నాను. కనుక నేను Chairman పదవిలో దీనికి ఒక నెల వాయిదా కావాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : నెలరోజులు అంటే, యీ నెలరోజులలోనే శాసనసభ మరల సమావేశము కావచ్చు, కాకపోవచ్చు గదా !

మిస్టర్ స్పీకర్ : శాసనసభకోసముకాదు. మనము యీలోగా సమావేశమై అన్నివిషయాలు చర్చించుకుని final గా నిర్ణయించిన తీర్మానములు ఒకరిపోర్టుద్వారా వచ్చే శాసనసభ సమావేశములో పెట్టుదామని అంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య : దీనినిగురించి రిపోర్టును మనము శాసనసభకు present చేయవలసి ఉంటుంది. అది సమావేశము మొదటిరోజునో ఆఖరు రోజునో సభఎదుట పెట్టవలసిఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : Next sitting లోపలనే రిపోర్టును present చేస్తాను.

[*The House gave assent to the required time*]

THE MADRAS ESTATES (ABOLITION AND CORVERSION INTO RYOTWARI) (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1957.

The Minister for Home (Sri K. V. Ranga Reddi): Sir, I beg to present the Report of the Select Committee on the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1957.

Mr. Speaker: The Report is presented.

THE MADRAS ESTATES (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) (ANDHRA PRADESH SECOND AMENDMENT) BILL, 1957.

Sri K. V. Ranga Reddi: Sir I beg to present the Report of the Select Committee on the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957.

Mr. Speaker : The Report is presented.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా, ఈ సెలెక్టు కమిటీ రిపోర్టు గురించిన రెండుబిల్లులలోను ఏమార్పులుకూడలేవు. ఈ బిల్లులను పబ్లిషుచేసి యిప్పటికి చాలారోజులు కావచ్చింది. ఈబిల్లులను శాసనముచేయ వలసిన అవసరము ఉన్నదని ఆనాడే చెప్పాము. అందువల్ల యిప్పుడు దీనిని ఆమోదించటానికి వీలుఅవుతుందా ? దీనిని శాసనముచేయమని ఎప్పుడు మూవ్ చేస్తారు ? అది ముందు మంత్రిగారిని అడిగితెలుసుకుంటే, మంచిది. ఈ Select Committee Report సభకు present చేయడం మాత్రమే జరిగింది. అందువల్ల "that this may be taken up for consideration and passed into law" అని యిందులో ఉండిఉంటే చాలాబాగాఉండేది. అందువల్ల యీబిల్లును ఎప్పుడు ప్రవేశపెట్టుతారో యిప్పటికైనా చెబితే బాగా ఉంటుందని అంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : వచ్చే session లో యివి అన్నీ వస్తాయి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈవిషయములో నాయొక్క సూచనఏమిటంటే రేపుగూడ యీ సభను continue చేసి దీనిని pass చేయటానికి మంత్రిగారు అంగీకరించేటట్లయితే, మేము అందుకు సిద్ధముగానే ఉన్నామని అంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈదినము అయినతరువాత యీ సభను వాయిదా వేయబోతున్నాను. రేపుగూడ కూర్చోటానికి వీలులేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఎప్పుడుచేయబోతారు. ఇంకా ఆసంగతి announce చేయలేదుగదా !

మిస్టర్ స్పీకర్ : ఇవ్వాళ చేస్తాను.

THE ANDHRA PRADESH GENERAL SALES TAX RULES, 1957.

Mr. Speaker: Now, the Andhra Pradesh General Sales Tax Rules are before the House for consideration.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఈ Rules ను Table మీద place చేసేటప్పుడు దీనిలో 198 Rule ప్రకారం Committee on Subordinate Legislation దీనిని ముందు consider చేయాలని, వారి అభిప్రాయాలు చెప్పాలని ఉన్నది. It is not suggestive; It is obligatory; ఇందులో "shall"- అనికూడా ఉన్నది. 198 Rule ఇట్లా ఉన్నది.

"After each 'regulation', 'rule', 'by-law', etc., framed in pursuance of the legislative functions delegated by the Assembly to a subordinate authority is laid before the House, the Committee *shall* in particular consider—(i) whether it is in accord with general objects of the Act pursuant to which it is made."

క్రిందటి మారు Committee on Subordinate Legislation ఉన్నదని మీరు సెలవిచ్చారు. ఇప్పుడు ఈ Rules మీద Subordinate Legislation Committee ఏమి అభిప్రాయము వెలిబుచ్చారో సభ్యులు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. అందువల్ల, దీనినిగురించి చర్చచేయబోయే ముందు మంత్రిగారు దీనికి యేమి సమాధానము చెప్పుతారు ?

మిస్టర్ స్పీకర్ : మొన్న Business Advisory Committee లో అదంతా మేము చర్చించాము. అది fact మీద ఉన్నటువంటిది, అవి సభ్యులు తేల్చుకోవాలి. ఇందులో constitutional defects ఏమైనాఉన్న అవి Subordinate Legislation Committee చూడవలసి ఉంటుంది. ఇప్పటికి ఆ కమిటీకి ఆ అధికారం ఉన్నది. ఇది ఒక భాగం. అది ఒక భాగం అని తేల్చుకొని ఇక్కడ పెట్టడానికి నిశ్చయించాము. Subordinate Legislation Committee వున్నది. దాని life August తో అయిపోతుంది. దానికి మరల టైము తీసుకుంటాము. దానికి మళ్ళా ఇవన్నీ పంపిస్తాము. Illegalities, irregularities, un-constitutional Rules ఉన్నఎడల committee consider చేయవచ్చును. వాటికి ఏమీ అభ్యంతరము లేదని యిదివరకే నిర్ణయించుకున్నాము.

Sri Vavilala Gopalakrishnayya rose in his seat

Mr. Speaker: No more discussion on that point. Will the hon. Member please resume his seat?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : I rise on a point of order, Sir. ఒక కమిటీ ఉంటే, ఆ కమిటీ కనీసం scrutinise చేసి దానిలో ఏమి అభ్యంతరం

లేదు అని చెప్పే పరిస్థితన్నా ఉండాలి, లేకపోతే అసలు ఆ కమిటీ ఉండడానికి అవకాశమే లేదు.

Mr. Speaker: Will you please sit down first?

Sri Vavilala Gopalakrishnayya: I am explaining my point, Sir.

Mr. Speaker: I am giving my ruling. The hon. Member should not stand when the Chair is on its legs. When I have asked him to resume his seat, it is his duty to obey.

Now, we have already decided about this matter and there is no necessity to re-open the issue now.

Subordinate Legislation Committee ఉన్నది. దానిదగ్గరకు ఇవన్నీ పోతాయి, తరువాత అయినా పోవచ్చును, అనేటటువంటిదే ఆ Rules యొక్క అర్థం అని ఇదివరకే మేము నిర్ణయించాము. ఆ అర్థం ఇప్పుడు చెప్పుతున్నాను. అదే నా ruling. కనుక ఇక proceed అవుదాము. ఇందులో notification ఒక భాగం, rule ఒక భాగం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: On a point of Order, Sir. ఇదివరకు Rules ఉన్నవి. ఆ Rules అయినా మార్పుచేస్తూ ఏవైనా amendments తీసి కొచ్చినట్లయితే మేము అర్థంచేసుకొని ఉండేవాళ్ళము.

మిస్టర్ స్పీకర్: Rules ను అట్లా అర్థంచేసుకొన్నాము. Rule యొక్క అర్థం అది. తమకు తెలియకపోతే నేను చెప్పుతున్నాను. తమరు దయచేసి యిక కూర్చోండి. Now, let us proceed.

General Sales-Tax Bill వచ్చినప్పుడు అందులో notifications కొన్ని ఉన్నాయి. 'Rules to be laid on the Table of the House' అని ఉన్నాయి. ఈ notifications ఎట్లా బల్లమీద పెట్టారు? దీనికి amendments ఇవ్వవచ్చునా? లేదా అనేది మంత్రిగారు, leader of the opposition ఇద్దరు చెప్పితే ఏమి చేయాలో నిర్ణయిస్తాను.

ఆర్థికమంత్రి (డాక్టరు బి. గోపాలరెడ్డి): Notifications ఎప్పుడూ ఇక్కడ పెట్టడమేగాని దానిని గురించి చర్చించడం ఏమిలేదు.

They are administrative rules entirely left for the department; they must be placed on the Table of the House and any Member is entitled to table amendments, etc. Therefore, rules only can be taken up. But the notification cannot be discussed in the House.

* శ్రీ పి. సుందరయ్య : ఇవన్నీ కూడా rules క్రిందకువస్తాయనే ఉద్దేశ్యముతోనే చూచాము. ఇప్పుడు క్రొత్తగా వచ్చినటువంటి point ను గురించి నేనేమి reference చూడలేదు. కాని ఒక్క సంగతి మాత్రం మంత్రిగారి దృష్టికి, మీ దృష్టికి, శాసనసభ దృష్టికి తీసుకురావలసియుంటుంది. Technicalగా rules లో రావలసినవి కూడా కొన్ని notification క్రింద వచ్చేటట్లు ఉంటే అప్పుడు ఏమిచేయాల్సి ఉంటుంది ? ఈ శాసనసభావేదికలో గాని, Select Committee లో గాని మేము కొన్ని rules లోను, notifications లోను include చేస్తామని ప్రభుత్వం చెప్పినవి ఇప్పుడు చేయలేకపోతే ఇంక ఏ సందర్భంలో కూడా చేయరు. Handloom cloth ఉన్నదనుకోండి. Select Committee లో దానిని completeగా exempt చేస్తామని చెప్పారు. Rules లో ఆ రకంగా provision చేస్తాము అన్నారు. ఇవన్నీ rules అనుకొని మేము వచ్చాము. ఆ exemption లేకపోతే amendment పెట్టాము. అది notification లో ఉన్నది కాబట్టి అది చర్చించే దానికోసం వీలులేదు. అంటే- అసలు ఈ శాసనసభ యొక్క ఉద్దేశ్యమే-Rules ను amend చేసేదాని యొక్క ఉద్దేశ్యమే-వమ్మయిపోతుంది. Bussiness Advisory Committeeలో కూడా legalగా ఇది ultra vires అవునా, కాదా ? ఇది Act కు అనుకూలంగా ఉన్నదా, లేదా, అన్న సంగతిని గురించి అప్పుడు recommend చేయవచ్చును గాని factual గా ఉన్న సంగతులకు వచ్చేటప్పటికి amendments move చేసేదానికి ఈ Houseకు అధికారం ఉన్నదా ? అన్నారు. Notifications కూడా Table మీద పెట్టినపుడు దానికి కూడా amendments పెట్టేందుకు ఒప్పుకోవడం న్యాయంగా ఉంటుందని, దానికి అభ్యంతరపెట్టవద్దని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టరు బి. గోపాలరెడ్డి : కేవలం amendment క్రింద గాకుండా ఏమైనా విషయాలు ఉంటే ఉపన్యాసాలలో చెప్పవచ్చు. మా మూలుగా notificationsను Table మీదపెట్టడం పొరపాటేమో అనుకుంటాను. ఇది Andhra Pradesh Gazetteలో ఒకసారి publish అయినది. అందువల్ల ఇది పెట్టేటప్పుడు అదికూడా రావడం తటస్థించింది. Notifications బల్లమీదపెట్టే సాంప్రదాయం ఏమీలేదు. అయినప్పటికీ ఆ విషయాలు ఏమైనా చెప్పదలచుకొంటే దానికి నేనేమీ అభ్యంతరపెట్టడంలేదు. కాని మామూలు సాంప్రదాయం మాత్రం అదికాదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, Notifications ను Table మీద పెట్టారు. వాటిమీద discuss చేయడం, amendments తీసుకురావడం ఉండదు. కాని Table మీదపెట్టడం మాత్రం సాంప్రదాయంగా జరుగుతున్నది.

డాక్టర్ బి. గోపాలరెడ్డి: అట్లాగే కానీయండి. Table మీద పెట్టడం పొరపాటు కాదు. న్యాయమే. దీనిమీద సవరణలు ఏమీలేవు. ఏవైనా విషయాలు ఉంటే చెప్పవచ్చు.

Mr. Speaker: Under the Act, certain powers are given to the Government. That is a general power and it does not come under the Rules. Rules మాత్రమే discuss చేయడానికి, సవరణలు పెట్టడానికి వీలు ఉన్నదేమోనని నాకు కనపడుతున్నది.

ఫలానా తారీఖు నిర్ణయించవలసిందని Act లో ఉన్నది. తరువాత ఉద్యోగస్థులను నిర్ణయించవలసిందని Act లో ఉన్నది. ఈ స్థలాలు, ఈ ఆఫీసర్లు ఉండాలని Act లో ఉన్నది. దానిప్రకారం గవర్నమెంటు చేసినప్పుడు అది ఎట్లా శాసనసభ ఎదుటికి వస్తుంది అనేది నాకు చాలా సందేహంగా ఉండే తమ ఉభయులనుఅడిగాను. Rules విషయంలో "14 రోజులలో అవి discuss చేయాలని, amendments propose చేయాలని" స్పష్టంగా వుంది.

Section 39 relates to giving "Power to Government to make rules."

ఆ పైవన్నీ కూడా Act లోనే ఉన్నాయి. Act ప్రకారం Government చేయవలసిన విధులు కొన్ని ఉన్నాయి. వారు notification ను issue చేస్తారు. అయితే అందులో సవరణలు చేయడానికి సభకు రావడానికి అవకాశాలు నాకేమీ కనపడలేదు.

Section 39 of the Act says:

"(1) The State Government may make rules to carry out the purposes of this Act.

(2) In particular and without prejudice to the generality of the foregoing power, such rules may provide for.

... ...

(3) In making a rule under sub-section (1) or sub-section (2), the State Government may provide that a person guilty of a breach thereof, shall, on conviction by a Magistrate of the first class, be liable to be punished with simple imprisonment which may extend to six months or with fine which may extend to two thousand rupees, or with both.

(4) All rules made under this section shall be published in the Andhra Pradesh Gazette and upon such publication shall have effect as if enacted in this Act. The rules so made shall, as soon as possible after they are published, be placed on the Table of the Legislative Assembly for fourteen days and shall be subject to such modification, whether by way of repeal or amendment, as the Assembly may make during the session in which they are so laid."

అందువల్ల ఈ rules కాకుండా ఆ పై section లలో Government కు ఉన్నటువంటి అధికారాలను చెలాయించడం, ఇప్పుడు ఇవి discuss చేయడం illegal అవుతుందని నా అభిప్రాయం.

I have to observe the rules for all parties; it may be advantageous to the Government or some times it may be against them; I cannot help it. That is not the point. The point is, the notification is issued by the Government in pursuance of certain sections. It is only under this section that certain rules are made by the Government. When they are laid on the Table, within fourteen days amendments have to be tabled and then only they can be discussed, modified and repealed. That is the power given to the House. Therefore, I rule as out of order any amendments to the notifications.

Sri P. Sundarayya: Sir, I would like to know under what section of the Act the Government are authorized to issue such notification?

Mr. Speaker: As far as I see this is the position. If I am wrong I am prepared to correct it if the better interpretation is shown to me. The Short Title says: "This section shall come into force at once and the rest of the Act shall come into force on such date as the State Government may by notification in the Andhra Pradesh Gazette, appoint......" Notification I says: "In exercise of the powers conferred by sub-section (3) of Section 1 of the Andhra Pradesh General Sales Tax Act, 1957.........

ఇది Rules క్రిందకు రాదు.

Notification II says: "In exercise of the powers conferred by clause (b) of section 2 of the Andhra Pradesh General Sales Tax, 1957.........

ఇది కూడా Rules క్రిందకు రాదు.

Sri P. Sundarayya: Which, Sir?

Mr. Speaker: Notifications are issued in exercise of the powers conferred by the relevant sections that are in force. Notifications I and II have been issued; I under sub-section (3) of section I and II under clause (b) of section 2 of the Act.

ఇవి Rules క్రిందకు రావు.

In the same way, the other Notifications have been issued.

అందువల్ల అవి illegal గా ఉన్నాయా, లేక legal గానే ఉన్నాయా అనేది విచారించాలి. They can be sent to the Subordinate Legislation

Committee to consider whether they are illegal or in excess of the powers conferred by the Act on the Government.

Sri P. Sundarayya: Sir, I would like to know the specific section under which the Government have taken the power of issuing this notification? In section 2 (b) of the Act, under Definitions, it is stated, 'assessing authority' means any person authorised by the State Gove nment or by any other authority empowered by them in this behalf, to make any assessment under this Act.' It is true that it is only a definition of 'assessing authority' and the assessing authority is to make any assessment under this Act. But, under what provision of this Act this 'assessing authority' is given powers to notify? Who is the Assistant Commercial Tax Officer, etc. must be in the Rules? I Would like to know under which specific section of the Act, this assessing authority, which is the Government or anybody who is authorised by the Government, has got the right to issue such notification?

మిస్టర్ స్పీకర్: Section 39 క్రింద Rules చేశారు. ఆ Rules 14 రోజులు Table మీద పెట్టడం, 14 రోజులు ఉండడం జరిగింది. దానిక్రింద మనం proceed అవుతున్నాము. ఇదివరకున్న Section క్రింద notifications జారీచేశారు. అవి illegal; irregular అయితే అవి void అవుతాయి.

That we can only refer to the Committee on Subordinate Legislation, and if it says that they are illegal or void, they will all go. అంతేకాని దీని క్రిందకు ఎట్లావస్తాయి?

Now, we are proceeding under Section 39.

Sri P. Sundarayya: My only submission is this. Can the Government under any specific provision of the Act, go on making notifications which normally under section 39 of the Act they have to bring as rules? Instead of making them as rules, can the Government without any specific authority of any provision, merely issue notification and thus say that this House has no right to discuss? I want to know under what section they have got the power *to issue the other notifications*? I can understand the notification issued under the powers conferred by sub-section (3) of section I.

మిస్టర్ స్పీకర్: కనుక అసలు చెల్లవని అనాలి. కాని Rules లో amendments పెడతాము అనడానికి వీలున్నదా అనేది ప్రశ్న. Rule 39 క్రింద మాత్రమే కొన్ని Rules చేయడం, ఆ Rules ను Table మీద పెట్టడం, 14 రోజులలోపల amendments ఇవ్వడం, వాటిపై చర్చజరపడంవంటి కార్యక్రమం ఉన్నది. పై సెక్షనులక్రింద గవర్నమెంటు illegal గా చేసినట్లయితే,

అదంతా పోతుంది కాని, దానిని modify చేయడానికి మీరు యెట్లా ఎమెండు మెంట్సు యిస్తారు అనేది ఇప్పటిప్రశ్న.

Dr. B. Gopala Reddi: Besides, according to the definition 'assessing authority' means any persons authorized by the State Government or by any other authority empowered by them in this behalf to make any assessment under this Act.

'Authorised by the State Government' అంటే ఎట్లా authorise చేయాలి. It is by notification.

It is in the Act itself and this authorization will come in the form of notification. It is not one of the Rules. The House has already given that power of authorizing to the Government and that power is given to one authority and they have exercised that power by notification.

Sri P. Sundarayya: I have no objection to specify the names of the people who are to assess. But, in the process of assessing, the Government have authorized the Assistant Commercial Tax Officer to assess up to Rs. 50,000 and the Deputy Commercial Tax Officer from Rs. 50,000 to Rs. 5,00,000.

Dr. B. Gopala Reddi: That is merely an administrative matter where a particular assessment should be done by A.C.T.O., D.C.T.O. or C.T.O. It is purely an administrative matter.

Sri P. Sundarayya: But it comes under the Rules.

Dr. B. Gopala Reddi: It comes under only Notification. It is a question of convenience. For example, the A. C. T. O. is empowered to act as D.C.T.O. or D.C.T.O. is empowered to act for A.C.T.O. These are all administrative matters which the Government will look into.

Sri P. Sundarayya: All Rules are administrative matters!

Dr. B. Gopala Reddi: The Legislature has got the competence to discuss the Rules. Tomorrow we transfer a C.T.O. Should such transfers, dissmissals or appointments of assessing authorities be placed before the House and should that be incorporated in the Rules ?

Sri P. Sundarayya: Transfers are entirely a different matter. The question whether A. C. T. O. can assess up to Rs. 20,000 or Rs. 2,00,000 is a very material point. When the Act was passed, the House was not aware that the Government were going to make such

fantastic delegation of powers. If such things as assessment are not to be discussed in this House, then what is the use of discussing ?

Dr. B. Gopala Reddi: The assessing authorities may have the power to assess upto Rs. 50,000 and some times it may be enhanced or reduced.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఇప్పుడు మాకు యిచ్చినదాంట్లో Rules అని పేరుపెట్టారు. కాని, మంత్రిగారు 'ఇది Notification కాని Rules కావు' అంటున్నారు.

మిస్టర్ స్పీకర్: Notification వేరేఉన్నది, Rules వేరేఉన్నాయి. ఎవరుపేరుపెట్టారు, ఎట్లాపేరుపెట్టారు ? Legal గా argue చేయండి.

Dr. B. Gopala Reddi: Rules are from page 113 of the Gazette and the Notifications are from pages 107 to 113.

Mr. Speaker: That is all. Therefore there are two portions. Notifications, చర్చకురావు; Rules కు సంబంధించిన amendments అన్నీ యిప్పుడు చర్చిస్తాము.

I also say that the notifications must be sent to the Committee on Subordinate Legislation. There the members can discuss all these things whether they are in excess of the powers conferred by the Act and if so, get them cancelled.

తరువాత మళ్ళీ House దగ్గరకు వచ్చేవి వస్తాయి.

I now order that the Rules be taken up and amendments to them be moved.

Sri V. K. Naik (Sultanbazar): On a point of Information, Sir. Just now, you have said that you are sending this notifications to the consideration of the Committee on Subordinate Legislation. Then, would the amendments which have been suggested by various members of the House also be considered by the Committee?

Mr. Speaker: They can be considered there. I do not know whether they will consider the amendments or they will only say whether they are legal or illegal. అది తరువాత చూద్దాము.

Rule 4

Sri P. Sundarayya: Sir, I beg to move:

"In page 114 of the Rules in Rule 4 for the words 'with a knowledge of accounts and such other qualifications as may be prescribed' substitute the following:

"Either a Chartered Accountant or a Graduate holding M.Com. Degree and having worked in big business firms or Accounts Department for not less than ten years."

ఈ విషయమై సెలెక్టు కమిటీలో కూడా చర్చించడం జరిగింది. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లోని 3వ మెంబర్‌కు ఉండవలసిన అర్హతలను గురించి స్పష్టంగా రూల్సులో ప్రొవిజన్సును ఏర్పాటు చేస్తామని సెలెక్టు కమిటీలో చెప్పడం జరిగింది. అయితే ఈనాడు మనముందున్న రూలులో చాలా జనరల్‌గా "with a knowledge of accounts and such other qualifications as may be prescribed" అని వ్రాయబడి ఉన్నది. ఈ విధంగా ఈ రూలు ఉండడంద్వారా సెలెక్టు కమిటీలో ఇచ్చిన ఎస్యూరెన్సును పాటించకపోవడం జరిగింది. సెలెక్టుకమిటీలో ఇచ్చిన ఎస్యూరెన్సు ప్రకారం స్పెసిఫిక్‌గా ప్రొవిజన్ ఉండాలి కాబట్టి ఆ విధంగా చేయవలెనని కోరుతున్నాను.

Mr. Speaker: Amendment moved.

డాక్టర్ బి. గోపాలరెడ్డి: సెలెక్టు కమిటీలో ఇచ్చిన ఎస్యూరెన్సు గురించి సభ్యులముందు రికార్డ్సు లేవు. కాబట్టి పదే పదే వాటిని గురించి చెప్పడం సరికాదనుకుంటాను.

శ్రీ పి. సుందరయ్య: సెలెక్టు కమిటీ మినిట్సులో ఉన్నది.

డాక్టర్ బి. గోపాలరెడ్డి: రిపోర్టులో ఉన్నంతవరకే చెప్పవచ్చు. ఏదో టూకీగా అనుకొన్నాము అని చెప్పడం సరికాదు.

*శ్రీ పి. సుందరయ్య: సెలెక్టు కమిటీ మినిట్సులో ఇలా ఉంది.

"The appointment of one of the members of the Appellate Tribunal with knowledge of accounts and if such a person is not available, a person not below the rank of a District Judge."

ప్రభుత్వం ముగ్గురుతో అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసేటప్పుడు ఒకరిని, చార్టర్డు అకౌంటెంటు ఉండాలని, డిఫినెట్‌గా రూల్సులో పెడతారు అని చెప్పడం జరిగింది. అంతేగాకుండా అకౌంట్సు నాలెడ్జి ఉన్నటువంటి వారిని ఉండే టట్లుగా రూల్సులో ప్రొవైడ్ చేస్తామని చెప్పారు. కాని రూల్సులో ప్రొవైడ్ చేయకుండా భవిష్యత్తులో మా ఇష్టంవచ్చినట్లు చేస్తామని చెప్పారు. ఆ విధంగా ఉండడంవల్ల చాలా వేగ్‌గా ఉంటుంది. ఎట్టి సందేహాలకు అవకాశము లేని విధంగా స్పెసిఫిక్‌గా క్వాలిఫికేషన్సు ప్రిస్క్రైబ్ చేయవలసినదని, వాటిని యీ రూల్సులోనే ప్రొవైడ్ చేయవలసినదని కోరుతున్నాను. అట్టి క్వాలిఫికేషన్సును యీ రూల్సులో ప్రొవైడ్ చేయకపోయినట్లయితే మరల మేము ఒక సబ్‌స్టాన్షియల్ మోషన్‌ను తీసుకొనిరావలసి ఉంటుంది. కాబట్టి అట్టి దానికి అవకాశం లేకుండా యీ రూల్సులోనే క్వాలిఫికేషన్సును ప్రిస్క్రైబ్ చేయవలెనని నా ప్రతిపాదన.

*డాక్టర్ బి. గోపాలరెడ్డి : ఈ విషయం ఇదివరలో చర్చకు వచ్చినప్పుడు ఇందులో ఉండే సాధకబాధకాలను గురించి చెప్పాను. ఎప్పుడైనా అవసరం వచ్చినప్పుడు అనుభవజ్ఞుడైన ఒక వర్తకుని- ఇతర క్వాలిఫికేషన్సు లేకపోయినా 30, 40 సం॥రముల వ్యాపార అనుభవం కలిగివటువంటి వారిని తీసుకోవచ్చు. లేకపోతే చాంబర్ ఆఫ్ కామర్సులో ఉన్నటువంటి వారిని, అనుభవంకలవారిని వేసుకోవచ్చు. లేకపోతే ఒక ప్రొఫెసరును గాని, రిటైర్డు ప్రొఫెసరును గాని వేసుకోవచ్చు. అంతేకాని యీ రూల్సును మరీ పకడ్బందీగా చేసి చార్టర్డు అకౌంటెంటు ఉండవలెనని చెప్పవద్దని నేను ఇదివరలో కూడా కోరినాను. ఇప్పుడు వేసినది చార్టర్డు అకౌంటెంటునే. ఆయన ఇంకో 5, 6 సంవత్సరాలు ఉంటారు. కాబట్టి అనుమానము అక్కరలేదు. ప్రభుత్వానికి కొంచెం డిస్క్రిషన్ ఇవ్వడం మంచిదని అనుకొంటున్నాను. సాధ్యమైనంతవరకు నూటికి తొంభై వంతులవరకూ చార్టర్డు అకౌంటెంటునే వేస్తారు. ఎప్పుడైనా ప్రత్యేకమైన అవసరాలు వచ్చినప్పుడు అనుభవజ్ఞులైన వర్తకునో, ప్రొఫెసరునో వేయడానికి స్కోప్ ఉండేట్లుగా పెట్టుకోవలెనని నేను కోరుచున్నాను.

*శ్రీ పి. సుందరయ్య : సెలెక్టు కమిటీ రిపోర్టులో ఇలా ఉన్నదానిని రూల్సులో ప్రొవైడ్ చేస్తామని చెప్పారు. కాని రూల్సులో క్వాలిఫికేషన్సు పెట్టలేదు. ఇప్పుడు మంత్రిగారు చెబుతున్నది చార్టర్డు అకౌంటెంటును ఇప్పుడు పెట్టము అని. ముందు ముందు ఒక వ్యాపారస్తున్ని పెట్టవచ్చు, ఒక లాయరును పెట్టవచ్చు, ఇంకెవరినో పెట్టవచ్చు అంటున్నారు. ఆ రకంగా అవకాశం లేకుండా రూల్సులోనే స్పెసిఫిక్‌గా పెట్టవలెననే ఉద్దేశ్యముతో ఇదివరకు సెలెక్టు కమిటీలో చెప్పిన ప్రకారంగా సవరణ తీసుకొని రావలసినదని నా అభిప్రాయం.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : సెలెక్టు కమిటీలో చెప్పినదానికి మాకు ఆక్షేపణ లేదు.

'with knowledge of accounts and if such a person is not available, a person not below the rank of a District Judge'

శ్రీ పి. సుందరయ్య : ఈ రూలును వేగ్‌గా లేకుండా చేయగోరుతాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : వేగ్‌గా పెడితే కొంపమునిగిపోయేది ఏమీ లేదు. After all, the Government takes the responsibility for the administration of the Act and the hon. Members must leave the discretion to them.

I have no objection to accept what is contained in the proposals of the Select Commitee and we shall certainly see that as far as possible they are implemented.

Sri P. Sundarayya: Then, am I to take it that instead of the existing wording, he is prepared to accept the amendment "a person who has knowledge of accounts and if such a person is not available, a person not below the rank of a District Judge"? Is that the concrete amendment moved by the Government?

Dr. B. Gopala Reddi: In the Select Committee, Mr. Sundarayya will remember that, in the event of members with knowledge of accounts not being available, the question of appointing as a next step District Jubges was considered. We thought Sub-Judges will do; but again they are subordinate to the District Judges and may not be independent men. All these little considerations are there which we have to take into account.

Mr. Speaker: Is the Finance Minister going to move any amendment or is he accepting Mr. Sundarayya's amendment?

Dr. B. Gopala Reddi: What exactly is his amendment, Sir? Let me have a copy of his amendment.

Sri P. Sundarayya: My original amendment, as the Finance Minister knows, is to substitute in the place of the words "with a knowledge of accounts and such other qualifications as may be prescribed", the words "either a chartered accountant or a graduate holding M. Com degree and having worked in big business firms or Accounts Department for not less than ten years."

Dr. B. Gopala Reddi: M. Com or B. Com (Hons) degree, will it do? After all, a chartered accountant man is there. It is not an immediate issue at all. Suppose, he is a professor in the Osmania or Andhra University?

Sri P. Sundarayya: I am prepared to accept the wording either a chartered accountant or a graduate holding M. Com degree or B. Com (Hons) degree and having worked in big business firms or a Professor in any college for not less than ten years.

Dr. B. Gopala Reddi: We are not putting any raw graduates. Suppose, he is a Secretary of a Chamber of Commerce or he is a Reader in any Universtity. After all, you must leave the discretion to the Government.

Sri P. Sundarayya: We can use the words "ten years standing" because after passing the examination, he might have something to do.

Dr. B. Gopala Reddi: What does the word "standing" connote? The person might even be unemployed. It is better to say that he must have taken his M. Com or B. Com (Hons) degree 5 years ago.

Sri P. Sundarayya: I would favour putting ten years instead of five years.

Dr. B. Gopala Reddi: I have no objection. After all, there is nothing to be gained by putting 10 years.

Mr. Speaker: Legally, I think, it will be more appropriate to use the words " ten years standing." I shall put the amendment to vote.

The question is :

"In page 114 of the Rules in rule 4 for the words 'with a knowledge of accounts and such other qualifications as may be prescribed' substitute the following :

'either a Chartered Accountant or a Graduate holding M. Com. or B. Com (Hons) degree of 10 years standing."

The motion was adopted.

Rule 6

**Sri V. K. Naik:* Sir, I beg to move :

"Add the following as clause (m) to sub-rule 1 of Rule 6—

'(m) All taxes collected by a dealer"

Mr. Speaker, Sir, My intention in moving this amendment is this. For the sales tax that the dealer collects from the purchaser, he has to issue a bill to the latter in which he mentions the cost of the article sold and the sales tax thereon, If the words I have suggested are not added it would mean that the Government are empowered or will have the authority to collect on the turn-over of the tax also which has been collected by a dealer. To cite an exemple, I go to a bazaar and purchase an article for Rs. 100 and according to the schedule the sales-tax that would be collected comes to Rs. 9. If the sub-rule suggested by me is not added here, the turn-over on which the Government will calculate or assess will be for Rs. 109. So, what I mean is, Rs. 109 will be the amount collected by the dealer and he will have to bear the sales-tax on the amount collected, if my amendment is not accepted.

The Government are giving exemptions to various trades—charges for packing and delivery, all amounts for which goods are sold or purchased by a person licensed under Section 11 etc. All these you are exempting from the Bill that the dealer pays. We cannot then see any justification why a seller or a dealer has to bear the burden of a tax for which he is not getting any benefit at all.

He is merely an agent - he is collecting for the Government a tax which has been given in the Schedule—because the Government have no other machinery or organisation for collecting the same. So, it means that you are having a tax on tax. Taxation generally does not visualise anywhere that a tax has to be taxed once the payment is made. I hope the hon. Minister will have no objection to accept my amendment because after all what he wants is Rs. 2 crores for which he has given certain schedules and, according to those sehedules, he will get the payment through the dealers from the purchasers. Supposing he does not agree to my amendmet, then what will happen is, the dealer will necessarily have to include this sales-tax that he is supposed to pay on the article that he is selling. That would in turn mean additional burden to the consumers also. Supposing the dealer whose example I quoted earlier is taxed by the Government on Rs. 109 he will have to raise the price of the article which he is selling, thereby adversely affecting the consumers. Neither in Bombay nor in any other Province except Madras—I do not know why—is there such taxation on taxation. Even in Telangana, we do not have any system of of taxing over tax. So saying, I would request the hon. Minister to accept my amendment.

Mr. Speaker : Amendment moved.

Dr. B. Gopala Reddi : We have given a good deal of attention to this matter not only now, but right from the introductton of Sales Tax in Madras in 1939.

*శ్రీ కె. సీతయ్యగుప్త (ముషీరాబాదు) : అధ్యక్షా ! నేనుకూడ యిదే అమెండుమెంట్‌కు నోటీసు యిచ్చినాను కాబట్టి కొన్ని విషయాలు చెబుతాను. మంత్రిగారు చెబుతూ కస్టమర్సుకు యిచ్చే బిల్లులో టాక్సు చూపించకుండా అమ్మవచ్చునని చెప్పినారు. రు. 45 లు వస్తువుల ధరకు, యింకా రు. 9 లు కలిపి రు. 54 లు ధర ఎందుకు చెప్పకూడదని మత్రిగారు చెబుతున్నారు. అది అమలు జరుపుటకు ఎంత కష్టమవుతుందో విచారించాలి. నెలనెలకు స్టేటుమెంటు, సేల్సుటాక్సు, పర్ చేజ్‌టాక్సు — యివన్నీ విడివిడిగావేసి పంపాలి.

డాక్టరు బి. గోపాలరెడ్డి : వర్తకులు turn-over లెఖ్ఖ మాత్రమే పంపాలి, సేల్సుటాక్సు వాళ్ళు చూచుకొంటారు. ఏ నెలలో ఎంతో, ఏ ఆర్టికల్ క్రింద ఎంత turn-over ఉన్నదో పంపితే చాలు.

శ్రీ కె. సీతయ్యగుప్త : అట్లాలేదు. ప్రభుత్వము రూలు ప్రకారం మల్టిఫుల్ టాక్సు ఎంత, పర్ చేజ్‌టాక్సు ఎంత, అని తఖ్సీలు చూపించవలసి యుంటుంది. ఇంకొక విషయం ఏమంటే ఎన్నో ఖర్చులు షరీక్ చేసి వున్నాయి, రైల్వే ఫ్రైట్, చార్జెస్ యివన్నీ తీసేశారు. అదే ప్రకారంగా యీ టాక్సు

ఎందుకు వేయకూడదు ? 10 కోట్ల రూపాయలు సేల్సుటాక్సు వసూలు చేస్తున్నారు. నూటికి 25 పెట్టినా ఒప్పుకొన్నాము. 9 గాని, 5 గాని, 3 గాని, ఎన్ని పెట్టినా ఒప్పుకొన్నాము. మళ్ళీ టాక్సు మీద టాక్సు పెట్టవద్దని చెపుతున్నాను. ఇది సమంజసమైన విషయం కాదు. కాబట్టి మంత్రిగారు బాగా ఆలోచించాలని కోరుతున్నాను. ఇది అమలులో ఎంతమాత్రం చేయలేము. ఈ స్టేటులోనేగాక, ఇండియాలో ఏ ప్రదేశంలోకూడ ఈ ప్రకారంగా లేదు. మనలనుచూచి మైసూరువారు చేస్తారని మంత్రిగారు చెప్పారు. కాని ఒక సమంజసమైన పనిచేసి, న్యాయమైన పనిచేసి, ఇండియాలో వేరే ప్రదేశములకు ఈ ప్రభుత్వంవారు ఎందుకు మార్గదర్శకులు కాకూడదు ? ఇక్కడ వర్తకులు 15 రోజులు హర్తాల్ చేస్తే M. L. A. లము పోయి, వాళ్ళందరకు సమాధానము చెప్పిన తరువాత మానుకొన్నారు. వారు అనేది ఏమంటే 10 కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. మళ్ళీ టాక్సుమీద టాక్సు పెట్టుకుంటే 3, 4 లక్షలు అవుతాయి, పెద్దమొత్తం కాదు. ఇది సమంజసమైన విషయం కాదు అన్నారు. కాబట్టి మంత్రిగారు బాగా ఆలోచించి యిది పెట్టకుండా చేస్తారని మనవిచేస్తున్నాను.

* శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా ! మంత్రిగారు యిచ్చిన సమాధానం యింకా కొత్త confusions కు దారితీస్తున్నది. మంత్రిగారు చెప్పిన దానిని బట్టి చూస్తే వర్తకులు, సేల్సుటాక్సు ప్రజల నుంచి వసూలుచేసే హక్కు లేదని అంటున్నారు. అది మంత్రివర్గ దృష్టి అయితే స్పెసిఫిక్‌గా యాక్టులో పెట్టాలి. లేకపోతే ఈ పర్‌చేజ్ టాక్సు సేల్సుటాక్సు, సింగిల్ పాయింట్, మల్టిపుల్ పాయింట్, కొన్ని **exemption goods, non - exemption goods** - యివన్నీ **calculate** చేసుకోవలసివస్తుంది. కాని, ఆ వస్తువుయొక్క **sales tax** ను బట్టి ధరలు ఎక్కువ చేసుకొనవచ్చునని, సేల్సుటాక్సు మాత్రం చూపించవద్దని మంత్రిగారు అంటున్నారు. ఇన్ని పేచీలు, యిన్ని తరగతులు పెట్టి, చేసిన తరువాత గత 20 ఏండ్ల నుంచి ఆచరణలో, సేల్సు టాక్సు ప్రజల నుంచి వర్తకులు వసూలుచేయుట జరుగుతూంది. తప్పితే వసూలుచేయకుండా అమ్మినదానిమీద వేయాలనేది ఉద్దేశమయితే కావచ్చును గాని ఆచరణలో లేదు. **Act** కూడ ఆ రకంగాలేదు. **Sales Tax Enquriy Commission** చర్చకు వచ్చినప్పుడు ఒక పర్యాయం వసూలు చేయుటకు హక్కుకూడ యిస్తూ ఒక ప్రొవిజన్ మద్రాసు యాక్టులో వున్నదని అన్నారు. అట్లా ఉన్నప్పుడు ఇక్కడకూడ ఆ అధికారం వున్నదని **assume** చేస్తూ ఆ టాక్సుమీద యింకొక టాక్సు వేయకుండా ఉండేందుకు మంత్రిగారు ఎందుకు ఒప్పుకొనకూడదని అడుగుతున్నాను.

*శ్రీ టి. జి. తిమ్మయ్య శెట్టి (కోసగి) : అధ్యక్షా, సేల్సుటాక్సు మొదట మద్రాసులో introduce చేసేటప్పుడు జనరల్ టాక్స్ చాలా తక్కువ వుండేది. నూటికి రు. 0 8 0, రు. 0-12-0, రు. 1-0 0 ఉండేది. అప్పటికే చాల ఆందోళన జరిగింది. అంత వేయరాదని అన్నారు. రేటు తక్కువ వున్నందున అప్పుడు ఒప్పుకొన్నారు. ఇప్పుడు నూటికి 9 పైసలు, 12 పైసలు ఎక్కువ ఉన్నప్పుడు consumer కు ఇదంతా చేర్చి ధర చెపితే consumer ను మోసం చేసినట్లు అవుతుంది. Consumer కు బిల్లు యిచ్చేటప్పుడు సేల్సుటాక్సు యింత, దానిమీద టాక్సు యింత, పర్చేజ్ టాక్సు యింత — అని స్పష్టంగా చెప్పి వర్తకులు profits తీసుకొనుటకు అవకాశం వుంటుంది. కాని లోగర్భంగా వర్తకులు యివన్ని కలిపి ఎక్కువధర తీసుకొనండి అంటే consumers కు నష్ట మవుతుంది. అనేకరకాల వస్తువులు, గుడ్డలు, ఇతర పదార్థాలు ఎన్నోవుంటాయి. కొన్నింటికి రేట్లు తక్కువ, కొన్నింటికి రేట్లు ఎక్కువ వుంటాయి. వీటన్నింటి మీద యీ పన్నులు కలిపి ధరవేస్తే consumer కు మోసం అవుతుందిగాని, మర్చెంట్సుకు కాదు. Consumer ను మోసం చేయటానికి అవకాశం వుంటుంది కాబట్టి సేల్సుటాక్సుమీద సేల్సుటాక్సు లేకుండ చేయవలెనని కోరుతున్నాను. లేకపోతే కనీసం జనరల్ సేల్సుటాక్సుక్రింద 2 పైసలు ప్రకారం వేస్తే కొన్ని లక్షలుకూడ నష్టం కాదు. అప్పుడు మార్జిన్ దానిలో కలిపి చెప్పటానికి అవకాశం లేకుండా వుంటుంది. కనీసం యీ సవరణ ఒప్పుకుంటారని మనవి చేసుకొంటున్నాను.

*డాక్టరు బి. గోపాలరెడ్డి : అధ్యక్షా, ఎవరయినా సేల్సుటాక్సు ప్రత్యేకంగా చూపించి వసూలు చేస్తే అది గవర్నమెంటుకు యివ్వాలని యింతకు ముందు మద్రాసు ఆక్టులో ఉన్నది. తరువాత అది హైకోర్టుకు పోయింది. Tax మీద tax, illegal అని హైకోర్టువారు చెప్పారు. ఈయాక్టులో ఎవరినైనా authorise చేసి sales tax వసూలుచేసినా, సేల్సుటాక్సు యివ్వవలసిన అవసరం లేనప్పుడు సేల్సుటాక్సని చూపించి వసూలుచేసినా తీసికొనుటలేదు. కాఫీ హోటల్సులో సేల్సుటాక్సు ఎవరూ ఇవ్వరు. కాఫీహోటలు యజమాని sales-tax కట్టవలెనో, ఇన్కంటాక్సు కట్టవలెనో, ఏ టాక్సు కట్టవలెనో, మనస్సులో పెట్టుకొని, ఇడ్లీధర యింత, కాఫీధర యింత అని అమ్ముతాడు. టాక్సు ఎంత వేసుకుంటాడో ప్రత్యేకంగా చూపించడు. సుందరయ్యగారు చెప్పిన ప్రకారం అయితే కాఫీహోటల్ యజమాని ఏమిచేయాలి ? అందువల్ల అందరు వర్తకులు కాఫిహోటల్సువారిమాదిరిగానే సేల్సుటాక్సు ప్రత్యేకంగా చూపించ నక్కరలేదు. కష్టమర్సునుంచి వసూలుచేసిన మొత్తమునుబట్టి లెఖ్ఖ చూసుకుంటాము. ప్యాకింగ్ ఛార్జెస్ వుంటే అవి "services rendered" క్రిందకు

వస్తాయి. ఏవైనా వస్తువులు, యింటికి రిక్షామీద పంపితే 0-4 0 అవుతుంది. అది service క్రిందకు వస్తుంది. That may not go into the turn over.

We have never during the course of the working of the Act authorised anybody to collect sales tax. We want the trader to so put the price as to include the import duties, income-tax, excise duty, house-tax, profession tax, and all other taxes; and it is left to him to put the price-whether he wants Rs. 109, or Rs. 110 or Rs. 111, inclusive of his profits and other establishment charges. We do not want him to say: "So much is the sales tax. I have been authorised to collect it. I am an agent of the Government. Therefore, I am putting it separately and I should be exempted from sales tax." We do not authorise anybody in that way to collect sales tax, even if it is sometimes 25%. For the matter of that, wine merchants have to pay 25 N.P. in the rupee, i. e, 25 per cent; and tobacco merchants have to pay 16 per cent : even there, we do not authorise them to collect it for the Government. There are merchants, I know, even today, who say "Everything inclusive, go along and give us Rs. 10 ". Suppose, some merchant says Rs. 10 and another merchant says Rs. 9 plus sales tax Re. 1. He wants that merchant to be taxed only on Rs. 9 while the other man who has not shown sales tax separtely and has given a bill for Rs. 10 will be under a handicap and will be penalised also. Therfore, we do not authorise anybody to collect sales tax. Sales-tax is an incidental matter in business, even as the merchant pays income-tax, even as he pays the central cxcise duty, even as he pays the profession tax to the Municipality, and establishment charges, and all that. So, it is useless and it is unnecessary to show sales tax separately. I do not know why merchants are resorting to it, They say, the price is Rs. 100 sales tax Rs. 9 total Rs. 109. All this is merely unnecessary; it is scriptory and clerical work. Iastead, they can straightway say that they have sold it for Rs. 109. I want the marchants to do that, and there is no question of exempting anybody. It has been there right from 1939 in Madras; it has been well-tried and it was not found wanting. I want the other States also to follow this example. I am sure, Mysore also which has published its Bill recently, is going to copy this. There are so many taxes and why should sales-tax alone be exempted from this turn-over? Even income-tax is not exempted; the central excise duty which comes to Rs. 11 sometimes on small articles is not exempted. Why sales-tax alone should be exempted, I do not see. I am unable to accept the amendments.

శ్రీ కె. సీతయ్యగుప్త : ఇప్పుడు రైల్వే ఫ్రెయిట్‌ను ఎగ్జంప్ట్ చేశారు.

డాక్టరు బి. గోపాలరెడ్డి : సభ్యులు హైదరాబాదులో వస్తువులు కొని వరంగల్ పంపించమని చెప్పారనుకోండి. వారు హైదరాబాదులో కొన్నారు. వరంగల్ పంపుతున్నారు. 4 రు. రైల్వే ఫ్రెయిట్ అయిందనుకోండి. దానిని మేము టరనోవర్‌లో తీసుకోవటంలేదు. సభ్యులు ఆ వస్తువులు పేక్ చేసి పంపిస్తే, ఆ పేకింగ్‌కు 8 అణాలు అవుతుందనుకోండి. ఆ 8 అణాలు మేము టరనోవర్‌లో ఇన్‌క్లూడ్ చేయటంలేదు.

శ్రీ వి. కె. నాయక్ : టాక్స్ కలెక్ట్‌చేసి ప్రభుత్వానికి కివ్వటం సర్వీసు కాదా ?

డాక్టరు బి. గోపాలరెడ్డి : మేము ఇన్‌కంటాక్స్ కట్టటము సర్వీసే. సభ్యులు ప్రొఫెషన్‌టాక్స్ కట్టటము సర్వీసే. సేల్సుటాక్సు కట్టటము సర్వీసే.

శ్రీ వి. కె. నాయక్ : అది ప్రాఫిట్‌నుంచి ఇస్తున్నాంగాని పాకెట్‌నుంచి ఇవ్వటం లేదు.

డాక్టరు బి. గోపాలరెడ్డి : అది ప్రాఫిట్‌మీద ఇస్తారు. ఇది టరనోవర్ మీద ఇస్తారు. దానికి, దీనికి తేడా ఏమీలేదు. ఈ అమెండుమెంట్ ఒప్పుకొంటే, 20 లక్షల రూపాయలు నష్టం వస్తుంది.

శ్రీ కె. సీతయ్యగుప్త : సరుకు కొన్నప్పుడు, అమ్మినపుడు కూడ టాక్స్ వేస్తున్నారు. ఇది ఏ ఖానూన్‌లో ఉన్నది ? సరుకుయొక్క వెలమీద సేల్సు టాక్స్ పర్చేస్‌టాక్సు ఉన్నది. ఒకసారి ఆ వెలమీద టాక్స్ పడిన తర్వాత, మళ్ళీ రెండోసారి టాక్స్ వేయాలని ఎక్కడఉన్నది ? రైలు చార్జీలు, ఖర్చులు తీసేసిన తర్వాత ఏదైతే వెల ఉంటుందో, దానిమీద టాక్స్ వేయాలి.

డాక్టరు బి గోపాలరెడ్డి : వెలంటే ఏమిటి ? వర్తకులు కస్టమర్స్ నుంచి ఎంత వసూలు చేస్తారో అదీ వెల. దానిమీద ప్రభుత్వం టాక్స్ వేస్తుంది.

శ్రీ కె. సీతయ్యగుప్త : ఆ విధంగా కుదరదు. అప్పుడు కొన్నధరకే మళ్ళీ అమ్ముతున్నారు.

డాక్టరు బి. గోపాలరెడ్డి : వర్తకులు కొన్నధరకే అమ్మితే, వారు వ్యాపారస్థులే కాదు.

Sri V. K. Naik: If, even after so much discussion, the Government still feel any difficulty in accepting the amendment, I would try to convince the Government at some later date, if not today, so that the Governmant may come to our rescue. We may

request the hon. Finance Minister that he might increase some other tax, in case we are short by 25 lakhs out of this. In consideration of this, I feel Government may come to our help, if not today, tomorrow.

డాక్టర్ బి. గోపాలరెడ్డి: ఇది ఫైనల్, ఇది శాశ్వతంగా ఉంటుంది అని నేనుచెప్పడంలేదు. ప్రస్తుతంనేను ఒప్పుకోలేకుండా ఉన్నాను. మన ఆర్థిక స్థోమత ఎక్కువైనపుడు, దీనిని గురించి ఆలోచించవచ్చును.

Sri V. K. Naik: I am glad, Sir, for this assurance, and I beg leave of the House to withdraw the amendment.

డాక్టర్ బి. గోపాలరెడ్డి: విత్‌డ్రా చేసుకొన్నందుకు వారికి "షుక్రియా అదా" చేస్తున్నాను.

(A hon. Member from the Opposition Benches objected to leave being granted for withdrawal).

Mr. Speaker: The question is:

"That leave be granted for withdrawal of the amendment moved by Sri V. K. Naik."

The motion was adopted.

Sri P. Sundarayya: Sir, I demand a division.

[The hon. Speaker, by a voice vote declared the motion to have been adopted.]

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, అసెంబ్లీ రూల్సు ప్రకారం అధ్యక్షునికి కౌంటింగ్ విషయంలో రెండు రకాలుగనే హక్కు ఉన్నది. డివిజన్ కోరినతర్వాత నిలబడిన వారందరిని కౌంట్‌చేసి, వ్యతిరేకులు అనుకూలురు ఇందరు అని డిక్లేర్ చేయాలి. రెండవది వాయిస్‌వోటు "అయిస్, నోస్" అని చెప్పవచ్చు. అంతేగాని "నేను కౌంట్ చేయను, నాదృష్టికి ఎవరుఉన్నారో, వారనే లెక్కపెడతానంటే" అది సరైన ప్రొసీజర్ కాదు. డివిజన్‌కోరిన తరువాత పేర్లన్నా రికార్డుచేయాలి. కౌంటింగ్‌అన్నా ఉండాలి.

"There are only two methods as above stated. "There is no other alternative."

అందుచేత కౌంట్ చేయకుండా చేస్తామంటే అది మన రూల్సు ఆఫ్ ప్రొసీజర్‌కు విరుద్ధం ఔతుంది. అందుచేత మీరు కౌంట్ చేయాల్సి ఉంటుందని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఏవిధంగా ఓటు తీసుకోవాలో స్పీకర్‌కు అధికారం ఉన్నట్లు మన రూల్సులో ఉన్నది.

Sri N. Sanjeeva Reddi: It is only when there is some doubt or difficulty that counting should be resorted to. Suppose on every cut motion, a division is pressed ; then if we begin taking vote and counting on every cut motion it takes days. I do not think the Rules are silent on this.

స్పీకర్‌గారికి అంతమటుకు అధికారంఉన్నదనే మేము అనుకొంటున్నాము. The Speaker must have some discretion.

డాక్టర్. బి. గోపాలరెడ్డి : నాకు తెలిసినంతవరకు withdrawal కు అవకాశం యివ్వకుండా division కోరింది ఇదే మొదటిపర్యాయం అనుకుంటా.

శ్రీ కె. యల్. నరసింహారావు : ప్రభుత్వపక్షంవారు amendment ను ప్రతిపాదించడం కూడా యిదే మొదటిసారి అనుకుంటా.

డాక్టర్. బి. గోపాలరెడ్డి : కాదు. ఇది మొదటి పర్యాయము కాదు. మా assurance మీద withdraw చేయడానికి వారికి సర్వాధికారం వుంది.

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య : ఆంధ్ర అసెంబ్లీలో ఒకసారి అట్లాంటిది వచ్చినప్పుడు permission ఇవ్వలేదు. Vote కూడా తీసుకున్నారు. శ్రీ కాశీశ్వరరావుగారి సవరణే అది.

మిస్టర్ స్పీకర్ : ఇంకా కార్యక్రమంలో చాలా మొదటనే వున్నాం. ఇవన్నీ అవడానికి వ్యవధిలేదు. రేపటికి కూడా సభ జరుపుకుందామా ?

Sri N. Sanjeeva Reddi: We will try to complete it to-day only. If the opposition cooperates we can complete it. (Interruption)

Mr. Speaker : Shall we meet in the evening also ?

Sri N. Sanjeeva Reddi: All right, I have no objection. We can sit again from 4.0 to 6.0 P. M.

శ్రీ పి. సుందరయ్య : మన ఎజెండాలో సేల్సుటాక్సు రూల్సు, మునిసిపలు సబార్డినేటు సర్వీస్ రూల్సు, కంటిన్జెన్సీ, అండ్ డిస్ట్రిక్టు బోర్డు సవరణ చట్టం, ఇన్ని వున్నాయి. Business Advisory Committee లో దీని విషయమై చర్చ వచ్చింది. ఇవన్నీ 2 గంటలలో పూర్తి కావు కనుక ఈనాడు ఉదయమూ, మధ్యాహ్నమూ రెండు పర్యాయములు కూర్చుని మ్యునిసిపలు సర్వీసురూల్సు, జనరలు సేల్సుటాక్సు రూల్సు మాత్రమే 31 వ తారీఖున పూర్తి చేద్దామనుకున్నాము. మరల యిప్పుడు అన్నీ పూర్తిచేద్దామంటూ దానికి మేము సహకారం చేయలేదంటే అది ఎట్లా సాధ్యం అవుతుందో నాకుఅర్థంకావటంలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, మ్యునిసిపలు రూల్సుకు నాలుగు చిన్న సవరణలు మాత్రమే వచ్చాయి. జిల్లా బోర్డులచట్ట సవరణ బిల్లులో అందరు అంగీకరించిన విషయమే. చాలా non - controversial affair. రెండూ కలిసి అరగంటకంటే ఎక్కువ పట్టవు, వేరే యింకోపద్ధతి త్రొక్కితే తప్పు.

శ్రీ కె. సుబ్బారావు (హిందుపూరు - జనరల్) : అధ్యక్షా, ఈ సేల్సు టాక్సు రూల్సు మాత్రం ఈ దినం పూర్తిచేసి మిగతావన్నీ postpone చేయ వచ్చు. నాలుగు గంటలకు రైలుకు పోయేవారున్నారు. కనుక రెండు మొదలు 4 వరకు పెట్టి సేల్సుటాక్సు రూల్సు మాత్రం పూర్తిచేసి పంపించండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : పోదలచుకున్నవాళ్ళు పోవచ్చు. ఆక్షేపణ లేదు. **I want the House to sit from 4 to 6 P. M.**

మిస్టర్ స్పీకర్ : రెండు గంటలదాకా యిప్పుడు పూర్తిచేద్దాం. 2 గంటలనుండి 4 గంటలవరకు recess. 4 గంటలనుండి 6 లేక 6-30గంటల వరకు కూర్చుందాము. ముందు రెండు అంశాలు పూర్తిచేద్దాము. తరువాత వ్యవధి వుంటే చుద్దాం.

Rule 8.

Sri K. Seethaiah Gupta : I beg to move:

"After the word 'dealer' in Rule 8 add the following :-

'Except those who have elected to be assessed. under Rule 17."

8వ రూలుకు 17 వ రూలుకు చాలా విరుద్ధం వుంది. 8 వ రూలులో సంవత్సరానికొకసారి లెక్కలు submit చేయాలని వుంది. 17 వ రూలులో మాత్రం ఒక నెలకు submit చేసేవాళ్ళగురించి వుంది. కాబట్టి ఆ 'every dealer' అనేది తీసేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker : Amendment moved.

డాక్టర్. బి. గోపాలరెడ్డి : ఈ పద్ధతిగాని, ఆ పద్ధతిగాని చేసుకోమని వర్తకులకు option యిస్తున్నారు.

శ్రీ కె. సీతయ్యగుప్త : "Every dealer" అంటే అందరూ వస్తారు.

డాక్టర్. బి. గోపాలరెడ్డి ; 18 వ రూలుక్రిందయినా రావచ్చు, 17 వ రూలుక్రిందయినా రావచ్చు. Legal గా వస్తుందా రాదా అని సందేహ పడు తున్నారా ?

*శ్రీ కె. సీతయ్యగుప్త : "Every dealer" అంటే అందులోకి అందరూ వచ్చేస్తారు. 17 వ రూలువారు, 8 వ. రూలువారుకూడా వస్తారు.

*డాక్టరు. బి. గోపాలరెడ్డి : Legal గా అటువంటి confusion ఏదయినా వస్తేచూస్తాం. వారు చెప్పినదానిలో భేదాభిప్రాయం యేమీలేదు. వారు actua' wording సంగతి ఏదో చెబుతున్నారు. తరువాత దానిని మేము legal గా చూస్తాం.

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఈ 8వ రూలులో "every dealer" దానిక్రింద వచ్చే రూల్సుక్రింద యీ పన్ను కట్టాల్సివుంటుంది. 17 వ రూలు క్రింద 50 వేల రూపాయలకు పైన turn over చేసినవాళ్లకు మాత్రమే ఆ option వుంటుంది. ఇప్పుడు వారు పెట్టినటువంటి సవరణనుబట్టి చిన్న dealers ను కూడా ఈ 8వ రూలుక్రింద వచ్చినటువంటి సబ్‌రూల్సు ప్రకారంగా కాకుండా 17వ రూలుక్రింద assess చేయడానికి హక్కువస్తుంది. సంవత్సరానికి ఒకసారి అనేదికాదు. 17వ రూలుయొక్క sub-rule (3) లో "The return so filed shall, subject to the provisions of sub-rule (4), be provisionally accepted అనే దానికినీ, రూలు 10, రూలు॥ 11 లలో వచ్చిన వాటి కన్నిటికినీ, భేదంఉన్నది. మొదటిదాంట్లో వీళ్ళు submit చేసిన return ను provisional గా accept చేయవచ్చును. ఇష్టంవుంటే accept చేయవచ్చు, లేకుంటే చేయనక్కరలేదని ఉంది. Rule 17 క్రింద assess చేయబడిన వాళ్ళ returns తప్పనిసరిగా provisional గా accept చేసి, తరువాత enquiry లో సరైన assessment కాదని చెబితే, అవతల reject చేయడం జరుగుతుంది గాని ముందు provisional గా accept చేస్తారు. They will have to accept. Material difference ఎక్కడ వస్తుందంటే 8 వ రూలుప్రకారం చిన్నవాళ్ళు యిచ్చిన turn over assessment అంగీకరించకుండా ఇష్టం వచ్చినరీతిగా పన్ను వేయడానికిఅవకాశంఉంది. "At the discretion of the assessing authority" పన్ను వేయడానికివీలువుంది. 17వ రూలు ప్రకారం provisional గా accept చేసితనరువాత enquiry చేసుకోవలసి వుంటుంది. చిన్నవాళ్లకు పెద్దవాళ్ళకు యీ రకంగా dfference చూపడం సరైనదికాదు. Concession యిచ్చే విధానం అంగీకరించినట్లయితే ఆ concession ను ఇద్దరికే యివ్వడం సరైన పద్ధతి కాబట్టి. 'any other dealer who does not want to choose under rule 17' అని general గా పెట్టినట్లయితే చిన్న dealers కూడా 17వ రూలుక్రింద assessment చేయబడడానికి హక్కువుంటుంది అని దీనియొక్క ఉద్దేశ్యము. దానిని అంగీకరిస్తే దానికి consequential గా ఒక సవరణ " whose turnover exceeds 50,000 rupees " అని Rule 17 లో

వున్న దానిని omit చేయాల్సి వుంటుంది. Omit చేసినప్పుడు assessing పద్ధతులు రెండు వుంటాయి. 8వ రూలుక్రింద ఒక assessment పద్ధతివస్తుంది. 17 వ రూలుక్రింద ఇంకొక assessment పద్ధతివస్తుంది. రెండింటిలో ఏ పద్ధతి ప్రకారంగా assess చేయాలనే option వర్తకునికి వుంటుంది. దానివల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టం యేమీలేదు. వర్తకులకు కొంచం convenient గా వుంటుంది. అందుచేత దానిని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. సీతయ్యగుప్త: మంత్రిగారు దానిని ఆలోచించి legal difficulty యేమీ లేకుండా చేస్తామని చెప్పారు కనుక దానిని withdraw చేసుకుంటున్నాను. I therefore beg leave of the House to withdraw my amendment.

The amendment was,by leave of the House, withdrawn.

Rule 13.

**Sri P. Sundarayya :* I beg to move:

"At the end of Rule 13, add the following :—

"The casual trader shall also submit a return in form 'A' showing his estimated total and net turnover for the period which may extend to one month or a part of the month. "

Explanation : This whole rule shall be applicable only to those dealers whose estimated return exceeds Rs. 1,000 in that period of a month or part thereof."

అమ్మకంపన్ను చట్టంపై శాసనసభలో చర్చ జరిగినపుడు casual trader గురించి నిర్వచనం చేసే సందర్భంలో మంత్రిగారు శాసనసభా వేదికపై ఒక వాగ్దానం చేశారు. రూల్సు తయారుచేసేటపుడు చిన్నవాళ్ళకు కష్టం లేకుండా casual trader అంటే పెద్ద వ్యాపారం చేసేవారు అనే అర్థం వచ్చేట్లు, వారిపైననే పన్నుపడేట్లు, రూల్సు తయారుచేస్తామని వాగ్దానంచేశారు. ఈ విషయం Act లో నిర్దిష్టంగా (specific) ఉండనవసరంలేదనిచెప్పి ఆనాడు మేము ఇచ్చిన సవరణలను వ్యతిరేకించినారు. Act లో పెట్టకపోయినా రూల్సులో అయినా అటువంటి ఏర్పాటు చేస్తారేమో అని ఎదురుచూశాము. కాని అటువంటిదేమీ లేకుండా casual trader అయిన ప్రతివాడు తానువచ్చిన వెంటనే ఫలానా వ్యాపారం చేయబోతున్నాను, ఫలానా నివాసస్థలంలో ఉన్నాను అని చెప్పి, రూలు 14 క్రింద ఎంత వ్యాపారం చేయదలచుకున్నాడో, ఇంత పన్ను కట్టాలని, ట్రెజరీలో కట్టాలని రూలు పెట్టారు. ఇది చాలా stringent గా ఉన్నది కాబట్టి casual trader అంటే ఎవరు అనే విషయం స్పష్టం చేయవలసిన అవసరం ఉన్నది.

నా సవరణలో—

"The casual trader shall also submit a return in form 'A' showing his estimated total and net turnover for the period which may extend to one month or a part of the month." అని ఉన్నది.

తన ఎడ్రసు ఇవ్వడంతోపాటు, నెల రోజులకు కాని, అంతకు తక్కువ కాలానికి కాని ఇంత వ్యాపారం చేయబోతున్నానని provisional estimate చేయడానికి ప్రతి dealer కు అవకాశంఇచ్చాము. అదేవిధంగా casual trader కు కూడా నెలకు కాని అంతకు తక్కువకాలానికి కాని ఎంత turnover ఉంటుందో estimate వేసిపంపాలని, దానిమీద పన్ను వేయాలని, నా సవరణలో ఉన్నది. తరువాత మిగిలిన రూల్సు apply అవుతాయి. One month or part of a month కు return పంపినపుడు estimated turnover రు. 1000 లు కంటె తక్కువ ఉంటే పన్ను కట్టవలసిన అవసరంలేదు. రూలు 14 ప్రకారం పన్ను కట్టి ట్రెజరీ రసీదు పంపిస్తేనే exemption వస్తుంది. Return ప్రకారం estimated turnover రు. 1000 లు లోపలఉంటే పన్ను కట్టకుండా నా turn over ఇది అని చెబుతాడు. తరువాత assessing authority వెళ్ళి వ్యాపారము సరిగ్గా చేశాడో లేదో చూచి అంతకంటె ఎక్కువ వ్యాపారం ఉంటే assess చేయాలి, లే పోతే లేదు. ఇది నా సవరణ. దీనివల్ల casual trader తప్పించుకుపోవడంలేదు. Address record చేయడం జరుగుతుంది. Purpose record చేయడం జరుగుతుంది. చిన్న వర్తకులను harass చేయకుండా, శాసన సభలో మంత్రిగారిచ్చిన వాగ్దానాన్నిబట్టే, రూల్సులో అయినా specific గా ఉంటే మంచినిద నేను సవరణను ప్రతిపాదిస్తున్నాను. దీనిని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

Mr. Speaker : Amendment moved.

డాక్టరు బి. గోపాలరెడ్డి: 'Casual trader' అనేది ఆంధ్ర చట్టంలోను, మద్రాసు చట్టంలోను లేనిది, తెలంగాణా చట్టంలో మాత్రం ఉంటూవచ్చింది. విజయవాడనుంచి ఒకరు లారీనిండా మామిడిపండ్లో, కొబ్బరికాయలో తీసుకు వచ్చారనుకోండి. ఇక్కడ మార్కెటును బట్టి ధర ఉంటుంది. రు. 1000 లకు లోపలనే turnover ఉన్నదని చెప్పి రెండురోజులకు ఒకసారి వచ్చి అమ్ముతుంటే అటువంటివానిమీద ఏ పన్ను లేకుండాచేయడం బాగా ఉండదు. వారు రెండు దినాలే ఉండి పోతారు. బొంబాయినుంచి వచ్చి రెండుదినాలుండి diamonds గాని fountain pens కాని అమ్మిపోతుంటారు. ఇటువంటివారు ప్రభుత్వానికి కొంచెం తెలిపి వ్యాపారం చేయాలని చెప్పడం తప్ప చిన్నవారిని, వేరుసెనగ కాయలు అమ్ముకునేవారిని ఇబ్బందిపెట్టాలనికాదు. Casual traderఅనే పేరుతో

బొంబాయినుంచి, ఢిల్లీనుంచి, భోపాలునుంచి, నాగపూరునుంచి, విజయవాడ నుంచి వచ్చేవారు ఏమీ కట్టకుండా పోతారనే ఉద్దేశంతో చేసినదేకాని చిన్న వారిని సతాయించాలని కాదు. ఈ రూలును ఉన్నదున్నట్లే ఒప్పుకోవాలని కోరుతున్నాను.

Mr. Speaker: The question is:

"At the end of Rule 13, add the following:—

'The casual trader shall also submit a return in form 'A' showing his estimated total and net turnover for the period which may extend to one month or a part of the month.

Explanation:—This whole rule shall be applicable only to those dealers whose estimated return exceeds Rs. 1,000 in that period of a month or part thereof.' "

The motion was negatived.

Rule 17

**Sri P. Sundarayya*: I beg to move:

"Omit the following words in sub-rule (1) of Rule 17—

"In the case of dealers whose total turnover exceeds Rs. 50,000 a year".

ఈ సవరణవల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీలేదు. రెండు రకాలుగా పన్ను కట్టడానికి, పన్ను assess చేయడానికి వీలున్నప్పుడు, ఏ procedure అనుకూలంగా ఉంటే దానిని అనుసరింపవచ్చునని వర్తకునికి option ఇచ్చినపుడు ఆ option 50 వేల రూపాయలు turnover దాటిన వానికే ఇవ్వడం ఎందుకు? 10 వేలు దాటిన వారందరికి tax వేస్తున్నాము. 50 వేలు మించితే option ఇస్తాను, లేకపోతే ఇవ్వను, అని చెప్పడం పెద్దవారికి ఎక్కువ సౌకర్యాలు చేయడం తప్ప మరొకటి కాదు. పెద్దవారి యెడల రూల్సు ఇంకా కఠినంగా ఉండాలి. చిన్నవారికి ఎక్కువ సదుపాయాలు కలిగించాలి. అది పోయి పెద్ద వారికి ఎక్కువ సదుపాయాలు చేస్తాము, చిన్నవారికి చేయము అన్నట్లు రూల్సు రావడం దురదృష్టకరం. Whose total turnover exceeds Rs. 50,000 a year అనే పదాలు తీసివేసి at the option of the dealer అయితే ఇబ్బంది లేదు, ప్రభుత్వానికి వచ్చే నష్టంలేదు. దీనిని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

Mr. Speaker: Amendment moved.

*శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు (రాజమండ్రి) : అధ్యక్షా, ఒక clarification నేను కోరుతున్నాను. Act లో turn over, total turnover అనే పదాలకు వేరే నిర్వచనాలున్నాయి.

" 'Total turnover' means the aggregate turnover in all goods of a dealer at all places of business in the State, whether or not the whole or any portion of such turnover, is liable to tax ;

" 'turnover' means the total amount set out in the bill of sale (or if there is no bill of sale, the total amount charged) as the consideration for the sale, or purchase of goods........."

కాని రూల్సులోనికి వచ్చేసరికి రూలు 17 (1) లో total turnover అని వాడారు. రూలు 17 (4) లో turnover అనిమాత్రమే వాడినారు. Actలో ఉన్న definitions ప్రకారమే తీసుకుంటే తరువాత legal difficulties వచ్చేట్లు కనిపిస్తున్నాయి. ఈ విషయం పరిశీలించి discrepancy ఉన్నదేమో clarify చేస్తారా ?

* డాక్టరు బి. గోపాలరెడ్డి : శ్రీ నాగేశ్వరరావుగారు raise చేసిన point ను examine చేస్తాము.

సుందరయ్యగారు చెప్పిన విషయం : 50 వేల రూపాయలులోపు turnover ఉన్నవారికి మేము ఒక సౌకర్యం కలుగచేస్తున్నాము. 50 వేల రూపాయలుపైన turnover ఉన్నవారు ఏ నెల turnover మీద ఆ మరుసటి నెల పన్ను కట్టవచ్చునని చెప్పాము. చిన్న వ్యాపారస్థుల విషయంలో గత సంవత్సరం ఎంత పన్ను కట్టినారో ఆ పన్నును 12 చేత భాగించగా వచ్చిన మొత్తాన్ని ప్రతినెల కట్టే సౌకర్యం కలిగించాము. సుందరయ్యగారు చెప్పినట్లు వారి ఇష్టంవచ్చినట్లు కట్టుకోవచ్చునని చెబితే చిన్నవారికే ఇబ్బంది అవుతుంది అనుకుంటాను. అప్పుడు ప్రతినెల assessment ఇచ్చుకోవలసి వస్తుంది. ఈ రూలువల్ల వేరే లెక్కలు అక్కరలేకుండా పోయినసంవత్సరం assessment ను 12 చేత భాగించి ప్రతినెల కడుతుంటే final accounts ఫిబ్రవరిలోనో, మార్చిలోనో చూచుకోవచ్చును. ప్రతినెల assessment చేసే బాధలేకుండా చేశాము. 50 వేలపైబడిన వారు అట్లా అయినా చేయవచ్చును. లేదా పోయిన నెల turnover మీద ఈ నెల, ఈ నెల turnover మీద వచ్చే నెల, పన్ను కట్టవచ్చును. వారికే ఈ option ఇచ్చాము. చిన్నవారికి ఇపుడు ఒక సౌకర్యం ఉన్నది. వారు ఫిబ్రవరి, మార్చి నెలలవరకు లెక్కలతో తంటాలు పడకుండా గత సంవత్సరం పన్నులో 12 వ వంతు కడితే సరిపోతుంది. ఇందులో చిన్న పెద్ద అనే తారతమ్యం లేదు. ఇది వారికే సౌకర్యం అనుకుంటున్నాను.

* శ్రీ పి. సుందరయ్య : Option 50వేలు turnover లోపల ఉన్నవారికి కూడా ఇస్తే నష్టం ఏమిటి ? అతనికి ఏది అనుకూలమో ఆ పద్ధతిని అనుసరిస్తాడు. ఏది లాభమో, ఏది నష్టమో అతడే నిర్ణయించుకుంటాడు. ఇచ్చే option ఇద్దరికీ ఎందుకు ఇవ్వకూడదు ?

* డాక్టర్ బి. గోపాలరెడ్డి : ఆయన 15 వేలు లేకుంటే 12 వేలు టరన్ ఓవర్ గల చిన్న వర్తకుడు అనుకోండి. ప్రతి నెల గుమాస్తాను పెట్టుకొనలేకపోతేనో, నాకు యింత టరన్ఓవర్ అయినది, కాబట్టి యింత tax పంపిస్తున్నాను, ఈ నెలలో ఇంత, ఈ నెలలో ఇంత అని ప్రతినెల లెక్కలు మార్చుకునే బదులు, చిన్న వర్తకుడు కాబట్టి క్రిందటి సంవత్సరం ఎంత కట్టాడో దానిలో 12వంతు ప్రతినెల కడుతూవుండి, ఫిబ్రవరి మార్చి నెలలలో లెక్కలు చూచి అతనికి రావలసింది అతను, మాకు రావలసింది మేము తీసికొంటే బాగుంటుంది. కాని వారు చెప్పినదానివల్ల అతనికి వచ్చేసౌకర్యం ఏమిటి ? వారు ఎందుకు ఒప్పుకోరు ? అతనికి ఎందుకు ఆప్షన్ ఇవ్వకూడదు ? కేవలం ప్రిన్సిపల్ మీద తప్ప అతనికి వచ్చే ఇబ్బంది ఏమిలేదు. Last year basis మీద అదంతా జరుగుతూవుంటుంది. చాలా సందర్భాలలో అది తక్కువగా వుంటుంది. ధరలు ఎక్కువగా వున్నప్పుడు పోయిన సంవత్సరంకన్నా ఈ సంవత్సరం ఎక్కువ వ్యాపారము చేసి వుండవచ్చు.

శ్రీ పి. సుందరయ్య : అయిదు నిమిషాల ముందు ఒక ఎష్యూరెన్సుఇచ్చి ఇప్పుడు దానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఎట్లా ? Rule 8 మీద, సీతయ్యగుప్త గారు చెప్పిన దానిమీద "consider చేస్తాము, వారికి ఆప్షన్ ఇస్తాము," అని చెప్పారు. ఇప్పుడు అది నష్టం, అందుచేత ఇవ్వము, అంటున్నారు. ఆప్షన్ వారికిస్తే వచ్చే నష్టం ఏమిటి ప్రభుత్వానికి ?

శ్రీ జె. బి. ముత్యాలరావు (గజ్వేలు - రిజర్వుడు) : సీతయ్య గుప్తగారు move చేసిన amendment పైన వారు బాగా మాట్లాడగలరని అనుకొంటున్నాను.

శ్రీ కె. సీతయ్యగుప్త : సభ్యులెక్కడ వున్నారో ? అదెప్పుడో 'విత్ డ్రా అయిపోయింది.

* డాక్టరు బి. గోపాలరెడ్డి : గవర్నమెంటుకు నష్టం ఏమిటి అంటున్నారు? ప్రతినెల 12 వేల రు. ల వ్యాపారం చేసే ఆయన 12 రిటరన్స్ చూచి ఫైనల్ ఎసెస్‌మెంటు చేయటంకన్నా ఒకసారి సంవత్సరం అయిన తరువాత ఎసెస్‌మెంటు చేస్తాడు. ఈంపరరీగా last year ఎసెస్‌మెంటుకడుతూవుంటాము. 12 టరన్ ఓవర్స్ చూచేబదులు ఒకే టరన్ ఓవర్ చూడటంలో ఎడ్మినిస్ట్రేటివ్

కన్వీనియన్స్ వుంది. అందువల్ల వారికి నష్టం లేకుండా వున్నారు. మాకు ఎడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్‌గా వుంది. దానికి మీరు ఆక్షేపణచేస్తే ఎట్లా ?

Mr. Speaker: The question is :

"Omit the following words in sub-rule (1) of Rule 17—"in the case of dealers whose total turnover exceeds Rs. 50,000 a year".

The motion was negatived.

Mr. Speaker: 19 వ రూలు క్రింద శ్రీ పి. సత్యనారాయణగారు ఒక సవరణ యిచ్చారు. ఆ wording యెక్కడా కనిపించదు. So, I rule the Amendment No. 25 to Rule 19 as out of order:

Rule 26.

**Sri P. Sundarayya*; I beg to move:

"Omit the following words in Rule 26—

'and whose turnover in such goods does not exceed Rs. 1200 a year and who deals in such goods exclusively.'

పొగాకుమీద పన్ను వేస్తున్నాం. పొగాకు వినియోగిస్తే ఎవరికి కన్సెషన్ ఇస్తున్నారు? సిగర్స్, చెరూట్స్, స్నఫ్ వీటిలో డీల్ చేసేవారికిమాత్రమే ఈ కన్సెషన్ అన్వయిస్తుందన్నారు. మానుఫ్యాక్చర్ చేసి, అమ్మేవారికే ఈ రిబేటు ఇవ్వటం. ఇంకా ఏ వ్యాపారము చేయకూడదు. కేవలం అదే చేయాలి. అది చేస్తున్నప్పటికీ "does not exceed Rs 1200 a year" అన్నారు. నెలకు రు.100 రోజుకు రు. 3 లు, సిగరెట్లుగాని, స్నఫ్ కాని మాన్యుఫ్యాక్చర్ చేసి, యింకా ఏ వ్యాపారము చేయకుండా, అమ్ముకొంటేనే ఇచ్చేది. బంగాళాదుంపలు, మామిడిపండ్లు అమ్ముకొనేవారికి ఇది వర్తించదు. రు. 3 మానుఫ్యాక్చరు చేసే వారికే ఈ కన్సెషన్ వస్తుంది అన్నమాట. నెలనెలకు రిటరన్ తీసుకొంటే ఎవరు చూస్తారని చెప్పారు. 3 రు. అమ్ముకొనేవారు రిబేటుకోసం లెక్కలు చూపించాలన్నమాట. రిబేటు ఇవ్వదలచుకొంటే అందరికి ఇవ్వండి. ఎక్సయిజు టాక్సు అయింది కాబట్టి చెరూట్స్, సిగర్స్, స్నఫ్ వాటిని exempt చేయటం న్యాయం అవుతుంది. రిబేటు ఇస్తామని ఒకప్రక్క చెప్పి ఆచరణలో రోజుకు రు. 3 లు అమ్మితే రిబేటు ఉంటుంది, 3-4-0 అమ్మితే రిబేటులేదు అనే పద్ధతి న్యాయంకాదు. రూలు అవకతవకగా వుంది. దీనిని అందరికి వర్తించేటట్లుగా చేసేదానికి నా సవరణ.

"Every dealer who manufactures cigars, cheroots and snuff and whose turnover in such goods does not exceed Rs. 1200 a year and who deals in such goods exclusively, shall be entitled to a

deduction under clause (1) of Rule 6, equal to the purchase value of the tobacco used for the manufacture of the cigars. cheroots, and snuff sold in the year, provided that such purchase value was included in the total turnover and tax paid thereon."

అనే పదాలను తొలగిస్తే, పొగాకు వ్యాపారం చేసేవారెవరయినా రిబేటు కోరటానికి హక్కు వుంటుంది. ఒక చేతితో కన్సెషన్ ఇచ్చి, రెండవ చేతితో తీసివేసే పద్ధతి కాకుండా దీనిని అంగీకరిస్తారని కోరుతున్నాను.

Mr. Speaker: Amendment moved.

*డాక్టరు బి. గోపాలరెడ్డి : ఇది ముఖ్యంగా తూర్పు గోదావరి, విశాఖ పట్టణం జిల్లాలకు సంబంధించినది. వాళ్లు పొగాకును చుట్టలుచుట్టి అమ్ముకుంటారు. వాళ్ళమీద salestax వేయబోతున్నారనే ఆక్షేపణ వచ్చింది. వాళ్ళు స్వంతంగాచుట్టి స్వంతంగా అమ్ముకొనేవారుకాని ఫ్యాక్టరీ పెట్టి అమ్ముకొనే వీలులేదు. చుట్టలు చుట్టి నెలకు 100 రు. అమ్ముకొన్నప్పుడు ఈమాదిరి కన్సెషన్ ఇచ్చినారు. అటువంటివారికి కన్సెషన్ అక్కరలేదని, వారు 10వేల టరన్ ఓవర్ క్రిందకు వస్తారని, చిన్నవర్తకులు, ఏ మామిడిపండ్లు అమ్ముకుంటేనో లేక యింకేదైనా అమ్మితేనో రారనే విషయంవుంది. స్వంతంగా చేసుకొని అమ్ముకునే వారికోసం నిర్మింపబడిన చట్టము.

శ్రీ పి. సుందరయ్య : బీడీలు, సిగరెట్లు అమ్ముకొనేవారు కొనేపొగాకు ఎంత ఖరీదు వుంటుందో ప్రభుత్వదృష్టిలో వుందా ? వెంటనే లెక్కలు చెప్పలేను. పొగాకు కొన్నప్పుడు ఎక్సైజుపన్ను కట్టవలసి వుంటుంది. పొగాకు కొన్నప్పుడు ఒక tax, మరల అమ్మేటప్పుడు ఇంకొక tax కట్టటం న్యాయమని మంత్రిగారు చెబుతుంటే నేను ఏమిచేయగలను ?

డాక్టరు బి. గోపాలరెడ్డి : 1200 రు. లోపల ఉన్నవారికి ఈ కన్సెషన్ వస్తుంది.

Mr. Speaker: The question is:

" Omit the following words in Rule 26 —

'and whose turnover in such goods does not exceed Rs. 1200 a year and who deals in such goods exclusively."

The motion was negatived.

Rule 28

**Sri P. Sundarayya*: Sir, I beg to move:

" At the end of sub-rule (1) of Rule 28, add the following:—

'But no producer of agricultural commodities even if he sells his produce after some process of semi-manufacturing i.e., after such

process of converting it from paddy to rice or from sugarcane to jaggery etc., shall be deemed to be a dealer."

ఇది ఈ registration కు సంబంధించినంతవరకు మాత్రము amend చేయవలసిన అవసర మున్నది. అది చేయాలని కోరుతున్నాను. ఎందువల్లనంటే అక్కడ General Sales Tax Act లో dealer కు యిచ్చిన definition చాలా wide గా ఉన్నది. అది ఏమిటంటే-

'Dealer' means any person who carries on the business of buying, selling, supplying or distributing goods, directly or otherwise, whether for cash, or for deferred payment, or for commission, remuneration or other valuable consideration...... and includes etc.' అని అందువల్ల dealer అనేది సామాన్యముగ చూస్తే "who carries on the business of buying, selling, supplying or distributing అనేవి ఉన్నవి అనుకోండి. అందువల్ల యిప్పుడు ఎవరయినా ఒక రైతు చెరుకు పండిస్తే, చెరుకుఫ్యాక్టరీ దగ్గరలో వుంటే, అది అక్కడ అమ్ముకుంటాడు. లేకపోతే దానిని బెల్లముగా తయారుచేసి అమ్ముకోవడము జరుగుతుంది. ఇప్పుడు చెరుకును బెల్లము క్రిందకు తయారుచేయడము అంటే అది ఒక manufacturing process క్రింద వెళ్ళుతుంది. అలాంటప్పుడు యీ సెక్షనునుబట్టి అతను producer క్రిందకు రాడు. ఎందువల్లనంటే, కొంత manufacturing process క్రింద జరుగుతుంది. అలాంటి వారినందరినీ dealers క్రింద పరిగణించడమనేది ఇంతవరకు మన ఆంధ్రలో అక్కడ కాదు అనుకోండి. కాని ఈ మధ్యనే నావద్దకు అనకాపల్లి ప్రాంతమునుంచి చాలమంది పిటిషనులు పంపారు. వాటినిగురించి నేను డిపార్టుమెంటుకు వ్రాశాను. ఇంతవరకు అలాంటి రైతులు rigister చేయించుకోవడము, వారివద్దనుంచి డబ్బు వసూలు చేయడం ఏమీలేదు. వారిలోకొంతమంది ఇదివరకు రైతులు అని పేరు చెప్పుకునేవారు "మేము ఇప్పుడు కమిషను ఏజంట్లము, మేము రైతుల సరకు వారి తరఫున అమ్ముతున్నాము," అని తప్పించుకొంటూ ఉన్నారు. అలాంటి వారు, వారు రైతులుగా ఉండి యీ విధముగ business చేస్తున్నను, వారు తప్పకుండా పన్ను కట్టాలి అని Sales Tax Enquiry Commission వారు యీ General Sales Tax ను గురించి చర్చ జరిగినప్పుడు వారియొక్క అభిప్రాయమిచ్చారు. "నీవు రైతుఅయినా, నీవు అమ్ముకుంటున్నావు గనుక, నీవు రిజిష్టరు చేయించుకోవాలి, నీవు కాకపోతే, నీవు ఆ రైతువద్దనుంచి అయినా సరే వసూలుచేసి కట్టాలి అనేది యీ యాక్టు పుట్టినప్పటినుంచి ఏ సందర్భములోకూడ, ఎవరి ఉద్దేశముకూడ కాదు. నాకు అనకాపల్లినుంచి చాలా పిటీషనులు, చాలా బాధ్యతగలవారి వద్దనుంచి యీ విషయమును గురించి represent చేస్తూ వచ్చినవి. అవి ప్రభుత్వము enquire చేస్తామని చెప్పినప్పటి

కినీ; యింతవరకు దానినిగురించి డిపార్టుమెంటువారు ఏమి చేశారోకూడ తెలియలేదు.

*డాక్టరు బి. గోపాలరెడ్డి : అలాంటివారి నందరిని Sec. 12 క్రింద exempt చేశాము. వారు రిజిస్టరు చేసుకోనక్కరలేదు అని చెప్పాము. ఆ విషయమునుగురించి ప్రభుత్వానికి కొన్ని telegrams గూడ వచ్చినవి. ఇక్కడ బీసెట్టి అప్పారావుగారు, వగైరాలు అందరుకూడ చెప్పారు. అలాంటి కేసులు అన్ని Sec. 12 క్రింద వారు రిజిష్టరు చేసుకోనక్కరలేదని exempt చేశాము.

శ్రీ పి. సుందరయ్య : అవునండి. అది Sec. 12 క్రింద ఉన్నదనుకోండి. అది నిజమే. కాని యీ రూలును యీ విధముగ పెట్టడానికి అనకాపల్లిలో అక్కడవున్న స్థానికాధికారులు ఆవిధముగ రిజష్టరు చేయించుకోవాలని చెప్పి వారివద్దనుంచి డబ్బు వసూలుచేయటముకూడ మొదలుపెట్టారు. అది ఎవరో ఒక్కరికేసులో వచ్చిందిగనుక ప్రభుత్వము ఆ ఒక్కకేసులో specificగా ఆర్డరు పంపించారు. అందుకు సంతోషమే. కాని నేను కోరేది ఏమిటంటే యీ విధమైన misinterpretation ఈ యాక్టులోనుంచిగాని, యీ రూల్సులోనుంచిగాని తీయటానికి అవకాశములేకుండ ఉండటానికి ఇతడు "Dealer" అని చెప్పిన తరువాత "But no producer of Agricultural Commodities even if he sells it after some process of semi-manufacturing shall be deemed to be a dealer for registration purpose" అని specific rule చేస్తే, యీ విధముగ confuse కావటానికిగాని, దానివల్ల రైతులను యిబ్బందిపరచడానికిగాని అవకాశము లేకుండ పోతుందిగనుక యీ విషయమును మంత్రిగారిని ఆలోచించమని అంటున్నాను. అందువల్ల Sec. 12 క్రింద ప్రతికేసుకుకూడ ప్రభుత్వము exemption యివ్వవలసి వుంటుంది. Sec. 12 క్రింద యిచ్చిన explanation లో దానియొక్క spirit ఐనా specific గా రైతుకే ఈ exemption యివ్వబడును అనే అర్థము అయినా రాలేదు. ఇప్పుడు దీనిక్రింద చేశామని మంత్రిగారు చెబుతున్నారు.

Sec. 12 (2) (a) (1) క్రింద రైతులందరు 2nd, 3rd, and 4th Schedule లో ఉదహరించిన goods విషయములో Single point Purchase tax క్రిందకుగాని Single point Sales tax క్రిందకుగాని, యీ goods అన్నీ వస్తాయిగనుక అవి deal చేసే ప్రతివాడుకూడ 'irrespective of the quantum' రిజిష్టర్ చేసుకోవాలని specificగా ఉన్నది. ఆ విధముగ specify చేసి చెప్పేటప్పుడు 2, 3, 4 షెడ్యూల్సులో ఉదహరించిన goods ను Single Point Sales tax మీదగాని, Single point Purchase tax మీదగాని, deal చేసే రైతులందరు యీ రూలుక్రిందకు రారు. వీరు exempt చేయబడుతారు"

అని ఆ రూలులో specific గా provide చేయాలని కోరుతున్నాను. ఒకవేళ ఆ విధముగ చేయటానికి ప్రభుత్వానికి ఏదయినా ఆటంకముగాని, యిబ్బంది గాని వుండినందున దానినిగురించి ఆర్డరు పంపాలి. ఇక్కడ రూలు యీ విధముగ పెట్టుకుంటే, ఒకటితరువాత యింకొకటి, ఒకరు తరువాత యింకొకరు, ఈ మాదిరిగా కేసులు వస్తూనే వుంటాయి. దానికి ప్రతిదానికి ఒక ఆర్డరు పంపించవలసి ఉండేబదులు, యీ గొడవ అంతా ఏమిలేకుండ, వీటి అన్నింటికి specific గా యీ రూలులో provide చేస్తే మంచిది. దీనిని మంత్రిగారు ఆలోచించవలెనని కోరుతున్నాను.

Mr. Speaker: Amendment moved.

పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): ప్రభుత్వములో exemption ఏ సెక్షను క్రింద లేకపోతే ఏ క్లాజు క్రింద యిచ్చారో తెలియలేదు. రూలులో provide చేస్తే తప్ప, యీ exemption అనేది దేనిక్రింద చేయటానికి వీలు అవుతుందో తెలియడములేదు.

*డాక్టరు బి. గోపాలరెడ్డి : ఇప్పుడు సుందరయ్యగారు, చాలావిషయాలు చెబుతున్నారు. సీతయ్య గుప్తగారు, యింకా యితరులు చెప్పారు. సరే దీని కంతటికినీ నాకు ఒక suggestion తోస్తున్నది. అది చేస్తే మంచిదేమోనని అనుకుంటాను. ఇప్పుడు ఎవరెవరైతే amendments యిచ్చారో. ఎవరెవరైతే ఆక్షేపణలు, సూచనలు తెలుపుతున్నారో వారందరితో ఒక select కమిటీ వేసి, అక్కడ యీ విషయాలన్నీ క్షుణ్ణముగా చర్చించుకుని, ఏదైనా ఒక నిర్ణయానికివస్తే బాగా ఉంటుందేమో, ఆలోచించండి. అది మంచి పద్ధతేమోనని అనుకుంటున్నాను.

ఇప్పుడు యీ సభలో యింతమందిని కూర్చోపెట్టి, యిక్కడనే యీ విషయాలన్నీ ఆలోచించుకుంటూ చర్చించుకునే బదులు, ఇందులో చాలా మట్టుకు technical, legal and departmental గా ఉండే విషయాలు చాలా ఉండవచ్చు- అవి అన్నీ అక్కడ సెలెక్టు కమిటీలో సావకాశముగ కూర్చుని చర్చించుకోవచ్చు. ఇప్పుడు amendments యిచ్చినవారు, యింకను యిందులో ఆసక్తి ఉన్నవారు అందరినీ కలిపి ఒక కమిటీగా ఏర్పాటు చేసుకుందాము. వీలుగా ఉంటే యీ దినమో, రేపో కూర్చుని దీనినిగురించి finalise చేయవచ్చును. మా డిపార్టుమెంటులో ఆఫీసర్లు, Law Department వారు, అందరు వస్తారు. ఇప్పుడు నిజానికి సుందరయ్యగారు చెప్పినది నాకు బాగా బోధపడలేదు. కాబట్టి యీ విషయాలన్నీ అక్కడ కమిటీలో చర్చించి, దీనిని యింకా improve చేయటానికి ఏవైనా మార్గాలు ఉంటే గూడా బాగా ఆలోచించి చేసుకోవచ్చునని అనుకుంటాను.

* శ్రీ పి. సుందరయ్య : దానికి మాకేమీ అభ్యంతరము లేదు. అట్లా చేస్తే మాకు కూడ సంతోషమే. అయినను యిక్కడ business of the House పెట్టుకుని, దీని మధ్య యీ విషయాలన్నీ discuss చేయడమంటే కూడ వీలు గాని పరిస్థిగా ఉంటుంది.

డాక్టరు బి. గోపాలరెడ్డి : ఆ విధముగ చేస్తే యికమీదట ఏ విధమైన ఆక్షేపణలు, amendments రావేమోనని అనుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య : మంత్రిగారికి నేను ముఖ్యంగా మనవి చేసేది యేమిటంటే, రూల్సు అనేవి ఇక్కడ Table మీద పెట్టిన తరువాత ఏదైన విషయమును గురించి చర్చించవలసి వస్తుందని చెప్పాము. రూల్సుకు నేను యిప్పటికి 15 రోజులక్రింద సవరణలు యిచ్చాను. ఎట్లాగైనా మంత్రిగారు ఉన్నప్పుడు వారికెన్నో పనులు ఉంటూ ఉంటాయి. ఇక్కడ మాకైనా శాసన సభలో పనులు ఉంటూ ఉంటాయి. కనుక యివి అన్నీ యిక్కడ సభలో చర్చించే బదులు మంత్రిగారు suggest చేసినట్లు Select Committee ని ఏర్పాటు చేస్తేనే మంచిదని నేను అంటున్నాను. మేము కమిటీ కొరకు యిది వరకే ప్రయత్నము చేశాము. అందుకే దీనిని యీ 31 వ తేదీకి వాయిదా వేయడమైంది. కాబట్టి యీ విషయములన్నీ చర్చించాలంటే, యిది ఒక్క పూట, ఒక్క రోజులో తేలే విషయము కాదు. దీనిని తొందరలో పూర్తి చేయాలనే ప్రయత్నించాము. కాని వీలు లేకపోయింది. కాబట్టి యిప్పటికైనా కమిటీ ద్వారా దీనిని చర్చించటానికి మాకేమి అభ్యంతరము లేదు.

డాక్టరు బి. గోపాలరెడ్డి : అయితే యీ కమిటీలో మెంబర్లుగా, యిది వరకు Sales Tax Act ను గురించి వేసిన కమిటీలోని వారినే వేస్తే సరిపోతుం దేమో, వారినే వేస్తే మంచిదేమోగదా. వారినే పరిశీలించమని, చెప్పవచ్చును గదా ? దానికి ఏమైనా ఆక్షేపణ వున్నదా ?

శ్రీ కె. యల్. నరసింహారావు : మంత్రిగారు ఏదైతే suggest చేశారో, ఆ కమిటీయొక్క రిపోర్టు యిక్కడ Table మీదకు వస్తుందా ?

డాక్టరు బి. గోపాలరెడ్డి : ఆ కమిటీకే సర్వాధికారము యిద్దాము. అది సరేనా ?

శ్రీ పి. సుందరయ్య : ఆ కమిటికి సర్వాధికారము యిద్దామని మంత్రి గారు అంటున్నారు కాని, ఆ విధముగ చేయడము మన Constitution కు, రూల్సుకు వ్యతిరేకము అవుతుందేమో, ఆలోచించండి. ఆ విషయము నాకు బాగా తెలియదు.

డాక్టరు బి. గోపాలరెడ్డి : ఈ House ఒప్పుకుంటే, అంతా సరిపోతుంది. The House is delegating its powers to that Committee. అందువల్ల అంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య : ఈ విషయములను గురించి యిక్కడ చర్చించి మేము గెలిచినా ఓడిపోయినా, అక్కడ కమిటీలో చర్చించి గెలిచినా, ఓడిపోయినా అంతా ఒకటే, కాని సెలెక్టు కమిటీలో చర్చించటానికి తగిన అవకాశము ఉంటుంది. మంత్రిగారిని convince చేయటానికి వీలువుంటుంది. ఒకవేళ మేము convince చేయలేకపోతే, అప్పుడు అది ప్యాసు అవుతుంది. అంతేగాని యిక్కడ ఓడిపోయేది అక్కడే ఓడిపోయినట్లు అవుతుంది. అందువల్ల ప్రభుత్వము ఒప్పుకుంటే యీ రూల్సును అక్కడ సెలెక్టు కమిటీలో మార్చటానికి వీలువుంటుంది. అయితే అది యిక్కడికి వచ్చినతరువాత, రూల్సు ఏవయినా amend చేసేటట్లయితే అవి మరల యిక్కడ Table మీద పెట్టవలసిఉండే అవసరము రావచ్చు. అప్పుడు అవి ప్యాసు చేసినట్లు అవుతుంది. అందువల్ల యీ రూల్సు అన్నీ accept చేసినట్లుగా చేసి, యింకా further examinination కొరకు Select Committee కు పంపించేటట్లుగా ఏర్పడుతుందని అనుకుంటాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్) : ఇప్పుడు యీరూల్సు అన్నీయిక్కడ ప్యాస్‌చేసి, ఇంకాయిందులోఏవైనా defects ఉంటే, అవిమార్చుకోటానికి Select Committee కి పంపించి, అక్కడ మార్పు చేసుకోవచ్చునని, ఆ విధముగ చేస్తే బాగా వుంటుందని నా అభిప్రాయము.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : అధ్యక్షా, ఇవి ఇప్పుడు ఆమోదించండి. Select Committee వాళ్ళు మళ్ళీ కూర్చుంటారు. ఏదన్నా అవసరమైతే Government వారు దీనిని గురించి ఆలోచిస్తారు. అవసరమైతే rules కూడా change చేస్తారు. "Officially this House has approved the Rules" అనే మాదిరిగా మీరు పెట్టుకొంటే పెట్టుకోవచ్చు. అందరికి అవకాశం ఇవ్వడానికి నేను ఈ సూచన చేస్తున్నాను. లేకుంటే మధ్యాహ్నం వరకు కూర్చున్నా ఇట్లాగే అయిపోతూ ఉంటుంది. వారుచెప్పే ఆక్షేపణలు అర్థం అవుతాయి. అర్థం కాకుండా ఉంటాయి. నేను 'I object to the amendment' అంటూ ఉంటాను. అది ఓడిపోతూ ఉంటె దానివల్ల ఎవరికీ లాభం లేదేమోనని నేను వారి సౌకర్యం కోసమే ఈ suggestion ఇస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఇప్పుడు మంత్రిగారు చెప్పినదానిని ఆమోదించడానికి ఒక చిక్కు ఉన్నది. Rules అన్నీ ఒక తడవ ఆమోదించిన

తరువాత మళ్ళీ Select Committee లాంటిది కూర్చుంటామంటే ఎక్కడా మనకు precedent గాని, rule గాని లేదు.

Dr. B. Gopala Reddi: It is an informal Committee of the Members of this House.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: మా సూచన కొంచెము వినండి. ఆ కమిటీ formal గానో, informal గానో కూర్చుంటుంది. Decisions తీసుకుంటుంది. అవి formal గా House లో accept చేయడానికి gentleman's agreement కు వస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యము. ఆ procedure అయితే మంచిదని Rules లో సూచిస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారావు: ఒకసారి sub-committee తన report పంపించిన తరువాత అది మరల ఉండడానికి వీలులేదు. Separate గా కావలసిఉంటే వేసుకోవచ్చు. మంత్రిగారు చెప్పినట్లు అదే కమిటీ అని పెట్టడానికి వీలులేదని Rules లో ఉన్నది.

మిస్టర్ స్పీకర్: మళ్ళీ ఆ కమిటీయే అనడానికి వీలులేదు. క్రొత్త కమిటీ వేసుకోవచ్చు.

"The Rules so made shall, as soon as possible, after they are published, be placed on the Table of the Assembly......

And shall be subject to such modifications whether by way of repeal or amendment as the Assembly may make during the Session in which they are so laid..."

ఈ Session లోనే ఇవి పెట్టారు కనుక ఈ Session లోనే "repeal or amend" కావలసి ఉంది.

Budget అయిపోయింది కనుక ఈ Session బహుశా prorogue అవుతుంది. క్రొత్త Session వస్తుంది కనుక చిక్కు ఉన్నట్లు కనబడుతుంది.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: అధ్యక్షులవారికి ఒక సూచన చేస్తున్నాను. ఇప్పుడు ఈ Rules ను యథాతథంగా గాని, లేక మంత్రిగారు కొన్ని సూచనలు అంగీకరించో pass చేస్తే తరువాత కావలసివస్తే un-official body meet అయిన తరువాత amendments కావాలంటే ప్రభుత్వం ఎప్పుడైనా తీసుకురావచ్చు. అందులో ఏమీ బాధలేదు. ఆవిధంగా చేస్తే సులువుగా ఉంటుందేమోనని నా అభిప్రాయం. ఇప్పుడు దీనికి తర్జనభర్జన చేసుకొని, మళ్ళీ ఇంకో కమిటీ వేసుకొని, ఆ కమిటీ వచ్చేవరకు ఇవన్నీ ఆపి పెట్టడంవల్లఏమైనా Rules ను enforce చేయాలంటే department కు ఇబ్బందిగా ఉంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: Department కు ఏమి ఇబ్బంది ఉంటుంది? ఈ Rules ఇదివరకే అమలు జరుపుతున్నారు. అట్లాగే ఇపుడూ చేస్తారు. Final గా మార్చినపుడు ఆమార్పులు అమలులోకి వస్తాయి.

That is the procedure we have been following till today.

మిస్టర్ స్పీకర్: అది బాగానే ఉన్నది. దానికి అభ్యంతరంలేదు. Question ఏమిటంటే.

"Whether by way of repeal or amendment as the Assembly may make during the Session in which they are laid on the Table of the Assembly" అని Assembly Rules లో ఉన్నది.

ఈ Session లో 'Table of the House' మీద పెట్టారు. దానిని గురించి చర్చ జరుగుతున్నది.

'It is the Assembly that has to repeal or amend during this Sesssion'

అనేటటువంటిది ఉన్నది కనుక ఏదిచేసినా ఇవ్వాళే చేయాలి.

Therefore, I think it is impracticable now to stop it.

ఏదన్నా అంగీకరించేది ఉంటే అంగీకరించండి. లేకపోతేలేదు. We shall go on.

*డాక్టర్ బి. గోపాలరెడ్డి: శ్రీ సుందరయ్యగారికి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారికి విశ్వాసం గనుక ఉంటే వారు దీనిని ఆమోదించవచ్చు. ఇంతవరకు ముందు amendments ఎవరెవరు పెట్టినారో అవన్నీ formal గా committee లో ఒకటి, రెండు దినాలు కూర్చుని చర్చించి అవసరమైతే amendments తీసుకొని వస్తాము. లేదంటారా మధ్యాహ్నం నుంచి కూర్చుని discuss చేయడానికి నాకేమీ అభ్యంతరంలేదు.

మిస్టర్ స్పీకర్: తరువాత మీరేమన్నా చేసుకోండి. ఇప్పుడు 2 గంటలు ఐనది. 4 గంటలవరకు సభ వాయిదా వేద్దాం. అది formal గా 'Steam road roller majority క్రింద pass అయిపోవడమో ఏదో ఒకటి తేల్చటమో తప్ప ఇంకొకటిలేదు. ఒకరు propose చేయడం, మాట్లాడడం, తరువాత గవర్నమెంటు ఒకటి చెప్పడం, ఓటు తీసుకోవడం అనే పద్ధతిమీద మధ్యాహ్నం ఇవన్నీ నేను పూర్తి చేయదలచుకున్నాను. మీరు కమిటీలు వేసుకోండి, ఒప్పుకోండి. అదంతా వేరేసంగతి.

I have nothing to do with that. What I said just now is the proper procedure of the House. Therefore, I adjourn the House for unch till 4 P. M.

I

The House then adjourned for lunch till Four of the Clock.

The House Reassembled after Lunch at Four of the Clock.
[*Mr. Speaker in the Chair*]

Mr. Speaker: Now, the following amendment of hon. Sri P. Sundarayya is before the House :

" At the end of sub-rule 1 of Rule 28, add the following :—

'But no producer of agricultural commodities even if he sells his produce after some process of semi-manufacturing (i.e) after such process of converting it from paddy to rice or from sugar cane to jaggery, etc., shall be deemed to be a dealer'.

I want to know whether the hon. Minister for Finance is going to accept it.

**Dr. B. Gopala Reddi*: We are examining the whole position, and I assure the hon. Leader of the Opposition that we will take a correct decision. At this stage, I am not able to accept the amendment of the hon. Leader of the Opposition, Sir.

Sri P. Sundarayya: Then, I would suggest that all the amendments be not moved and let us take up some other business. Let these Rules be examined, by Government either in consultation with the members who tabled amendments or by itself. Now what is the use of discussing these Rules here when they have to be still considered ?

Dr. B. Gopala Reddi: This point, of course, I said I am considering. I am also aggreeable to the other suggestion namely, that the amendments be not moved now. I assure that all the hon. Members will be invited, our Officers will be there and then we can certainly disscuss the whole thing thread-bare.

Mr. Speaker: When that is the point, the Assembly is being prorogued.........

Dr. B. Gopala Reddi: The Assembly will pass the Rules before prorogation. The amendments will not be moved and the Rules will be deemed to have been passed.

Mr. Speaker: Does the hon. Leader of the Opposition agree with this?

Sri P. Sundarayya: Agree with what, Sir ?

మిస్టర్ స్పీకర్ : ఈ session అయిపోయింది. ఈ వేళో prorogue అవుతుంది. Rules ఈ వేళ pass చేస్తాము. తరువాత మీరు, మంత్రిగారు కూర్చొని ఆలోచించుకుంటే అది వేరే విషయం.

Sri P. Sundarayya: What is the difficulty for the Government to adjourn this business and take up some other business?

మిస్టర్ స్పీకర్ : ఈ session అయిపోతున్నదికదా !

Dr. B. Gopala Reddi: The House may be prorogued because the Budget Session is over. With the prorogation, all the business lapses. Suppose the Rules are accepted they will have to be brough' again here. After all, any amendments to the Rules will have to be placed before the House and the hon. Members can again raise a discussion on those amendments.

Sri P. Sundarayya: Suppose, the Hon. Minister does not bring any amendments?

Dr. B. Gopala Reddi: There must be some confidence somewhere.

సాంఘిక సంక్షేమ, కార్మిక శాఖామంత్రి (శ్రీ డి. సంజీవయ్య): Assurances Committee ముందుకు తీసుకురావచ్చును.

మిస్టర్ స్పీకర్ : ఆ కమిటీ యింకా పుట్టలేదు. రూల్సు ప్రకారం ఈ session లోనే ఏదో ఒకటి తేలాలి. రూలు ఈ విధంగా చెబుతున్నది.

"......shall be subject to such modifications whether by way of repeal or amendment as the Assembly may make during the Session in which they are laid on the Table of the Assembly."

ఈ వేళతో prorogue అవుతున్నది. కొత్త session వస్తున్నది. కాబట్టి ఇప్పుడే ఏదో ఒకటి తేలవలసియున్నది. ఆ పైన మీరూ, వారూ ఏమిచేసుకున్నా అది వేరుసంగతి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఈవేళ pass కాకపోతే ఏమిఅవుతాయి?

మిస్టర్ స్పీకర్ : Session అయిపోతున్నది కాబట్టి ఈవేళే pass కావాలి. Amendments move చేస్తే అవి reject కావాలి, లేదా వాటిని move చేయకుండా అయినా ఉండాలి.

Sri P. Sundarayya: We accept that position, Sir. Instead of moving the amendments and getting them formally rejected, let the fate of the amendments be sealed by the ordinary Rules of Procedure. I think all the amendments will be deemed to be lapsed. The Rules will continue because they are in force. The amendments will go as per the Rules of Procedure. I prefer that course and propose that the House, if the hon. Minister for Finance agrees, proceed to the next business.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) : మళ్లా వీటిని ఇంకొక session లో తీసుకోడానికి వీలుండదు. ఇప్పుడు adopt చేయవలసినదే.

మిస్టర్ స్పీకర్ : ముందు Law point కానివ్వండి. తరువాత చూద్దాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Rules pass కాకపోయినప్పటికీ కూడ అమలుజరుగుతూనేఉంటాయి. Lapse అయ్యే సమస్యలేదు. కాబట్టి సుందరయ్య గారు suggest చేసినట్లుగా next item తీసికొని, తరువాత మనకు తీరుబడి ఉన్నప్పుడు, వీటిని జాగ్రతగా discuss చేసుకోడానికి వీలుంటుంది. కాబట్టి సుందరయ్యగారి సూచనను accept చేస్తే బాగుంటుందని గోపాలరెడ్డిగారినీ, ముఖ్యమంత్రిగారినీ తమద్వారా కోరుతున్నాను.

Sri N. Sanjeeva Reddi: Mr. Speaker, Sir. We want this business to be completed now. We can consider the offer made by the hon. Minister for Finance and accept the Rules now. As the hon. Finance Minister said, a meeting can be called and the Rules can be discussed inside a room and across the Table and that will certainly be more useful.

మిస్టర్ స్పీకర్ : ఎవరూ amendments move చేయకపోతే మురిగిపోతాయి.

Sri P. Sundarayya: In view of the statements made both by the hon. Finance Minister and the hon. Chief Minister, I do not propose to move any of the amendments which are standing in my name, Sir.

Mr. Speaker: That is all right.

Sri V. K. Naik: Sir, we also do not move our amendments which have been tabled.

Mr. Speaker: So, no amendments are moved. Therefore, the Rules are there.

We shall proceed to the next item of the business......

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : ఈ Rules పూర్వం ఉన్నట్లుగానే ఉంటాయా?

మిస్టర్ స్పీకర్ : Amendments ఏమీలేకపోతే అవి ఇదివరకు ఉన్నట్లుగానే ఉంటాయి. కాని Rule 4 లో ఒక సవరణ చేయడమైనది. ఆ ఒక్క సవరణ తప్ప మిగిలిన Rules అన్నీ అట్లాగే ఉంటాయి.

THE ANDHRA MUNICIPAL SUBORDINATE SERVICES RULES.

Rule 3

Sri K: Brahmananda Reddi: I beg to move:

"(i) for the words 'Selection Grade' occuring against categories 1, 2 and 4 the words 'Special Grade' shall be substituted.

(ii) for the words 'Accountants Grade I to be appointed to I Grade Municipalities' occuring against Category 5 the following shall be substituted, namely:

'Accountants of First Grade Municipalities'

(iii) for the words 'Accountants Grade II to be appointed to II Grade Municipalities' occuring against category 6 the following shall be substituted, namely :—

'Accountants of Second Grade Municipalities'."

Mr. Speaker: Amendments moved.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా. ఈ రూలుకు ఇచ్చిన సవరణలన్నింటిని ఒకే పర్యాయం చర్చకు పెట్టడంవల్ల ఇబ్బంది వస్తుంది. డాక్టరు ఎ. బి. నాగేశ్వర రావుగారు కొన్ని సవరణలనిచ్చారు. అవి చాలా ముఖ్యమయినటువంటివి. మంత్రిగారి సవరణలను ముందుగా ఆమోదించినట్లయితే ఇతర సవరణలకు ఆస్కారముండదు. వాటిని డిబారు చేయవలెనని మంత్రిగారు కాన్‌స్టిట్యూషనల్ పాయింటును రైజు చేయవచ్చును. అందువలన ముందు సభ్యులిచ్చిన సవరణలను చర్చించి తర్వాత మంత్రిగారి సవరణలను తీసుకున్నట్లయితే బాగుంటుందనుకుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఈ మూడవ రూలులో 6 కేటగరీస్ ఉన్నాయి. నేనిచ్చిన సవరణలు 1, 5, 6 కేటగరీలకు సంబంధించినవి. శ్రీ నాగేశ్వరరావు గారిచ్చిన సవరణలు 3, 4 కేటగరీలకు సంబంధించినవి. అందువల్ల నా ఎమెండుమెంటులను ముందు పాస్ చేసినంతమాత్రంచేత కన్‌ఫ్యూజన్ రాదు.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు ప్రతిపాదించిన సవరణలను ముందు తీసుకుందాము. ఇతర సవరణలను తర్వాత తీసుకున్నందువల్ల ప్రమాదమేమీలేదు. ఇప్పుడు మంత్రిగారు ప్రతిపాదించిన సవరణలగురించి గౌ॥ సభ్యులు మాట్లాడవచ్చు.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, నేను ఈ grades గురించి అంతలోతుగా చూడలేదు. సరే. వారు ఇది అవకాశంగా తీసుకొని కొన్ని verbal changes

చేయడం జరిగింది. కాని నాగేశ్వరరావుగారు ఇక్కడ లేకపోవడం మాత్రం కొంచెం విచారకరం. ఎందుకంటే, వారు ప్రత్యేకంగా ఈ విషయాన్ని గురించి నేను ఉన్నప్పుడే చర్చిస్తేబాగుంటుందన్నారు. వారు ఇదివరకు కొన్ని ముఖ్యమైన సవరణలు మంత్రిగారితో చెప్పారు. వాటిని గురించి చర్చించడం కూడా అవసరమని ఇదివరకే చెప్పారు. కాని దురదృష్టవశాత్తు వారు ఇప్పుడు ఇక్కడలేరు. వారు ఇక్కడ లేకపోయినా, వారి సవరణలు ప్రతిపాదించడానికి నాకేమి హక్కులేదనుకొండి. కాని మంత్రిగారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచుకొన్నాను. ఇదివరకు నాగేశ్వరరావుగారు స్థానికమంత్రిగా ఉన్నప్పుడు, ఈ grades గురించి చర్చలు జరిగి, ఇవి అయిదు grades గానే ఉండాలని, ఆరవ grade లేకుండా, ఆరవ grade లో ఉన్న Accountants of the Second grade Municipalities కూడాను అయిదవ category క్రిందనే వచ్చి వాళ్ళ scales of pay కూడా ఆరవ category క్రింద ఉన్న 90—100 grade కాకుండా 100—125 రూపాయల grade క్రిందనే ఉంచాలని, అదే రీతిగా మూడవ category లో Revenue Officers of the First grade Municipalities మాత్రమే కాకుండా, Accountants of the First grade Municipalities ను కూడా మూడవ category లో చేర్చాలని అనుకొన్నారు. Sixth grade ను తీసివేసి మిగిలినవన్నీ ఆరకంగా ఉంచాలని అసలు ఉద్దేశ్యం. అది న్యాయమని, Rules చేసినప్పుడు అనుకొన్నారు. ఇక్కడ Act లో సవరణ లేకపోయినా, Rules అన్నీ గవర్నమెంటు చేసేది కాబట్టి ఇదివరకు ఒక పర్యాయము అనుకొన్నట్లుగానే అయిదు grades గానే పెట్టి, ఇప్పుడు నాగేశ్వరరావుగారు సూచించిన సవరణలకు అనుగుణ్యంగా మళ్ళీ మీరు orders revise చేయడం మంచిదని ఆ రకంగా ఆలోచించవలసిందని కోరుతున్నాము. ఈవిషయంలో ఇంతకన్నా చెప్పగలిగింది ఇంకొకటి ఏమీలేదు. దీనిని మంత్రిగారు జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఈ Scales of pay of special grade, Managers, Accountants, Revenue officers, ఇవి గౌరవసభ్యులు నాగేశ్వరరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు చేశారు. ఇవి 22 October 1956 తేదీన చేయబడినవి. అంతేకాకుండా నాగేశ్వరరావుగారు ఈ ఉదయమే దీనివిషయమై కొంతవరకు నాతో చర్చించినారు. నేను ఈ విషయములో అప్పుడే తయారుగా ఉన్నందు వలన, వారికి నేను సమాధానంకూడా చెప్పడం జరిగింది. బహుశా, వారు ఆ సమాధానముతో తృప్తిపడే ఇప్పుడు రాలేదేమో అనుకొంటాను. ఇక్కడ ఒక పద్ధతి అవలంబించబడింది. ఇప్పుడు వారు Accountants of Selection Grade

Municipalities ను category 3 లో పెట్టమని అన్నారు. Category 3 లో Managers of Second Grade Municipalities, Revenue Officers of the First Grade Municipalities, ఉన్నారు. జీతము 150-5-175 రూపాయలు. Revenue Officers job is an executive job. అది Accountant నుంచి promotion earn చేసుకొని తెచ్చుకోవలసినటువంటి job. అది executive job కూడాను. అందువలన దానికి కొంత వ్యత్యాసం ఉండాలని ఆవిధంగా చేశారు. ఈ scales of pay లోను, ఈ categories లోను ఒక rationalisation ఉన్నది. ఒకదానినుంచి ఇంకొకదానికి promotion అయ్యేటప్పుడు ఆ grade వచ్చేటట్లు ఉంటుంది. ఇప్పుడు ఈ rules యొక్క ముఖ్యమైనటువంటి ఉద్దేశమేమిటంటే category 6 i. e. Accountants for Grade II Municipalities నుంచి ఇప్పుడు recruitment జరుగుతుంది. That the Committee will do. అక్కడినుంచి promotions వగైరా అవన్నీ departmental గా rules బట్టి వస్తున్నవి. ఇది సక్రమంగా ఒక system ప్రకారం చేసినటువంటిదని మనవి చేస్తున్నాను

Mr. Speaker: The question is :

"(i) For the words 'Selection Grade' occurring against categories 1, 2 and 4, the words 'Special Grade' shall be substituted."

(ii) For the words 'Accountants Grade I to be appointed to I Grade Municipalities' occurring against category 5, the following shall be substituted: viz: "Accountants of First Grade Municipalities."

(iii) "For thc words 'Accountants Grade II to be appointed to II Grade Muncipalities' occurring againt category 6 the following shall be substituted, namely :—

"Accountants of Second Grade Municipalities."

The motion was adopted.

శ్రీ పి. సుందరయ్య: Rule 2 చివర తీసుకొందాము. అదంతా definitions కాబట్టి ఇతరవాటిలో changes ఏమైనా వస్తే, వాటినిబట్టి దీంట్లో కూడా changes చేయవలసి యుంటుంది. అందుచేత రూలు 2 ను చివర తీసు కొందామని చెప్తున్నాను.

Mr. Speaker: All right.

Rule 4

**Sri K. Brahmananda Reddi*: Sir I beg to move:

"For the second sentence begining with the word 'But' and ending with the word 'Category', substitute the following sentence, namely :

'But all first appointments to the service shall be made by the appointing authority from a list of approved candidates drawn only from persons already in Municipal Service to the lowest category."

ఇదివరకు కొంచెము ముఖావకంగా ఉండినటువంటిది ఇప్పుడు explicit చేశాము. ఇదివరకు Accountants of Grade II Municipalities కు recruit చేసేటప్పుడు ఇతర outsiders ను తీసుకోడానికి అవకాశమున్నదా లేదా అని కొంత doubt కు ఆస్కారము ఉండినది. ఇపుడు, Accountants ను select చేసేటప్పుడు ఇదివరకు మునిసిపల్ సర్వీసులో ఉన్నటువంటి Lower Division Clerks గానివ్వండి, Upper Division Clerks గానివ్వండి వీరినుంచి recruitment జరగాలి తప్ప outsiders కి అవకాశం లేదనే విధంగా ఈ కమిటీ నిర్ణయించింది. This was made explicit. That is all.

Mr. Speaker : Amendment moved.

**Sri P. Sundarayya* : Sir, I beg to move :

"In line 2 of Rule 4, for the words "Inspector General of Local Administration" substitute words "the committee mentioned below."

నా యొక్క సవరణల ఉద్దేశం చెప్పుచున్నాను. "The appointing authority in respect of all posts in the service shall be the Inspector General of Local Administration" అనేది అక్కడ ఉన్నది. Inspector General of Local Administration ఒక్కటే కాకుండా, the appointing authority in respect of all posts shall be the committee mentioned below అని ఉంటే బాగుంటుంది. Such a list shall be prepared by the committee consisting of Inspector General of Local Administration, Examiner of Local Fund Accounts, the President of the Chamber of Muncipal Chairmen or, in the absence of the President, the Secretary of the Chamber, or, in the absence of both the President and Secretary, a Municipal Chairman appointed by the Chamber for that purpose. ఈ విధంగా ఉన్నది. ఈ కమిటీకి lowest category కి, lowest grades కు కావలసిన panel list తయారుచేయడానికి, మార్చడానికి, అధికారము ఇచ్చారు. దానితరువాత promotions మొదలైన వాటికన్నిటికి కూడా Inspector General of Local Administration కే సర్వాధికారాలు ఇవ్వడం జరుగుతూ ఉన్నది. దానికేదో detailed Rules అవన్నీ ఉన్నాయనుకోండి. అయినప్పటికీ, Inspector General of Local Administration అని ఒక వ్యక్తికే ఆ అధికారం ఇవ్వడం జరుగుతూ ఉంది. Local Administration అనేది చాలా ముఖ్యమైనటువంటిది. అనేకమైన సమస్యలు దానిక్రింద వస్తూఉంటాయి.

అందులో అనేక ఉద్యోగాలు ఉంటాయి. అనేక promotions ఉంటాయి. వీటన్నింటికి ఒక వ్యక్తికే సర్వాధికారాన్ని ఇవ్వడం అనేది సరియైనదికాదు. అందుచేత lowest category కి candidates list తయారుచేసేదానికి ఏ ముగ్గురిచేత ఒక కమిటీని చేసినారో, ఆ ముగ్గురే appointing committee గా కూడ ఉండడం మెరుగుగా ఉంటుందని నా సవరణ. ఒక వ్యక్తి చేతుల్లోనే ఈ promotions అన్నీకూడా పెట్టేదానికన్నా Government సూచించినటువంటి ఆ ముగ్గురే appointing authority గా కూడా ఉంటే సక్రమంగా ఉంటుంది. కేవలం ఒక వ్యక్తియొక్క ఇష్టాఇష్టాలకు గాని లేకుంటే, అతని ఒక్కని విచక్షణకే అంతా వదలకుండా ముగ్గురిని వేయమనే నా సూచన.

నా సవరణ ప్రభుత్వమునకు యిష్టములేకపోతే, వెంకటేశ్వర్లుగారి సవరణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు యివ్వమని ఉన్నది- అది అంగీకరించినా నాకు అభ్యంతరం లేదు. Inspector General of Local Administration కు మాత్రమే యీ అధికారాలు యివ్వడం సరైనదికాదు. అందువల్ల ఈ రెండింటిలో ఏదో ఒకటి అంగీకరించమని కోరుతున్నాను.

Mr. Speaker: Amendment moved.

Sri Pillalamarri Venkateswarlu: Sir I beg to move:

"In line 2 of Rule 4, for the words 'Inspector General of Local Administration', substitute the words 'Public Service Commission' and delete the remaining provisions of the rule."

Mr. Speaker: Amendment moved.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ; అధ్యక్షా, సుందరయ్యగారు misapprehesion లో ఉన్నారు. "appointing authority in respect of all posts in the services shall be the Inspector General of Local Administration" అన్నది సుందరయ్యగారు, వెంకటేశ్వర్లుగారు యిచ్చిన amendments కు అన్వయిస్తుంది. నేను ప్రప్రథమంగా మనవి చేసినట్లు ఈ కమిటీయొక్క కార్యక్రమం ఏమంటే lowest category లో యున్న Accountants of Grade II Municipalities కు నియమిస్తారు. నియమించిన తరువాత Accountants నుంచి Revenue Officers గా పోవడం, Revenue Officers నుంచి Managers, Managers నుంచి Commissioners గా పోవటం, యిది అంతా డిపార్టుమెంటల్ గా జరిగేవిషయం. ఈ సందర్భంలో యింకొక విషయం జ్ఞాపకం వుంచుకోవాలి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు, రిక్రూట్ మెంట్ జరుగునప్పుడు, అప్రూవ్డ్ కాండిడేట్సు లిస్టు ఒకటి యిస్తారు. పరోజుకు ఆరోజు ప్రమోషన్ అయితే, మళ్ళీ ఆ ప్రమోషన్‌గురించి పబ్లిక్ సర్వీస్ కమిషన్

యొక్క అభిప్రాయం 'అడగటం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ రూల్సులోనే లేదు. First appointment చేసినప్పుడే, పబ్లిక్ సర్వీస్ కమిషన్ లిస్టు యిస్తారు. First appointment అయినతరువాత ప్రమోషన్స్‌కు యితర సర్వీసెస్‌లో పద్ధతే, దీనిలో అవలంబిస్తారు. దీనికి కేవలం ప్రత్యేకంగా Inspector General of Local Administration ను తీసుకువచ్చి, ఆయనకు అధికారాలను వప్పచెప్పుటలేదు. ఇదే నార్మల్‌గా జరుగుతున్న పద్ధతి. దీనిలో వ్యత్యాసము లేదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker: The list of candidates shall be prepared by the committee and the Inspector-General will select from them.

Sri K. Brahmananda Reddi: No, Sir, There are six categories. For the sixth category, the committee is all powerful. They directly recruit candidates. అక్కడనుంచి ప్రమోషన్సు జరిగేటప్పుడు, ఆ డిపార్టుమెంటుకు Inspector General ఉన్నతాధికారి కాబట్టి, ఆయన చేస్తారు.

Sri P. Sundarayya: According to the existing rules, all the first appointments to the service shall be made by the appointing authority, i.e. the Inspector General of Local Administration from a list of approved candidates. After all, what the Committee can do is only to submit a list of candidates, and from that list it is for the Inspector General of Local Administration to select one or two, or not to select anybody.

Sri K. Brahmananda Reddi: It is not correct, Sir. Who is the appointing authority? And who is the man that gives the orders? The man that gives the order is the Inspector General of Local Administration. You will kindly note, Sir, that Rule 4 says: that all the first appointments to the service shall be made by the appointing authority from a list of approved candidates to the lowest category. Such a list shall be prepared by a Committee consisting of ...."

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: మంత్రిగారు చెప్పిన దానిలో defect ఉన్నది. ఇది Public Service Commission కు పోల్చారు. ఆ కమిషన్‌లో Departmental Head ఎవరూ వుండరు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఉంటారు.

Sri N. Sanjeeva Reddi: Every Department will send one.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: Interviews జరిగేటప్పుడు, ఏ డిపార్టుమెంటుకు సంబంధించి జరిగితే ఆ డిపార్టుమెంటల్ హెడ్ ఉంటారు. మ్యునిసిపాలిటీలకు సంబంధించి అయితే Inspector General ఉంటాడు. District Munsiffs కయితే,

High Court Judge ఉంటారు. Co-operative Department అయితే Registrar of Co-operative Societies ఉంటాడు. ఆ మాదిరిగా జరుగుతూ ఉంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అక్కడ appointing authority ఎవరు?

Mr. Speaker: From the list given by the P. S. C., the Government will make the appointment. గవర్నమెంటు ఈ అధికారము Inspector General of Local Administration కు యిచ్చారు. ఆయన చేస్తారు.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా! ఆ లిస్టులో ఉండే పేర్లలో priority ఉన్నదా? ఆ priority ప్రకారం appoint చేయాలని obligation ఉన్నదా?

Mr. Speaker: We are discussing the rules. Don't ask any new question. మీరు క్రొత్త ప్రశ్న అడగటానికి వీలులేదు. List తయారుచేస్తారని వారు చెప్పారు, priority మాటలేదు. నియామకం చేసేవారు Inspector General. దానిమీద మాట్లాడండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా! ఆ కమిటీ list తయారు చేస్తుంది. దానిలో priority ప్రకారం అమలుజరపాలంటే ఉన్న position వేరు కాని, వారు panel తయారుచేస్తే ఎవరినైనా తీసుకోవచ్చును. ఈ రెండింటిలో తేడా ఉన్నది. సుందరయ్యగారు యిచ్చిన సవరణ అంగీకరిస్తే clarification clear గా ఉంటుంది.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఈ కమిటీని నియమించిన ఉద్దేశం ఏమంటే, superior post కు direct గా నియమించే దానికంటే ఒక కమిటీని అప్పాయింట్ చేసి, దానిద్వారా ఆ పని నిర్వహిస్తే మంచిదని అనుకొన్నాము. అసలు ఈ కమిటీని అప్పాయింట్ చేయమని గవర్నమెంటు పైన నిర్బంధం లేదు. కమిటీ యిచ్చే list of approved candidates ప్రకారం వరుస క్రమంగా ఒకటి, రెండు, మూడు నెంబర్ల ప్రకారం పోవటమేగాని కేవలం క్రింద ఉన్నవారిని పైన పెట్టుటకు అవకాశంలేదు.

There is no panel. It is a list prepared. According to the list, (1), (2), (3),—will come.

Panel of names అయితే అది వేరు. అందులో ఏపేరైనా choose చేసుకొనవచ్చును. The appointing authority is the Chairman of the Committee. If he does not agree to a particular individual, he can object in the Committee itself.

The appointing authority happens to be the Chairman of this Committee. Therefore no conflict will arise.

ఈలిస్టులో ఉన్న నెంబర్ల వరుస క్రమం ప్రకారం appoint చేసుకో వాలని ప్రభుత్వ ఉద్దేశ్యంగాని, క్రిందివారిని పైన పెట్టే ఉద్దేశంలేదు.

Mr. Speaker : The question is :

"In line 2 of Rule 4 for the words 'Inspector General of Local Administration', substitute the words 'the committee mentioned below'.

The motion was negatived.

Mr. Speaker : The question is :

"In line 2 of Rule 4, for the words 'Inspector General of Local Adminsitration', substitute the words 'Public Service Commission' and delete the remaining provisions of the rules."

The motion was negatived.

Mr. Speaker : The question is :

"For the second sentence beginning with the word 'But' and ending with the word 'Category' substitute the following sentence; namely :-

'But all first appointments to the service shall be made by the appointing authority from a list of approved candidates drawn only from persons already in Municipal Service to the lowest category."

The motion was adopted.

Rule 5.

* *Sri K. Brahmananda Reddi :* Sir, I beg to move :

"In sub-rules (2) and (4) –

'after the words 'as soon as possible' add the words 'within a period of six months'."

అసలు రూలులో 'as soon as possible' అని ఉన్నదండి. సుందరయ్యగారు substitute the words 'within three months' అని ఒక అమెండ్ మెంట్ ఇచ్చారు. నేను మొట్టమొదట మనవిచేసేదేమిటంటే, యీ అమెండ్ మెంట్ ను ఒప్పుకోవలసిన అవసరం లేదు. నిజానికి నేను అమెండిమెంటు పెట్టవలసిన అవసరము లేదు. కాని "as soon as possible" అనేదానికి చాలా అర్థాలున్నాయి- టైమ్ లిమిట్ పెడితే బాగుంటుంది అని సుందరయ్యగారన్నారు. ఇప్పుడు స్టేటు ఎపాయింట్ మెంట్ రూల్సులో కూడ as soon as possible అన్న

మాటే ఉన్నది. కాని వారికొక క్షితి కలిగింది కాబట్టి within a period of six months అని నా అంతట నేనే as soon as possible within a period of six months అని అమెండ్‌మెంట్ మూవ్ చేస్తున్నాను. కాబట్టి సుందరయ్యగారు బహుశా వారి అమెండ్‌మెంటు మూవ్ చేయరని అనుకొంటాను.

After "as soon as possible" add the words "within a period of six months"

అన్నది నా అమెండ్‌మెంటు.

Mr. Speaker : Amendment moved :

* *Sri P. Sundarayya :* Sir, I beg to move :

"In sub-rules (2) and (4) of Rule 5 for the words 'as soon as possible' substitute the words 'within three months'."

అధ్యక్షా, మంత్రిగారు కనీసం "as soon as possible" తర్వాత ఆరు నెలలు అని గడువు పెట్టటం చాలా సంతోషకరమైన విషయము. మంత్రిగారు "ప్రభుత్వంయొక్క స్టేటు ఎంప్లాయిమెంటు రూల్సులోకూడ, as soon as possible అనే ఉన్నదిగాని టైమ్ లిమిట్ లేదు" అన్నారు. As soon as possible అంటే అది ఆరేళ్ళు కావచ్చును, మూడేళ్ళు కావచ్చును. ఎన్నో సంవత్సరాలు పడుతుందనే ఉద్దేశ్యంతో స్పెసిఫిక్‌గా ఉండాలని చెప్పటం జరిగింది. ప్రొద్దున ప్రశ్నోత్తరాల సందర్భంలోకూడ, 'as soon as possible' అంటే సర్వసాధారణంగా అందరికీ తెలిసిన మాటేనని మంత్రిగారన్నారు. ఆమాట అందరికీ తెలిసినా, ఇప్పుడున్న పరిస్థితులలో ఒక్కొక్కరికి ఆ మాట అర్థం కాకుండా పోతుంది. అందుచేత ఒక కాలనిర్ణయం పెట్టమని అడిగాము. నేను 3 నెలలు అని సూచిస్తే, మంత్రిగారు 6 నెలలు అని ప్రవేశపెట్టారు. అంతవరకైనా సంతోషమే. కాని మూడు నెలలు అని పెడితే వచ్చే చిక్కు ఏమిటి ? 6 నెలలు అని ఎందుకు పెట్టాల్సి వచ్చింది ? దానికి కారణం మంత్రిగారు చెప్పవలసి ఉంటుంది. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్‌కే అన్ని అధికారాలు ఇచ్చినపుడు, ఆ గడువు ఆరు నెలలు ఉండవలసిన అవసరం ఏమిటి? మూడు నెలలు ఉంటే వచ్చిన నష్టమేమిటి? ఆరు నెలలలోపల సాధ్యమైనంత త్వరలో చేయాలన్నప్పుడు, దానికి బదులు మూడు నెలలలోపలే అని పెడితే, ఇంకా ఎఫిషియంట్‌గా పనిచేయవచ్చుగదా. మంత్రిగారు ఆరునెలల గడువుకు ఒప్పుకొన్నారు. వారు ఇంకా కాస్త ముందుకువచ్చి, మూడు నెలల గడువుకు అంగీకరిస్తే చాలా బాగుంటుంది. సభ్యులందరికికూడ ఇంకా సంతృప్తికరంగా ఉంటుంది. ఆవిధంగా మంత్రిగారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాము.

Mr. Speaker : Amendment moved :

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : వారు చెప్పిన స్పిరిట్, మేము మూవ్ చేసిన దాంట్లోనే ఉన్నది. నూటికి 99 కేసులు వారు చెప్పిన టైములోనే జరుగుతాయి. కాని ఏదయినా ఎక్స్ట్రార్డినరీ కేస్‌లో కొంచెం ఆలస్యం అయితే కోర్టులో తగాదాలు వస్తాయనే ఉద్దేశంతో, గవర్నమెంటు దూరదృష్టితో యీ విధంగా పెట్టింది. ఇది సేఫ్‌గార్డ్ తప్ప, 6 నెలలవరకువేచియుండి ఎప్పాయింట్ చేయాలని ఎక్కడా లేదు. నెలలోనో, 20 రోజులలోనో, పది రోజులలోనో అవి జరిగిపోతాయి. ఏదైనా ఎక్స్ట్రార్డినరీ కంటింజన్సీ కవర్ చేయుటకొరకు ఇది పెట్టటం జరిగింది తప్ప వేరే ఉద్దేశం లేదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker : Does Mr. Sundarayya want his amendment to be put to vote ?

Sri P. Sundarayya: Mr. Speaker, Sir, I beg leave of the House to vithdraw my amendment.

The amendment was, by leave of the House, withdrawn.

Mr. Speaker: The question is:

"In sub-rules (2) and (4)

after the word 'as soon as possible' add the words 'within a period of six months.' "

The motion was adopted.

Rule 6

Mr. Speaker: There are no amendments to this Rule.

Rule 7

Mr. Speaker: There is no amandment to this Rule also.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, రూలు 7 గురించి నాకు కొంచెం అనుమానం ఉన్నది. దాంట్లో "At the end of the prescribed period or extended period of probation, as the case may be, the Inspector General shall consider the probationer's suitability for full membership of the service"అని వున్నది. ఇప్పుడున్న పరిస్థితులను, ఇప్పుడు జనరల్‌గా జరుగుతున్న విధానాలు చూస్తుంటే ఇన్‌స్పెక్టరుజనరల్‌కే అన్ని అధికారాలు ఇవ్వటం అంత సమంజసంగా ఉండదేమోననిపిస్తుంది. అన్ని డిపార్టుమెంటులలోనూ ఇట్లాగే ఉన్నదేమో నాకు తెలియదు. లేక ఇక్కడ ప్రత్యేకంగా తెస్తేమాత్రం, దీనిని తొలగిస్తే బాగుంటుంది. అసలు ఇనస్పెక్టర్ జనరల్‌కు ఇంత వైడ్ పవర్స్ యివ్వవలసిన అవసరం ఎందుకువచ్చిందో, మంత్రిగారు ఎక్స్‌ప్లెయిన్ చేయవలసి ఉన్నది.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇన్స్‌పెక్టర్ జనరల్‌కు ప్రత్యేక అధికారాలు లేవు. Inspector General is the Head of the Local Administration De-

partment. As Head of the Department he will do these things. కాబట్టి దీనిలో ప్రత్యేకంగా ఎక్కడా లేనటువంటి అధికారాన్ని వారికి కల్పించటం లేదు. ఇది సామాన్యంగా వున్నటువంటిదే. స్టేటు రూల్సులోకూడా ఉన్నటువంటిదే.

Rules 8 *to* 14

Mr. Speaker: There are no amendments to these Rules also.

Rule 15.

**Sri K. Brahmananda Reddi*: Sir, I beg to move:

" In sub-rule (2)

'(1) between the words 'category to a' and 'Higher' insert the word 'next'.'

(2) Delete the last sentence."

'Promotions to the higher category' అంటే 'Next higher category' అని అర్థంరాదు. ఒకవేళ ఎకౌంటెంట్‌గా ప్రమోషన్ ఇచ్చి, సరాసరి మేనేజర్‌గా వేసే ఆస్కారం ఉండటానికి వీల్లేకుండా, ప్రమోషన్ జరిగినపుడు

'Promotion to the next higher category from Accountant to the Revenue Officer or from Revenue Officer to the Manager'

అని పెట్టాము. నెంబరు (2) లో యీ లాస్ట్ సెంటెన్స అనవసరము.

Mr. Speaker: Amendment moved

* శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, 'next higer category' అనేదానికి వాళ్ళు అభ్యంతరం లేదు. కాని ఒమిట్ చేయమన్న దానికి మాత్రం మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

'Promotions from a lower category to the next higher category shall be on the grounds of qualification, merit and ability, seniority being considered only where qualifications, merit and ability are approximately equal.'

దీంట్లోకూడ 'Seniority being considered only where qualifications are.........approximately equal.'

అనే తోక దగ్గరకూడ కొంచెం పేచీ ఉన్నది. 'Promotion from grade to grade shall be on grounds of seniority alone' అనే దానిని ఒమిట్ చేయటంలో మరింత ప్రమాదం ఉన్నది. ఈ ఎపాయింట్‌మెంట్స విషయంలో మేము మంత్రిగారిని జాగ్రత్తగా ఆలోచించమని కోరుతున్నాము.

లోయస్ట్ కేటగిరికి, లోయస్ట్ గ్రేడ్‌కి ఒక పేనల్, ఒక లిస్ట్ ఆఫ్ కేండిడేట్స్‌ను డ్రాచేసి దానినుంచి select చేసేది ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ తప్ప ఇంకొకరు కాదు. "దానిమీద సభ్యులకు శాసనసభలో గొడవ చేయటానికి వీలుంటుంది, దానినిగురించి సభ్యులు ప్రశ్నలు పంపవచ్చును" అన్నది కాదు మా ప్రశ్న. దానిమీద సభ్యులు శాసనసభలో ప్రశ్నలు అడుగుటకు అధికారం ఉన్నదనే విషయం మాకు తెలుసు.

Promotion from lower category to the next higher category అంటే Accountant ను తీసుకువెళ్ళి Manager క్రింద promote చేయకూడదనీ, sixth category లోని వానిని తీసుకునిపోయి first category కి promote చేయకూడదనే సదుద్దేశ్యంతో ఈ Ruleను ఏర్పాటు చేసినామని చెప్పారు. Promotion అనేది merit, ability మీద ఆధారపడి వుంటుంది గాని seniority ని consideration లోకి తీసుకోమని అన్నారు. Seniority ని ఎక్కడ consideration లోకి తీసుకుంటామంటే, qualification, merit, ability సరిసమానంగా వున్నప్పుడు seniority అనే question తీసుకుంటాము గాని లేకపోతే seniority ప్రసక్తే లేకుండా కేవలం qualification, ability లను బట్టి వుంటుంది అన్నారు. అసలు qualifications ను కొన్నిటిని ప్రభుత్వమే నిర్ణయించింది. Municipal services నుంచిUpper Division Clerkనుంచి, Lower Divisionనుంచి Upper Divisionకి వచ్చిన clerksనుంచి అక్కడున్న lower categoryనుంచి కొందరికి promotions వస్తున్నాయి. వాటి విషయంలో "seniority అనే ప్రసక్తి లేకుండా ability ని చూస్తున్నాం" అంటే అన్ని గందరగోళాలకు, అన్ని అల్లరులకు, అన్ని అవినీతులకు, అన్ని పక్షపాతాలకు దారితీసే పద్ధతి తయారవుతున్నది. Inspector General of Local Administration గారు "ఈ మనిషి చాలా గొప్ప మంచివాడు, గొప్ప తెలివితేటలు కలవాడు, శక్తిసామర్థ్యాలు కలవాడు" అని అంటే యిక seniority అవసరంలేదు; ఇక దానికి check up యేమిటి? ఒకరు కాదంటే యింకొకరు అవునని నిర్ణయించడానికి వీలుగా "a committee of three" ఉండడానికి ప్రభుత్వంవారు ఒప్పుకోలేదు. కేవలం ఒక వ్యక్తియొక్క judgment మీద ఆధారపడి అతనికి యిష్టంవచ్చినప్పుడు ability అంటే ability, merit అంటే merit, qualification అంటే qualification అనడం తప్పితే seniority ప్రసక్తిరాదు. సరే, మేము Rules ను చూచినప్పుడు కూడా యింత లోతుకు వెళ్ళి చూడలేకపోవడం పొరపాటే అయినా మంత్రిగారు Rules ఇచ్చినప్పుడు సాధారణ రస్తాగా వున్నదాన్ని సిమెంటు రస్తా చేయాలని, కొన్నిటిని omit చేయాలని అన్నారు. Omit చేయడం అంటే యేమిటి? 'Promotion from grade to grade shall be on grounds of seniority alone' అనేదానిని omit చేయవలెనని అంటున్నారు. దానికి ప్రత్యామ్నాయంగా Inspector General

of Local Administration కు తన యిష్టంవచ్చినవాడిని ability వుందనో, merit వుందనో qualifications వున్నాయనోచెప్పి promote చేయడానికి అధికారాలుయివ్వడం అనేది చాలా misuse కు, abuse కు, అవినీతికి దారితీస్తుంది. Inspector General of Local Administration పక్షపాతంగా చేస్తారా, లేదా, అనేసంగతి కాదు. అటువంటి అధికారాలు ఒక వ్యక్తి చేతులలోకి యివ్వడం తప్పు. Sufficient and efficient qualifications కావాలంటే ఆ యా grades కు qualifications నిర్ణయించవచ్చు. అంతేకాని promote చేసే అధికారం ఒక వ్యక్తి చేతికిచ్చి, ఒక list of candidates ముగ్గురున్న కమిటీకి యిచ్చిన తరువాత వాళ్ళు seniority question లేకుండా ability అనే పేరుతో ఎవరినంటే వారిని promote చేయడానికి మంత్రిగారి సవరణ దారితీస్తుంది. అందుచేత ఆ సవరణను వారు ప్రతిపాదించకుండా వుండవలసినది. ఈ "next higher" అనేది సరైనది. Seniority ని కూడా main గా consider చేసుకుంటూ ఆ angle నుంచి రావలసినది పోనిచ్చి seniority question లేకుండా merit చూస్తాం అనే పద్ధతి పెట్టడంవల్ల చాలా అవినీతికి, పక్షపాతానికిదారితీసే ప్రమాదం దాంట్లో వుంది. అందుచేత ఆ రెండో సవరణ పూర్తిగా విరమించాలని కోరుతున్నాను.

మిస్టరు స్పీకర్ : అయితే "from a lower category to the next higher category." అనే సవరణ అవసరంలేదేమో ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : దీంట్లో రెండు విషయాలున్నాయి. ఒక promotion వచ్చినప్పుడు appointing authority నేను మొట్టమొదటనే మనవిచేసినట్లు ఏక్‌దమ్ క్రింది Accountant ను తీసుకువెళ్ళి Manager గా వేసే అవకాశంలేదు. మేము యీ రూల్సులో పర్పరచినది శ్రీ సుందరయ్య గారు కూడా అంగీకరించినదే. Promotion జరిగినప్పుడు next higher category కి చేయాలిగాని రెండు మెట్లు దాటి పైమెట్టుకు చేయడానికి వీలులేదని పెట్టాము. దానితో opposition వారు కూడా ఏకీభవించారు. అయితే వారు కొంచెం పొరపాటు పడుతున్నారు. Seniority ప్రసక్తే లేదు, seniority ని consider చేయనక్కరలేదని ఎక్కడనుంచి వారు చదివారో నాకు అర్థం కావడంలేదు. తమరు దయచేసి చిత్తగిస్తే " Promotions from a lower category to the next higher category shall be made on the grounds of qualification, merit and ability, seniority being considered only where qualifications, merit and ability are approximately equal. Seniority consideration లో లేదని చెప్పకూడదు. ఇంకో ప్రమాదం వుందని శ్రీ సుందరయ్యగారికి తమద్వారా మనవిచేస్తున్నాను. ఒక్క seniority చేతే వుందనుకోండి, merit లేదు, efficiency లేదు, తెలివిలేదు, కేవలం 4 సంవత్సరాల service వుంది కాబట్టి seniority వల్ల promote చేయడానికి సిద్ధపడతామా?

అది న్యాయమా ? Inspector-General అనే వ్యక్తికి అధికారం యిస్తున్నాం అన్నారు. ప్రతి శాఖలోనూ, ప్రతి సర్వీసులోనూ ఆ శాఖాధికారి తన క్రింది ఉద్యోగులను promote చేస్తాడు. దానిపైన ప్రభుత్వానికి appeal చేసుకోవచ్చు. ఎవరయినా ఒకరికి adverse గా affect అయి తన seniority, merit, personal record బాగావుండి overlook చేయబడినట్లయితే, తప్పకుండా ప్రభుత్వానికి appeal పెట్టుకునే అవకాశం అతనికుంది. అంతేకాని ఈ "seniority alone should be the basis for promotion" అనేది చాలా ప్రమాదకరమైనది. Therefore I am not able to accept it.

*శ్రీ పి. సుందరయ్య : 6 categories వున్నాయి. ఒక క్రింద మెట్టు నుంచి మూడవ మెట్టుకి విసరడానికి అధికారంలేదని ఒప్పుకుంటున్నాను. అయితే ఒక category నుంచి ఇంకో category కి వేసేటప్పుడు ఒక్కొక్క category కి qualifications నిర్ణయించండి. అంతేగాని ఒక list of candidates తయారుచేసి qualifications, merit and ability సమానంగా వున్నప్పుడే seniority సంగతి చూస్తాం అంటున్నారు. అయితే వాటిని ఏ basis మీద నిర్ణయించారు. Qualifications అంటే B. A. అయితే 10 points యిస్తారా ? merit అంటే పెద్దమనిషనో, లేక 8 అడుగులు పొడుగుండాలనో ఏ విధంగా వాటిని నిర్ధారణంగా తెలుస్తారు ? అందుచేత, seniority ప్రసక్తే లేకుండా merit నే చూస్తాం అనేది చాలా పొరపాటయిన సూత్రం. దానిని ఏమాత్రమూ అంగీకరించడానికి వీలులేదు. ఇప్పటికైనా తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, మొదటచెప్పినదే తిరిగి చెప్పినారు. నేను వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. Qualification అంటే degrees వగైరా ; merit అంటే శక్తిసామర్థ్యాలు. Merit and ability అనే పదాలు తెలిసినవే. సుందరయ్యగారున్నారనుకోండి ; కమ్యూనిస్టు పార్టీలో ఆయనకన్న ఎక్కువ service ఉన్నవారుండవచ్చును ; అయినా ఆయనకు గల merit and ability ని బట్టి leader అయినారు. Seniority ని consider చేయరనికాదు. It is one of the primary considerations, అయినా merit, ability, qualifications, seniority అన్నీ consider చేసి ఏమైనా చేయవలసి ఉంటుంది.

శ్రీ పి. సుందరయ్య : నా విషయంలో elective principle కాని appointing principle కాదు.

Mr. Speaker : The question is :

"In sub-rule (2), between the words 'category to a' and 'higher', insert the word 'next'."

The motion was adopted.

Mr. Speaker: The question is:

"In sub-rule (2), delete the last sentence"

The motion was adopted.

Sri P. Sundarayya: I demand a division, Sir.

The House then divided:

Ayes......88. Noes......27 Neutral......1

The motion was adopted.

Rule 16.

Mr. Speaker: There are no amendments to this Rule.

Rule 17.

Mr. Speaker: No amendment is moved to this Rule.

Rules 18 *to* 22.

Mr. Speaker: There are no amendments to these Rules.

Rule 23

Sri K. Brahmananda Reddi: Sir, I beg to move:

In sub-rule (d) — for the words 'local authority' substitute the words 'lower authority'."

It is an obvious clerical mistake, and the amendment may be passed.

Mr. Speaker: Amendment moved:

(Pause)

Mr. Speaker: The question is:

"In sub-rule (d) — for the words 'local authority', substitute the words 'lower authority'.

The motion was adopted.

Rule 24.

Sri K. Brahmananda Reddi: I beg to move:

"for the figure and letter "24 (a)" occurring in line 15 on page 12 of the copy of the draft rules substitute the following, namely, '24-A (a)'."

Mr. Speaker: Amendment moved.

Sri P. Sundarayya: I beg to move:

"Delete para (ii) of sub-clause (c) in Rule 24.

Mr. Speaker : Amendment moved.

Sri P. Sundarayya : I beg to move :

" Delete sub-clause (d) of rule 24 ".

Mr. Speaker : Amendment moved

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, 24 (c) లో 2 వ sub-clause omit చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే,

" The provisions of sub-rule (b) shall not apply when the Government are satisfied that in the interests of the security of the State it is not expedient to follow the procedure prescribed in tha, sub-rule."

అనేది ముఖ్యమైది.

My next amendment is : Delete sub-clause (d) of Rule 24 viz—.

(i) 'All or any of the provisions of sub-rules (a) and (b) may, in exceptional cases, for special and sufficient reasons to be recorded in writing, be waived where there is difficulty in observing exactly the requirements of the sub-rules and those requirments can be waived without injustice to the persons charged.

(ii) If any question arises whether it is reasonably practicable to follow the procedure prescribed in sub-rule (b), the decision there on of the authority empowered to dismiss or remove such person or to reduce him in rank, as the case may be, shall be final".

24 (a) (b) ప్రకారం ఎవరైనా తప్పుచేస్తే వారిమీద ఏదైనా చర్య తీసుకోవాలంటే కొన్ని ఛార్జీలు ఫ్రేమ్ చేయటం, వాటన్నింటిని ఆ వ్యక్తికి serve చేయటం, అతని దగ్గరనుండి సంజాయిషి తీసికోవటం అనే ప్రొవిజన్స్ 24 (a) (b) లలో eloborate గా వున్నాయి. ఇది రెండు సందర్భాలలో ఉపయోగించము అన్నారు.

Sub-rule (c) (i) The requirements of sub-rules (a) and (b) shall not apply where it is proposed to impose on a member of the service any of the penalties mentioned in rule 22 on the basis of facts which have led to his conviction in a Criminal Court or by a Court Martial or when the officer has absconded or where it is for other reasons impracticable to communicate with him.

అనేవి కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఈ రకంగా ఛార్జీలు ఫ్రేమ్‌చేసి, వాళ్ళకు notice ఇచ్చి సంజాయిషి ఇచ్చుకొనేదానికి వీలులేకుండా, కోర్టు ఆ ఛార్జీలు పంపి శిక్ష వేసిన స్థలాలలో కొత్తగా చార్జీలు పంపి అది నిజమని శిక్ష

వేసిన స్థలాలలో కొత్తగా చార్జీలు ఫ్రేమ్ చేయటంకాని, విచారణ చేయటంకాని అవసరం లేదు. డిసిమిస్ చేయటంకాని, సస్పెండు చేయటంకాని, రాంక్‌లో రెడ్యూస్ చేయటంకాని ఎటువంటి చార్జీలు ఫ్రేమ్‌చేయకుండా ఎటువంటి విచారణలేకుండా, ఎటువంటి అవకాశము ఇవ్వకుండా చర్య తీసుకొనే అవకాశం ఉన్నది.

"When the Government are satisfied that in the interests of the security of the State it is not expedient to follow the procedure prescribed in that sub-rule".

ఇప్పుడు మనం మిలిటరి డిపార్టుమెంటు గురించి చర్చించటంలేదు. మన దేశానికి విదేశాలకుసంబంధించి యుద్ధాలువస్తే సెక్యూరిటీనిగురించి చర్చించటం లేదు. బందోబస్తులో ఉండవలసిన Police Department గురించి చర్చించుటలేదు. మున్సిపల్ సర్వీసులో, ప్రజలకు చిన్నచిన్న అవసరాలు తీర్చటానికి చేసేసర్వీసులో ఒకవేళ తప్పుచేస్తే చార్జిషీటు ఇచ్చి తొలగించటానికి బదులు, సెక్యూరిటీ ఆఫ్ స్టేటుకు నష్టం వస్తుందని, అధికారంనుండి తీసివేయవచ్చు, dismiss చేయవచ్చు అని సర్వాధికారాలు తీసికోవటం అధికారాన్ని దుర్వినియోగం చేయటానికి తోడ్పడుతుంది. స్టేటుకు ప్రమాదం వచ్చి మునిగిపోతుందనే సాకు చెప్పి ఉద్యోగంనుండి తీసివేసే ప్రొవిజన్‌క్రింద తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఇవ్వటం తప్పు. అది పౌరసత్వ హక్కులను నాశనంచేస్తుంది. కాబట్టి ఆ క్లాజును అంగీకరించటానికి ఏమాత్రం వీల్లేదు. మున్సిపల్ సర్వీసులో సెక్యూరిటీ ఆఫ్ స్టేటుకు ఎట్లా భంగకరం కల్గుతోందో నాకు అర్థం కావటంలేదు. ఆ క్లాజు ఇప్పుడు పూర్తిగా అనవసరమేకాక ఉద్యోగస్తులనందరిని తీసివేయటానికి - గోపాలరెడ్డిగారి మాటల్లో చెప్పాలంటే - బ్రహ్మాస్త్రంగా పెట్టుకోవచ్చు తప్పితే ఈ సర్వీస్ రూల్స్ ఉంచటం ఏరీతిగానూ సరైనది కాదు. అందువల్ల దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. మంత్రిగారు దానిని ఉపసంహరించుకోకపోతే మేము డిలిట్ చేయకతప్పదు.

Sub-clause (d) అంతకన్న ప్రమాదకరము. కొంతమందిని తమకు అంటే ఇష్టం లేనివారనో, కమ్యూనిష్టులనో దేశానికి భంగకరం కల్గించేవారు కనుక వారిని తొలగించాలని చూస్తారు. ఏ కారణాలు లేకుండా, వాళ్ళు కమ్యూనిష్టులుగా వుంటున్నారు. అధికారంలో వున్న రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా వుంటున్నారు. వారు కమ్యూనిష్టులే కావచ్చు, సోషలిష్టులే కావచ్చు. కాంగ్రెస్‌లో ఇష్టంలేనివారు కావచ్చు. వారిపై ఈ సబ్‌క్లాజ్ ప్రకారం చర్య తీసుకోవడం అసాధారణమైనది.

"All or any of the provisions of sub-rules (a) and (b) may, in exceptional cases, for special and sufficient reasons to be recorded in writing, be waived where there is a difficulty in observing exactly

"the requirements of the sub-rules and those requirements can be waived without injustice to the person charged."

అనే నిబంధనను ఈ Rules లో adopt చేయవలసిన అవసరం లేదు. ఎక్సెప్షనల్ కేసులని చెప్పి కేటలాగు ఇచ్చారు. అదిగాక ఎక్సెప్షనల్ కేసులు యింకా ఎన్నో ఉంటాయని, అక్కడ ఆ ప్రొసీజర్ అవలంబించ నవసరంలేదని చెప్పటం సరికాదు. కాబట్టి (c) (i) ను (d) (i) (ii) ను తొలగించాలని కోరుతున్నాను. పైగా (d) (ii) ప్రకారం ఎక్సెప్షనల్ కేసులని ఎవరు నిర్ణయిస్తారు?

"If any question arises whether it is reasonably practicable to follow the procedure prescribed in sub-rule (b), the decision thereon of the authority empowered to dismiss or to remove such person or to reduce him in rank, as the case may be, shall be final".

ఇక్కడ ఈ రూలు చేసినంతమాత్రాన కోర్టుకు పోయేహక్కు తీసి వేయటం ఎవరితరం కావనుకోండి. అది కాన్‌స్టిట్యూయన్సిలోనే వుంది. కోర్టుకు వెళ్ళి, అక్కడ 2, 3 సంవత్సరాలు దెబ్బలాడి, వాళ్ళకు వచ్చేనష్టం భరించుకొని, ఈ చిక్కులన్నీ పడేబదులు ఎక్సెప్షనల్ కేసులని కేటలాగు పెట్టారు కనుక, యింకా ఏవో ఎక్సప్షనల్ కేసులుంటాయని చెప్పి అక్కడనుంచి తొల గించటానికి అధికారం తీసికోనక్కరలేదు. రీజనబుల్ ప్రొసీజరును ఎడాప్టు చేయటానికి వీలులేదని నిర్ణయించేది ఎవరు? ఏ పై ఉద్యోగస్తునికి క్రింది ఉద్యోగస్తుని తొలగించే అధికారం వుంటుందో ఆ పై ఉద్యోగస్తుడే నిర్ణ యిస్తాడు. చార్జిషీటు ఇవ్వటానికి తగినటైము లేదు. అవసరంలేదు. అన్యాయం జరగదు. అని అతడు నిర్ణయిస్తే సరిపోతుందని చెప్పడం న్యాయంకాదు. ఎవరు శిక్ష వేస్తారో అతనికే తీర్పుఇచ్చే అధికారం ఇవ్వటం ఏ న్యాయసూత్రం ప్రకా రంగానైనా అంగీకరించటానికి వీలులేదు. అందుచేత (d) (i) (ii) లను (c) (ii) ను తొలగించాలని కోరుతున్నాను.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అధ్యక్షా! సుందరయ్యగారు జనరల్‌గా చెప్పారు. కాని అది స్పెషల్ ప్రొవిజన్. ఆ సెక్షన్‌లోనే వుంది. అదీకాకుండా ప్రభుత్వానికి ఈ రోజు ఉద్యోగం ఇవ్వటం మరుసటిరోజు తీసివేయటం అలవాటు కాదు. ప్రభుత్వం ఉద్యోగం ఇస్తే వారు సక్రమంగా పనిచేయాలి, వృద్ధిలోకి రావాలనే ఇస్తుంది. అంతేకాని ఇవాళ ఇవ్వటం రేపు తీసివేయటం arise కాదు. అది మా intention కాదు. ఈ విషయం ప్రత్యేకంగా ఈ రూల్ కోసం పెట్టబడిందికాదు.

Civil Service Classification, Control and Appeal Rules are applicable to all Government servants.

ఉన్నరూల్ తప్ప ప్రత్యేకంగా మునిసిపల్ రూల్స్ తీసుకువచ్చి పెట్టటం లేదు. ఇంకోవిషయం వుంది. clause (d) గురించి చెప్పారు. తమరు చిత్తగిస్తే దానికి రెండు సేఫ్ గార్డ్స్ వున్నాయి.

Clause (d) *Safeguards*

1. All or any of the provisions may, in *exceptionl circumstances*, be waived

(2) Those requirements can be waived without injustice to the person charged.

There are two safeguards: 1. Exceptional circumstances
2. Without injustice to the culprit or the man who is charged.

ఒక చిన్నఆఫీసరును మాల్ ప్రాక్టీసు నేరంక్రింద మిస్ ఎప్రోప్రియేషన్ క్రింద 'పనిష్' చేయాలంటే చార్జెస్ ఇస్తారు. "నాకు రెండుసంవత్సరాల టైమ్ కావా లంటాడు" ఆయన. మళ్ళీ 2సం॥రాలు ఇస్తారు. మళ్ళీ నోటీసు ఇస్తారు. ఎక్కడుంటాడో కన్పించడు. ఇటువంటి సందర్భాలు చాలా వున్నాయి. ఇక్కడ గౌరవసభ్యులు కంప్లైంట్లు చేస్తున్నారు. ఏమిటది? "ఏదైనా పనిష్ మెంట్ ఇవ్వదలుస్తే 6, 7 నెలలలో పూర్తి కావాలి. కొన్నిసం॥లు, 8 సం॥ 'డ్రాగ్ ఆన్' కావటం ఏమిటని?" అంటున్నారు. రిప్లై రాకపోయినా ఇటువంటి పరిస్థితులలో ఇటువంటి సేఫ్ గార్డ్స్ పెట్టుకోవటం చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

Mr. Speaker: The question is:

"Delete para (ii) of sub-clause (c) in Rule 24,

The motion was negatived.

Sri Pillalamarri Venkateswarlu: I demand a division, Sir.

The House then divided.

Ayes 27 Noes 83

The motion was negatived.

Mr. Speaker: The question is:

"Delete sub-clause (d) of Rule 24."

The motion was negatived.

Mr. Speaker: The question is :

"for the figure and letter '24 (a)' occuring in line 15 on page 12 of the copy of the Draft Rules substitute the following, namely, '24-A (a)'.

The amendment was adopted.

Rules 25 *to* 28

Mr. Speaker: There are no amendmendments to these Rules.

Schedule

Mr. Speaker: There are no amendments.

Rules 1 & 2

Mr. Speaker: There are no amendments to Rules 2 & 1.

MESSAGE FROM THE GOVERNOR RE: RECOMMENDATION FOR THE INTRODUCTION OF ANDHRA PRADESH CONTINGENCY FUND BILL, 1957

Mr. Speaker: I have to announce to the House that the following message dated the 14th April 1957 has been received from the Governor of Andhra Pradesh :—

"In pursuance of clause (1) of Article 207 of the Constitution of India, I, Chandulal Madhavlal Trivedi, Governor of Andhra Pradesh hereby give my recommendation to the introduction in the Andhra Pradesh Legislative Assembly of the Andhra Pradesh Contigency Fund Bill, 1957."

I now call upon the Minister for Finance to introduce the Bill and move for its consideration.

THE ANDHRA PRADESH CONTIGENCY FUND BILL, 1957

Dr. B. Gopala Reddi: I beg to introduce the Andhra Pradesh Contigency Fund Bill, 1957 and move that the Bill be taken into consideration at once.

Mr. Speaker: Motion moved.

*డాక్టరు బి. గోపాలరెడ్డి: Contingency Fund అనేది 1950 నుంచి ఉంటూ వచ్చింది. Madras Act క్రింద మనం ఇప్పుడు వర్తిస్తూఉన్నాము. Hyderabad Act lapse అయిపోయింది. Madras Act ప్రకారం ఇంతకు ముందు 40 లక్షలకు మాత్రమే fund ఉండినది. అయితే 40 లక్షలను 60 లక్షలుగా చేయడం నిమిత్తం ఈ బిల్లును తీసుకొనిరావడం తటస్థించింది. ఇదేమి పెద్ద controversial matter కాదు.

*శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : Controversy ఏమిలేదు. ఆబిల్లును April 13th న print చేశారు. నిన్ననో, మొన్ననో Table మీద పెట్టారు. (Interruption) అప్పుడే pass చేయించుకొంటే సరిపోయేది.

డాక్టరు బి. గోపాలరెడ్డి : Time యిస్తేగదా మాకు.

మిస్టర్ స్పీకర్ : ఇవ్వాళే వస్తే నేనే చెబుదును time లేదని. ఇదివరకే distribute అయింది. అందువల్ల ఫరవాలేదు.

* శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీని విషయమై ఇదివరకు ఉన్నటువంటి rules ఏమిటో వివరంగా తెలియడంలేదు. వీనిని ఏ విధంగా ఎప్పుడెప్పుడు ఖర్చుచేస్తారు ? ఆ విధంగా ఖర్చుచేసేటప్పుడు ఏ account లోనుంచి తీస్తూ ఉంటారు ? Contingencies అంటూ తాత్కాలికంగా అన్ని మొత్తాలను వాడుతున్నారు. Budget లో ఇచ్చిన figures కు వీటికి కొంత తేడా ఉన్నది. ఆ వివరాలు ఏమిటో ఆర్థిక మంత్రిగారు సెలవిస్తే మాకు ఉపయోగపడుతుందేమో ననుకొంటాను. ఎంత డబ్బు తీసుకొన్నారు ? ఈ సంవత్సరం Budget తయారు కాకపూర్వమే తయారైన బిల్లు ఇది. అందువల్ల ఈ సంవత్సరం Budget లో ఉన్న amount కు దీనికి తేడా అగుపడుతున్నది. అది కాస్త వివరించగోరుతాను.

* డాక్టర్ బి. గోపాలరెడ్డి: ఎప్పుడైనా Budget లో లేని పనులు urgent గా చేయించవలసినవి వస్తే ఈ Contingency Fund లోనుంచి డబ్బు తీసుకోవచ్చు అని దీనియొక్క ఉద్దేశ్యం. ఎంత తీసుకున్నారో ఇప్పుడు నాదగ్గర లెక్కలు లేవు. వారు అడిగితే తప్పకుండా ఇస్తాము. ఈ rules ఏవో House ముందు పెట్టాలని చెపుతున్నట్లున్నారు గోపాలకృష్ణయ్యగారు.

Mr. Speaker : The question is:

"That the Andhra Pradesh Contingency Fund Bill, 1957 be taken into consideration at once."

The motion was adopted.

Clause 2.

Mr. Speaker: There are no amendments to the clause. The question is :

"That Clause 2 stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clause 3.

Sri Vavilala Gopalakrishnayya: I beg to move :

" *Add* the following at the end of clause 3 :— 'and shall be placed on the Table of the House.' "

అధ్యక్షా, మళ్ళీ క్రొత్తగా consolidate చేసి ఆంధ్ర ప్రదేశ్ మొత్తానికి బిల్లు తీసుకువస్తున్నారు. దీనిలో ఖర్చులు ఏవిధంగా చేస్తారు ? బడ్జెటులో ఉన్న మొత్తాలన్నీ Appropriation Act లోనే ఉంటున్నవి. బడ్జెటులోలేని items కు token grants వేరే అడుగుతారా ? Token grant అవసరం లేకుండానే ఖర్చు చేసి దీనితోటి సమన్వయం చేసుకుంటారా ? లేకపోతే దీనిలో ఖర్చుచేసి తరువాత token grant అడిగి మళ్ళీ House యొక్క permission తీసుకొంటారా ? ఆ విషయాలన్నీ తెలుపవలసిన అవసరం ఉన్నది. ఆ rules కూడా Table మీద పెట్టే సాంప్రదాయం ఉన్నది. దీనిలో అదేమిలేదు. అందువల్ల Table మీద పెట్టేదానికి వారుకూడా ఒప్పుకుంటారనుకుంటాను. ఈ amendment ను నేను ఉపపాదిస్తున్నాను.

Mr. Speaker : Amendment moved.

డాక్టరు బి. గోపాలరెడ్డి : Rules ను A. G. Office లో ఎవరో issue చేయాలి. మొదట డబ్బు తీసుకొని తరువాత Assembly కొచ్చి ఆమోదం పొందవలసి ఉంటుంది. తాత్కాలికంగా అసెంబ్లీ లేనపుడు, urgent గా ఏదన్నా ఖర్చుపెట్టవలసి వచ్చినపుడు ఆ fund లో నుంచి ఖర్చుపెట్టడం, budget లో provision లేకపోతే మళ్ళీ మీ దగ్గరకు రావడం జరుగుతూ ఉంటుంది. Rules అంటే Sales Tax Rules మాదిరిగా ఉండవు. Accounts Procedure గురించి మాత్రమే ఉంటాయి. ఎవరు చెక్ ఇవ్వాలి? ఎప్పుడు draw చెయ్యాలి ? మొదలయిన విషయాలు ఉంటవి. కాబట్టి ఆ Rules ను Table మీద పెట్టవలసిన అవసరం లేదు.

Mr. Speaker: The question is :

"*Add* the following at the end of clause 3 :—

'and shall be placed on the Table of the House."

The motion was negatived.

Mr. Speaker: The question is :

" Clause 3 stand part of the Bill."

The motion was adopted.

Clause 3 was added to the Bill.

Clause 4

Mr. Speaker: The question is:

"Clause 4 stand part of the Bill."

The motion was adopted

Clause 4 was added to the Bill.

Clause 5

Mr. Speaker: The question is:

"Clause 5 stand part of the Bill."

The motion was adoped.

Clause 5 was added to the Bill.

Clause 1

Mr. Speaker: The question is:

"Clause 1 stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Preamble

Mr. Speaker: The question is:

"That the Preamble stand part of the Bill.

The motion was adopted.

The Preamble was added to the Bill.

Dr. B. Gopala Reddi: I beg to move:

"That the Andhra Pradesh Contingency Fund Bill, 1957, be passed into Law."

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Contingency Fund Bill, 1957, be passed into Law."

The motion was adopted.

THE HYDERABAD DISTRICT BOARDS (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1957.

Mr. Speaker: I call upon the hon. Minister for Local Administration to introduce and move for the consideration of the Hyderabad District Boards (Andhra Pradesh Amendment) Bill, 1957.

*శ్రీ కె. ఎల్. నరసింహారావు : Mr. Speaker, Sir, on a point of Order. ఈ బిల్లు 26 వ తేదీన గెజిట్‌లో అచ్చువేయబడింది. ఇవ్వాళ 6 వ రోజు నడుస్తున్నది. Rule 97 (iv) ను అనుసరించి 7 రోజుల notice ఉంటేనేగాని దీనిని House లో move చేయడానికి వీలులేదు. అదీగాక మాకు ఈ బిల్లు కాపీలు ఇచ్చినది నిన్ననే. గెజిట్‌లో ప్రకటించింది 26 వ తేదీన. మాకు ఇచ్చినది నిన్ననేగనుక దీనిని move చేయడానికి వీలులేదని అభ్యంతరం పెడుతున్నాను. (Interruption) Notice ను waive చేయవచ్చు కాని ఇట్లాంటిది వచ్చినపుడల్లా చేయడం సరయినదికాదు. అవసరం అని అనుకుంటే గవర్నమెంటు ముందుగానే Speaker గారికి వ్రాయవలసి ఉన్నది.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఈ ఆక్షేపణకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. ఎందుకంటె - తమకు ముందే ఈ notice ను waive చేయవలసిందని వ్రాసుకున్నాం. దాని తరువాతనే ఇది తీసుకురాబడింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : వ్రాసుకుంటే వారు ముందే చెప్పేవారు. చెప్పలేదు కనుకనే అనుమానించవలసి వచ్చింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Speaker గారి అనుమతిలేనిది agenda లోకి రాదనికూడా మనం తెలుసుకోవాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Agenda లోకి రావచ్చుగాని move చేయడానికే ఈ rule వర్తిస్తుంది.

Sri K. Brahmananda Reddi : Sir, I beg to introduce......

శ్రీ కె. ఎల్. నరసింహారావు : దీనిమీద మీ ruling అడుగుతున్నాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భువనగిరి) : అధ్యక్షా, మంత్రిగారు ఎందుకింత తొందరగా బిల్లు ప్రవేశ పెట్టవలసి వస్తోందో వారిని ఆ కారణాలు చెప్పమంటే బాగుంటుందనుకొంటాను. మీకు కూడా దీనిపై నిర్ణయం చేసేందుకు, Ruling ఇచ్చేందుకు అనుకూలంగా ఉంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : నిర్ణయం చేసే అధికారం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పేది ఏ rule క్రింద ?

శ్రీ. కె. ఎల్ నరసింహారావు : Rule 97 (iv) క్రింద.

Mr. Speaker: "The period of notice of a motion for leave to introduce a Bill under this rule shall be seven days expiring on the day previous to the day on which the motion is made, unless the Speaker allows the motion to be made at shorter notice." అని Rules లో ఉంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : మీరు నిర్ణయం ఇచ్చేముందు మాది ఒక submission ఉన్నది. ఈ బిల్లు ముందు మీదగ్గరకు తీసుకొచ్చి "ఈ కారణాలవల్ల చాల urgency వున్నది కనుక మాకు permission ఇవ్వ"మని మంత్రిగారు చెప్పడం మీరు ఇవ్వడం సబబు. అలాకాకుండా ఇక్కడకు తీసుకొచ్చి మీకు చెప్ప కుండా, మాకు చెప్పకుండా, ఎవరికి చెప్పకుండా ఈవిధంగా చేయడం సబబుగా లేదని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి urgencyఏమీలేదు. (Interruption) Urgency ఉంటే మీకు ముందు చెప్పేవారే. మీకు చెప్పలేదు, మాకు చెప్పలేదు. ఇక్క డకు వచ్చి move చేసేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : అచ్చువేయకముందు నా permission తోనే పోయింది. అందువల్ల ఆక్షేపణ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Publication కు తమ permission తీసుకొన్నారు. 6 రోజుల notice ను waive చేయాలనే దానిని తీసుకొన్నట్లు లేదనేది కంటికి అవుపడుతున్నది. ఇప్పుడు include చేసినప్పటికి notification క్రిందకే వస్తుంది. Notification లేకుండా సరాసరి Agenda లోకే వచ్చింది. Notification రావాలి. 7 రోజులు ఉండాలి. ఆ తరువాత ఇది రావాలి. Bill ను publish చేయడమే లెఖ్ఖకాదు. Notification, Bill రెండు కలిసి publish అయినతరువాత 7 రోజులు ఉండాలనేదే ప్రధాన సమస్య. అందువల్ల ఇది మీరు కాస్త serious గా ఆలోచన చేసి......

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు Government వారి తరఫున నా దగ్గర ఒక ఉత్తరం ఉన్నది.

"I have the honour also to request that the hon. Speaker may be moved to waive under Rule 97 (4) of the Assembly Rules the period of interval prescribed under Rule 97 thereof." అని దానిలో ఉన్నది.

I waive the objection and I allow the Bill to be moved.

Sri K. Brahmananda Reddi: I beg to introduce the Hyderabad District Boads (Andhra Pradesh Amendment) Bill, 1957 * and move that the Bill be taken into consideration at once."

---

* Published in the Andhra Pradesh Gazette (Extraordinary) dated 13th April, 1957.

ఈ బిల్లుకు ఎవరూ ఆక్షేపణ చెప్పకుండా వెంటనే ఆమోదిస్తారని నేను మొదట అనుకున్నాను. తెలంగాణాలోని జిల్లాబోర్డులకు ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి కలిగిన కారణంగా అట్లు చేయుటకు హైదరాబాదు చట్టంలో కొన్ని సవరణలు చేయవలసిన అవసరం ఏర్పడినది. కాబట్టి ఈ సవరణ చట్టాన్ని తీసుకువచ్చినాము, దీనిని ప్రతిపక్షంవారు వ్యతిరేకించడం, Points of order ను raise చేయడం కొంచెం బాధగా నున్నది.

శ్రీ కె. యల్. నరసింహారావు : మేము వ్యతిరేకించుట లేదు. Rule ను స్పీకరుగారికి జ్ఞాపకం చేశాము. అంతే.

మిస్టర్ స్పీకర్ : నేనుకూడా జ్ఞాపకం చేసుకొని, దాని ప్రకారం ఉత్తరువు యిచ్చాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇది చాలా చిన్న బిల్లు. దీంట్లో రెండు విషయాలు మాత్రమే ఉన్నాయి. హైదరాబాదు చట్టంప్రకారం జిల్లాబోర్డులకు ఎన్నికలు జరిపెటట్లయితే, కొన్ని శిస్తులు కట్టేవారు, education cess కట్టేవారు మాత్రమే ఓటర్లుగా వుండాలని...ఏవో కొన్ని qualifications ఉన్నాయి. Adult franchise అనేది లేదు. పాత ఆంధ్రరాష్ట్రంలో చాలా కాలంనుంచీ adult franchise ఉన్న సంగతి అందరికీ తెలిసినదే. తెలంగాణప్రాంతంలోకూడ జిల్లాబోర్డు ఎన్నికలు జరిపేటప్పుడు adult franchise సిద్ధాంతం ప్రకారమే electoral rolls తయారుచేసి ఎన్నికలు జరిపించాలనేది ప్రభుత్వంవారు నిర్ణయించారు. కాబట్టి ఈ సవరణలు అవసరమైనవి.

ఇందులోని statement of objects సభ్యులు చూడవచ్చు. ఇందులో ఒక clause ను add చేశాము. Electoral rolls preparation లో గాని, ఎలక్షనులు జరిపించుటలోగాని కోర్టు ఇంజక్షన్స్ యివ్వకుండా, ఇదివరకు 1920 లో చేసిన మదరాసు డిస్ట్రిక్టుబోర్డు ఆక్టులోనున్న నిబంధననే యింకొక క్లాజుగా ఈ amending Bill లో add చేస్తున్నాము. ఈ రెండు విషయాలు తప్ప ప్రత్యేకం ఎక్కువగా చెప్పవలసిన అవసరంలేదు. అందువల్ల, దీనిని ఆమోదించవలసినదని కోరుతున్నాను.

Mr. Speaker: Motion moved.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్షా, స్థానిక పరిపాలన శాఖ మంత్రిగారు తీసుకు వచ్చిన సవరణ చట్టమును గురించి నేను రెండు మూడు విషయాలు చెబుతున్నాను. హైదరాబాదు చట్టంలో వయోజన ఓటింగు పద్ధతి లేదు కాబట్టి ఈ బిల్లు తీసుకురావలసిన అవసరం ఏర్పడిందని మంత్రిగారు

అన్నారు. కాని యిది అట్లా కనిపించడంలేదు. హైదరాబాదు చట్టంలో వయోజన ఓటింగు విధానం స్పష్టంగానే ఉన్నది. అది లేదని మంత్రిగారు ఏవిధంగా అనుకున్నారో - లేక అది Law Department ఉద్దేశమో, కాని హైదరాబాదు ఆక్టులోని section 8 చూచినట్లయితే అది స్పష్టంగా కనబడు తున్నది.

కాని 'taxation qualification' అనేవిధానంఅవలంబించుటలో ఒక ఉద్దేశం ఉన్నది. జిల్లాలోవున్న మున్సిపాలిటీస్, కార్పొరేషన్స్ జిల్లాబోర్డుక్రిందికి రావు. కాని ఆయా ప్రాంతాలలోని పల్లెసీమలలో ఆస్థిపాస్తులు కలిగి వున్నవారు ఎన్నిక లలో పాల్గొనదలచుకుంటే వారి సమస్య ఏమికావాలి అనేది ఆనాడు చర్చ లోనికి వచ్చింది. మున్సిపాలిటీలో నివాసాన్ని గురించి Sub-clause (2) లో సూచించారు. దానినిబట్టి మున్సిపాలిటీ ఏరియాలో ఉంటున్నా, కార్పొరేషన్ area లో ఉంటున్నా, ఆ జిల్లాలో ఎక్కడయినా tax చెల్లిస్తూ ఉంటే అతడు ఆ జిల్లాబోర్డు ఎన్నికలలో పాల్గొనుటకు ఓటరుగాచేరే అవకాశంవున్నది. అందు వల్ల హైదరాబాదు చట్టంలో వయోజన ఓటింగు పద్ధతి లేదనడం మాత్రం సరైనదికాదు. ఇప్పుడు సవరణకు తీసుకువచ్చిన section 8 లోని sub-section (1) (C) లో ఇలా వున్నది.

"Has the requisite residence or taxation qualification"

ఈ రెండింటిలో ఏదయినా ఒకటి వుండాలి— అతను 21 సంవత్సరములు పూర్తి అయినవాడై యుండవలెను.

మున్సిపాలిటీ ఏరియాలోగాని, కార్పొరేషన్ ఏరియాలోగాని, కంటో న్మెంటు ఏరియాలోగాని వుంటూ నివాసయోగ్యానికి అవసరమైన qualifications లేకపోయినట్లయితే, అతను జిల్లాబోర్డు ఎన్నికలలో పాల్గొనవలెనన్నా, contest చేయవలెనన్నా, లేక ఓటరుగా గుర్తింపబడవలెనన్నా, అతడు ఆ ఏరియాలో ఏదైనా ఒక రకమైన పన్ను జిల్లాబోర్డుకు చెల్లిస్తూ ఉన్నవాడై ఉండవలెను. ఈ విషయంలో ఈనాడు తీసుకువచ్చిన సవరణచట్టంకంటె యిది వరకు ఉన్నటువంటి చట్టమే మెరుగుగా కన్పిస్తున్నది. మనం యింకా కొంచెం ముందుకుపోయి చూచినట్లయితే ఈనాడు ఎన్నికలలో పాల్గొనడానికి అర్హు లెవరు ? అనే విషయం వచ్చినప్పుడు ఈ area లో ఎవరైతే ఓటర్లుగా వుంటారో వారు మాత్రమే ఎన్నికలలో పాల్గొనడానికి, నిలవడానికి, ఓటు చేయడానికి అర్హులనే విషయం ఉన్నది. కాని ఈనాడు వచ్చే చట్టంప్రకారం అతడు కంటోన్మెంటు ఏరియాలో ఉన్నా, మున్సిపాలిటీ ఏరియాలో వున్నా, కార్పోరేషన్ ఏరియాలో వున్నా జిల్లాబోర్డుకు పన్ను ఏ మాత్రమూ చెల్లించక

పోయినా, జిల్లాబోర్డు ఎన్నికలలో contest చేసే అవకాశాన్ని, పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇది సరైనది కాదని ఆనాడు భావించడంవల్లనే ఆరీతిగా తయారుచేయబడింది. ఓటర్సులిస్టు తయారుచేయడంలో ఖర్చు అంటున్నారు. దానినిగురించి ఆలోచించవచ్చు. ఇదివరకు ఈ విషయం ఆలోచనలోకి రాలేదు. శాసనసభ ఎన్నికలకు మనం ఓటర్సులిస్టు తయారుచేస్తున్నాము. ఆ లిస్టునే adopt చేస్తామా. ఇంకొక list తయారుచేద్దామా అనే విషయం యిదివరకు ఆలోచనలోనికి రాలేదు.

ఆ లిస్టును adopt చేసినట్లుగా కూడా declare చేయవలసిన అవసరం ఉన్నది. ఓటర్సు లిస్టు తయారు చేయడంలో మనకేమైనా కష్టముంటే... మున్సిపల్ ఏరియాలోని ప్రజలు పన్నులు చెల్లిస్తూ వారు ఓటర్సుగా చేరదలచుకొంటే, petition పెట్టుకొంటే ఓటర్సు లిస్టులో హాయిగా enroll చేసుకోవచ్చు. అసెంబ్లీ ఎన్నికలకు తయారు చేసిన ఓటర్సు లిస్టును జిల్లాబోర్డు ఎన్నికలకు కూడా పరిగణించవచ్చును. అయితే 'qualification for election as a member' అని ఉన్న సెక్షనుకు amendment తీసుకు వచ్చారు. దానిలో 'A Corporation, Municipality or a Cantonment situated within 3 miles of the District' [illegible] ఏమి అనుకోవాలి! District అవతల [illegible] ఏల అనుకోవాలో! ఇది ఒక సమస్య.

హైదరాబాదు చట్టంలో వయోజన ఓటింగు పద్ధతిలేదు. [illegible] పన్ను చెల్లించేవారికి మాత్రమే ఓటింగు హక్కు ఉన్నది, వయోజన ఓటింగు పద్ధతిని ప్రవేశ పెట్టడానికి మాత్రమే ప్రధానంగా ఈ సవరణ చట్టం తీసుకు రాబడుతున్నదనేది మాత్రం సరైనదికాదు.

వయోజన ఓటింగు విషయమై ఆ Act లో స్పష్టంగా ఉన్నది. కాని ఓటర్సులిస్టు తయారుచేయడంలో కొంత యిబ్బంది, ఖర్చు ఉన్నది. దానిని గురించి కోర్టు ఎన్నికలు ఆపుచేయకుండా తీసుకువచ్చిన దానినిగురించి నాకేమీ అభ్యంతరంలేదు. ఇప్పుడు Section 8 కు 16 కు దానితోపాటు section 18 కూ amendments ఉన్నాయి. ఈ 3 విషయాలను గట్టిగా ఆలోచించవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. అందువల్ల వీటిని ఉపసంహారించుకొని మిగిలిన సెక్షనులను ఓటింగుకు పెట్టడం కాని, press చేయడంగాని మంచిదని నేను సూచిస్తున్నాను. మంత్రిగారు ఈ విషయాలన్నీ ఆలోచిస్తారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అధ్యక్షా, శ్రీ నరసింహారావుగారు చెప్పిన అర్గ్యు[illegible] కొంత ఫోర్సు ఉన్నది. కాని దానిని మా లా డిపార్టుమెంటు చేత

పరిశీలన చేయించి, ఇట్లా మనము చేస్తే ఏ మిస్అప్రెహెన్షన్‌కు గాని, మిస్ అన్‌డర్‌స్టాండింగుకు గాని అవకాశం ఉండదని ప్రత్యేకంగా ఇది చేయించడానికి ఒక అవసరం ఏర్పడినదని మనవిచేస్తున్నాను. ఏమైనప్పటికి సిద్ధాంతములో ఎవరికి ఎట్టి అక్షేపణ లేదు. వయోజన వోటింగు మనము పెడదాము అని ఇదివరకు మనము అన్నప్పటికి ఇపుడు దానిని స్థిరపరిచినందువల్ల వచ్చే నష్టమేమీ లేదు. ఇక్కడ ఉన్న ప్రొవిజన్సు చాలా క్లియరుగా స్పష్టముగాను ఎట్టి యాంబిగ్యుటీ లేకుండా ఉన్నవి. కాబట్టి వాటిని గురించి ప్రత్యేకంగా ఏమీ చెప్పనక్కర లేదని నేను అనుకొంటున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: 13వ సెక్షన్ విషయంలో నా అబ్జెక్షన్ తెలిపాను. 13వ సెక్షన్ ప్రకారం డిస్ట్రిక్టుబోర్డు వోటర్సు ఎన్నికలలో పాల్గొనగలుగుతారు, కాని మునిసిపల్ కార్పొరేషన్, కన్‌టోన్‌మెంటు, మునిసిపాలిటీస్‌లోని ఓటర్సు కూడా ఆ ఏరియాకు సంబంధించినవాళ్ళు కాకపోయినప్పటికీ వోటింగులో పాల్గొనడానికి వీలున్నదని ఉన్నది. అయితే "Within 3 miles" అని ఉన్నది. దీని అర్థమేమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇదివరకు హైదరాబాదు జిల్లాబోర్డు అక్టులో ఉన్నదానినే మేము ఉంచాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, మంత్రిగారు మమ్మల్ని మీరు ఎందుకు యీ బిల్లుకు అభ్యంతరం తెలుపుతున్నారని అన్నారు. మేము యీ బిల్లుకు అభ్యంతరం పెట్టలేదు. కాని దానినే ఎమెండు చేయడానికి అవకాశం లేకుండా దానిని సరిచేయడానికి వీలులేకుండా చేశారని చెబుతున్నాను. హైదరాబాదు అక్టుయొక్క కాపీ దొరకలేదు. నిన్ననే ఎంతో కష్టంతో ఒక కాపీ సంపాదించాము. ఇది చాలా సీరియస్ సబ్జక్టు. జనరల్ ప్రిన్సిపుల్ బాగానే ఉన్నది. కాని జిల్లాబోర్డు ఎన్నికలకు వోటర్లు ఎవరు అనే విషయంలో కొన్ని సందేహాలున్నాయి. ఈ విషయంలో ఒక సక్రమమైన బిల్లు కావాలి. ఈ బిల్లు విషయంలో అనుభవముగలవారు, సబ్‌కమిటీలో ఉన్నవారు అయినట్టి నరసింహారావుగారు చాలా వివరాలు చెప్పారు. కాని కమిటీ రిపోర్టులో ఆ బిల్లు చూడడానికి అవకాశం లేకుండా, యీ బిల్లుకు ఎమెండుమెంట్సు ఇవ్వడానికి కూడా టైము లేకుండా ఉన్నది. అయితే యీ బిల్లు మీముందు పెట్టాము, దీనిని ఆలోచిస్తారా లేదా? అనడం సబబు కాదు. వయోజన వోటింగు కావాలనేదానిలో ఎవరికి అభ్యంతరం లేదు. ప్రభుత్వంవారు తీసుకొని వచ్చిన కాగితాలను మేము అమాంతంగా ఒప్పుకోవాలని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు, యీ బిల్లుకు అపోజిషన్ వారు అభ్యంతరం పెట్టడానికి

ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అది సరికాదు. ఈ బిల్లును కూలంకషంగా చర్చించాలని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని, బిల్లును సవరించాలని మాత్రమే మా అభిప్రాయం. యీ బిల్లుయొక్క చరిత్రనంతను చూడకుండా ఊరికే ఉపన్యాసాలు యిచ్చినందువల్ల ప్రయోజనంలేదు. యీ బిల్లుకు ఎమెండుమెంట్సు ఇవ్వడానికి మాకు కొంత టైము కావాలి. ఎమెండు మెంట్సు లేకుండా మేము యీ బిల్లును అపోజ్ చేస్తే మేము పరోక్ష వోటింగును అపోజ్ చేస్తున్నట్లు అవుతుంది. ప్రజలముందు మమ్ములను చిత్రించడానికి మేము తయారుగా లేము. ఇది చాలా చిన్న బిల్లు అని, సిద్ధాంతంలో ఎవరికి భిన్నాభిప్రాయం లేదని మంత్రిగారు అంటున్నారు. కాని దీనిలో చాలా లోపాలున్నాయని యీ విషయంలో అనుభవజ్ఞులు అయిన సభ్యులు అంటున్నారు. కాని యీ బిల్లుకు సంబంధించిన పాత రిపోర్టులు మా దగ్గరలేవు. మేము పరోక్ష వోటింగుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాము. దానిని మనం అంగీకరించాలి. అయితే యీ బిల్లులోని క్లాజులో ఇది ఎంతవరకు పొందుపరచబడిందో పరిశీలించాలి. ఏమైనా లోపాలుంటే వాటిని సవరించాలి. అంతేనే కాని యీ బిల్లును ఇప్పుడే అంగీకరించండి, అంగీకరించకపోయి నట్లయితే దీనిని ఆర్డినెన్సుగా అమలులోనికి తేవాలి కాబట్టి ఇప్పుడే దీనిని అం[illegible] ఒక రోజు టైము ఇవ్వండి. అవసరం ఉంటే ఎమెండుమెంట్సు ఇచ్చి యీ బిల్లు[illegible]సవరించుకొందాము. కాని దీనిని ఇప్పుడే పాస్ చేస్తామంటే సబబుగాదు. దీనిని బాగా చర్చించి ఎమెండు మెంట్సు సూచించాలనేకాని పరోక్ష వోటింగు మేము వ్యతిరేకించడంలేదు. పరోక్ష వోటింగు మాత్రమే కాకుండా డైరెక్టు ఎలెక్షను జరగాలని కోరుతున్నాము. కేంద్ర ప్రభుత్వంవారు ఒక ప్రపోజలు ఆలోచిస్తున్నారు. ఇప్పు డున్న డైరెక్టు ఎలెక్షన్ పద్ధతి మార్చి ఇంకొక పద్ధతి కావాలని ఒక సూచన ఉన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : చెప్పినదే తిరిగి చెబుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : తమరు ఆ విధంగా అంటే అది వేరే విషయం. ఎన్నికల విషయంలో ఒక కొత్త విధానం ఆలోచిస్తున్నట్లున్నారు. ముందు, పంచాయితీలకు ఎన్నికలు జరిగేటట్లు, పంచాయితీలు జిల్లాబోర్డులకు ఎన్నుకొనేటట్లు, జిల్లాబోర్డులు అసెంబ్లీలకు ఎన్నుకొనేటట్లుగా, వారు పార్ల మెంటుకు ఎన్నుకొనేటట్లుగా యీ మధ్య శ్రీమన్నారాయణగారు కాంగ్రెసు ఎకనామిక్ రెవ్యూలో ఒక ఆర్టికల్ వ్రాశారు. జవహర్‌లాల్ నెహ్రూగారు కూడా ఇన్‌డైరెక్టు ఎలెక్షన్సు ఉంటేనే బాగుంటుందని అన్నట్లున్నారు. ఈ విషయమై హిందూ పత్రిక సంపాదకీయం వ్రాసింది. ఈ ఎన్నికల విషయంలో

గల ప్రమాదాన్ని గుర్తించకుండా మాట్లాడుతున్నారని చెబుతున్నారు. ఇదివరలో శ్రీ సంజీవరెడ్డిగారు ఎన్నికలలో డైరెక్టు ఎలెక్షన్స్ కావాలని ఇన్ డైరెక్టు ఎలెక్షన్సు అక్కరలేదని చెప్పారు.

Sri N. Sanjeeva Reddi : Mr. Speaker Sir, he is going on speaking on methods of election and all that and if that is relevant and allowed to go on now......

జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పినది, శ్రీమన్నారాయణగారు చెప్పినది, నేను ఎప్పుడో కర్నూలులో చెప్పినది ఈ బిల్లుకు ఎల్లా సంబంధించిన దవుతుందో నాకు అర్థంకావడంలేదు. ఈవిధంగా మాట్లాడితే ఎన్ని గంటలైనా మాట్లాడుతారు శ్రీ గోపాలకృష్ణయ్యగారుగాని, ఇంకెవరయినాగాని. కాబట్టి ఏదో అవునో కాదో స్పీకరుగారు తేల్చేస్తే యీ బిల్లును పాస్ చేయడమో, పాస్ చేయకపోవడమో తేలిపోతుంది. దయచేసి మీరే ఏదో చెప్పవలసినదని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : జనరల్‌గా వయోజన వోటింగు మీద కొత్త విధానం తీసుకొనిరాబోతున్నామని వారు చెబుతున్నారు. కాని కొత్త విధానాన్ని తీసుకొనివచ్చినప్పుడు ఆ విధానాన్ని గురించి ఆలోచించాలి. పైగా మామీద ఒక చార్జి పెట్టారు. 'మేము వయోజన వోటింగు అమలు జరుపబోతున్నప్పుడు అపోజిషన్ అడ్డంతగులుతున్నారు' అని చెబుతున్నారు. మేము వయోజన వోటింగుకు పూర్తిగా అనుకూలురం. కాని యీ బిల్లులో ఉన్న నిబంధనలను ఫూల్ ప్రూఫ్ చేయడానికి మేము ఎమెండుమెంట్సు ఇవ్వాలనుకొంటున్నాము. ఆ అవకాశం మాకు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ బిల్లును ఫూల్ ప్రూఫ్ చేయడానికి మాకు అవకాశం ఇవ్వకుండా చేసినందువల్లనే మేము అభ్యంతరం పెట్టేమని, వయోజన వోటింగు ప్రకారం, డైరెక్టు ఎలెక్షన్సు పెట్టడానికి మేము సంసిద్ధంగా ఉన్నామని నేను మనవిచేస్తున్నాను.

Mr. Speaker : Now, the motion is that the Bill be taken into consideration at once.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఈ బిల్లును చూస్తే శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు చెప్పినట్లు చాలా చిన్నదిగానే కన్పిస్తున్నది. కాని దీని పూర్వచరిత్ర గురించి తెలిసిన తెలంగాణా ప్రాంతపు శాసనసభ్యులు *మాట్లాడిన తర్వాత కొన్ని సందేహాలు కలుగుతున్నాయి. ఈ బిల్లులోని కొన్ని క్లాజులకు సవరణలు ఇవ్వవలసిన అవసరమున్నట్లు కన్పడుతున్నది. కొన్ని క్లాజులను వ్యతిరేకించవలసి ఉంటుందికూడా. అందువల్ల సవరణలు ఇచ్చేందుకు వీలు వ్యవధి ఉండాలి. కాబట్టి దీనికి ఏ విధముగా సవరణలివ్వాలో, ఎప్పుడు మూవ్ చేయాలో నిర్ణ

యించవలసిన అవసరమున్నది. సవరణలు ఇచ్చేందుకుగాను కొన్ని గంటలు సభను ఎడ్జరన్ చేయండి. ఈ బిల్లును స్టడీచేసి సవరణలిస్తాము. రాత్రి 12 గంటలవరకో లేక 1 గంటవరకైనా కూర్చుని ముఖ్యమంత్రిగారు కావాలంటే మేము బిల్లును చర్చించడానికి తయారుగా ఉన్నాము. ఎవరికీకూడా రేపు, ఎల్లుండి యీ ఊళ్ళో కూర్చోవాలని లేదు వేరే పనిఉన్నవాళ్లకు తప్ప. కాబట్టి దీనిని మీరు పునరాలోచించాలని కోరుతున్నాను.

Sri N. Sanjeeva Reddi: Mr. Speaker, Sir. If the Opposition feels like that, I am prepared to withdraw the Bill. They think that it is very dangerous. But we think it is very simple. If at all we take a decision, it enables us to have early elections. By hurrying the Bill we do not want to do any injustice. If they are not really anxious, let them say to the hon. Speaker like that and we are prepared to withdraw the Bill.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, తెలంగాణాలో adult franchise లేదు. ఒక్క adult franchise అని చెప్పి జిల్లాబోర్డులను......

Sri N. Sanjeeva Reddi: Without further arguments, I am prepared to withdraw the Bill. When I offer to withdraw it, these arguments are not at all necessary.

Mr. Speaker: The words "as have the requisite taxation or residential qualification" do not mean adult suffrage.

తెలంగాణా Act లో ఈ విధంగా ఉన్నది.

Sri V. B. Raju: We need not go into the merits, Sir, now. That Clause is not being discussed.

శ్రీ పి. సుందరయ్య : ఎన్నికలు నవంబరులో తప్పకుండా పెడతామంటే, ఈ రాత్రి అయినా కూర్చొని ఈ బిల్లు pass చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ యన్. సంజీవరెడ్డి : అలాంటి assurances ఇవ్వడానికి మేమేమి సిద్ధంగా లేము. ఏపరిస్థితులలో కూడా బిల్లు pass చేస్తే, చేయండి, లేకపోతే లేదు. మానివేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము అన్నప్పుడు, we are not going to give any assurances.

శ్రీ పి. సుందరయ్య : ఇప్పుడు ఈ బిల్లు pilot చేస్తున్న మంత్రిగారు Opposition మీద ఒక నింద వేస్తున్నారు.

శ్రీ యన్. సంజీవరెడ్డి : Facts చెప్పాలి వారు.

శ్రీ పి. సుందరయ్య : Facts కాదండి. ఈ బిల్లుకు ఎందుకని వ్యతిరేకం చేస్తున్నాము! Adult franchise కు చేస్తున్నామా ?

* *Sri N. Sanjeeva Reddi*: The hon. Leader of the Opposition may give his own interpretation. I have no objection. But the fact is that he is opposing the Bill. That cannot be denied. The facts concerning this Bill were stated by the hon. Minister concerned. He did not say one word more. That the Bill is being opposed by the hon. Leader of the Opposition is a fact and it cannot be denied. He may give his own reasons as to why he is opposing it. But the hon. Minister concerned has a right to give his own reasons and his own deductions.

Sri P. Sundarayya: But he has no right to misrepresent the Opposition also. If he misrepresents, the Opposition has a right to explain that he is misrepresenting a thing.

Mr. Speaker: I do not know whether the Opposition is really opposing the Bill. Sri Vavilala Gopalakrishnayya does not represent the Communist Party.

Clauses ఏమో simple గా ఉన్నాయి గాని, ఇప్పుడు proceed అవుదామా వద్దా అనేదే ప్రశ్న.

శ్రీ కె. ఎల్. నరశింహారావు : ఇప్పుడు oppose చేస్తున్నాము అనే సమస్య ఏమీలేదు. కాని వయోజన వోటింగు విధానం ఈ వేళ కొత్తగా ఇస్తున్నామని వారు ఏదైతే తీసుకొని వస్తున్నారో అది సరిఅయినది కాదు.

మిస్టర్ స్పీకర్ : అట్లా కనిపిస్తున్నది, Lawyer గా చూచే నాబోటి అతనికి.

శ్రీ కె. ఎల్. నరశింహారావు : కాదండి. దాంట్లో స్పష్టంగా ఉన్నది.

మిస్టరు స్పీకరు : ఏమి ఉన్నది ?

Sri V.B. Raju: As the hon. Leader of the Opposition says, Sir, what exactly is the stage?

Mr. Speaker: Does the hon. Leader of the Opposition want to proceed or not?

Sri P. Sundarayya: We want more time to study this Bill, Sir, because it contains very dangerous Clauses. దీనిని cursory గా

చూచిన దాన్నిబట్టి కొన్ని dangerous clauses ఇందులో ఉన్నట్లు కనిపిస్తుంది. ఈరోజు cities లో electoral rolls prepare చేసేది మునిసిపాలిటీ elections కొరకే. మునిసిపాలిటీలలో లేనటువంటి ఇతర గ్రామసీమలలో ఉన్నటువంటి వారికి జిల్లాబోర్డులకు ఓటింగ్ హక్కుండవలసిందిపోనిచ్చి అందరికి జిల్లాబోర్డులకు ఓట్ ఇచ్చేటటువంటి హక్కు దీంట్లో ఉంటూ ఉంది. Adult franchise విషయంలో కూడాను అనేకచిక్కులతో కూడుకున్నటువంటి clause లు చాలా పెట్టారు. మొట్ట మొదట ఇది controversial Bill కాదేమో, ఎన్నికలు త్వరగా జరిగేదానికోసం ఇది pass చేయవచ్చునని అనుకొన్నానుగాని ఇప్పుడు cursory గా మంత్రులు చదువుతున్నప్పుడు, ఇక్కడ discussion వింటున్నప్పుడు దీంట్లో చాలా controversial provisions ఉన్నట్లు కన్పిస్తున్నది. అందుచేత దీనిని సావకాశముగా తీసుకొని చర్చించడం మంచిది. ఇది ఇంకా చర్చలలోనే ఉంటున్నది కాబట్టి, వెంటనే ఎన్నికలు జరపడానికి ఎటూ వీలుండదు కాబట్టి, ఇది next Session లో తీసుకోవడం మంచిది. లేకపోతే రేపో, ఎల్లుండో ఇంకా time తీసుకొని చేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు. ఈ రాత్రి అంతా కూర్చొందామన్నా నాకేమి అభ్యంతరం లేదు. కాని ఇది ఇప్పుడు ఉన్నది ఉన్నట్లుగానే pass చేయవలెనంటే మాత్రం న్యాయం కాదు. కనుక దీని postpone చేయవలెనని నా కోరిక.

Mr. Speaker: So, the suggestion of the hon. Leader of the Opposition is to postpone the Bill. Then, I shall put it to vote.

Sri K. Brahmananda Reddi: On behalf of the House, the Leader has suggested that, if the opposition wants, we are prepared to withdraw the Bill and bring it again......

Sri R. Narayana Reddi: We want the Bill to be postponed.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇదేదో dangerous గా, ఎరుపుగా కనపడు తున్నదని అంటున్నారు. దాంట్లో ఏమీ danger లేదు, ఎరుపూలేదు. దీంట్లో ఉన్నదల్లా, plain provisions. ఇది plain గా ఉంటే బాగుంటుందని Law Department వారు suggest చేస్తేనే ఈ amendment తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. కనుక, ఇది చాలా బ్రహ్మాండమైన బిల్లు అనుకొంటే తద్వారా ఎన్నికలు వాయిదా పడితే మేము మట్టుకు బాధ్యులము కాము.

Sri P. Sundarayya: Mr. Speaker, Sir, I strongly protest against this. When the Government themselves are not prepared to say when they are going to hold the elections, to say that, because we have not passed the Bill, the elections are likely to be postponed is very unjust. If that is their contention, I am prepared to sit this

whole night also and see that the Bill is passed. Please give adjournment for two hours. We will study the Bill. You must give us time to bring our amendments and then let us pass the Bill. The Government is not prepared to give any assurance as to when they are going to conduct the elections and, at the same time, they accuse the Opposition that we want to postpone the Bill. Because we are asking two hours' time to move our amendments, to say that the whole elections will have to be postponed, is a very unjust charge on the Opposition and it is not good on the part of the Government to say that.

Mr. Speaker: The Government is not prepared to give a definite assurance as to when the elections will be held. That is the position. Shall we proceed immediately or does the hon. Leader of the Opposition want some time for amendments?

Sri K. Brahmananda Reddi: No, Sir. We are prepared to withdraw the Bill and bring it at leisure when the Opposition does not feel much danger.

Sri P. Sundarayya: Is the Government prepared to take it up when the Opposition wants it to be brought? We want it to be brought tonight. Adjourn the House for two hours and bring the Bill again. We do not see any danger if the Government brings it tonight. What is the use of simply throwing the blame on the Opposition? I am making this statement because the Government is charging the Opposition. I only request two hours' adjournment. Only give us two hours' adjournment and we shall meet again at 8-30 tonight and continue the whole night and finish the Bill......

Sri N. Sanjeeva Reddi: Sir, charges and counter-charges will lead us nowhere. Let us drop the Bill for the present and adjourn.

Sri K. Brahmananda Reddi: I beg to move:

"That leave be granted to the Government to withdraw the Hyderabad District Boards (Andhra Pradesh Amendment) Bill, 1957."

Mr. Speaker: The question is:

"That leave be granted to the Government to withdraw the Hyderabad District Boards (Andhra Pradesh Amendment) Bill, 1957."

The motion was adopted.

Mr. Speaker: Now, the day's business is over. The House now stands adjourned *sine die*.

The House then adjourned sine die.

*